VISALAANDHRA, VIJAYAWADA Phone 376

ఉదయ

# విశాలాంధ్ర

702217

సంపుటి 15, సంచిక 326 ] విజయవాడ 1—3—1966 మంగళవారం [ 6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

| | పేషెంటుద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| సంవత్సరం | రు. 38 00 | రు. 45 00 |
| ఆరు మాసాలు | 19 00 | 22 50 |
| మూడు మాసాలు | 9 75 | 11 25 |
| ఒక మాసం | 3 25 | 3 75 |

**ఘనాలో తిరుగుబాటు**
**ప్రభుత్వానికి న్యాయశాఖ మద్దతు**

అక్రా, ఫిబ్రవరి 28
అధ్యక్షుడు నుక్రుమాను వైదొలగించిన సైనికాధికారుల ప్రభుత్వాన్ని ఆమోదిస్తూ ఘనా న్యాయశాఖ నేడొక ప్రకటన చేసింది.

# 1966 - 67 లో రు. 101 కోట్ల 52 లక్షల కొత్త పన్నులు

## మొత్తంపై రు117కోట్ల లోటుతో లోక్‌సభకు ఆర్థికమంత్రి శచీంద్రచౌదరి బడ్జెటు సమర్పణ

## రెవెన్యూ ఖాతాలో రు 210 కోట్ల మిగులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

ఆర్థికమంత్రి శ్రీ శచీంద్ర చౌదరి 1966 - 67 వ సంవత్సరం బడ్జెట్‌ను లోక్‌సభలో నేడు ప్రవేశపెడుతూ సిగరెట్లు, పుగాకు, డీసెల్ నూనె, పంచదార, నూలు, బట్టలు మొదలగు వాటిపై ఎక్సైజ్ పన్నులు విధించనున్నట్లు ప్రకటించారు. అదే సమయంలో ధనిక వర్గాలు చెల్లించే వ్యయం పన్నును రద్దు చేస్తున్నట్లు బహుమతి పన్నును తగ్గిస్తున్నట్లు వెల్లడించారు.

బడ్జెటులో మొత్తం లోటు 117 కోట్లు. వచ్చే సంవత్సరం రెవెన్యూ ఖాతాపై ఆదాయం 2617 కోట్లు, ఖర్చు 2407, రెవెన్యూఖాతాలో మిగులు 210 కోట్లు. మొత్తం అదనపు పన్నులు ఈ సంవత్సరం రు. 101 కోట్ల 52 లక్షలు.

ఎగుమతి దిగుమతి సుంకాలు ప్రస్తుత రీతిలోనే ఉంటాయని అన్నారు. ఎక్సైజు సుంకాల హెచ్చింపు జరిపింది.

సిగరెట్లు, చుట్టలు, పొగాకుపై నూటికి 25 నుండి 30 వంతులవరకూ పన్నులు హెచ్చించారు. ఈ పన్నుల మూలంగా ప్రభుత్వానికి రు. 9 కోట్లు ఆదాయం లభిస్తుంది.

ఈ పన్నుల పెంపుదల మూలంగా ఖరీదైన సిగరెట్లపై పెట్టెకు 5 పైసలు పెరుగుతుంది.

సాధారణరకం డీసెల్ ఆయిల్‌పై కిలో లీటరుకు రు. 65 ల సుంకం హెచ్చించబడింది. దీనివల్ల రు. 5-35 కోట్ల అదనపు ఆదాయం రాగలదని భావించబడుతుంది.

ఎక్సైజు డ్యూటీలో మార్పులువల్ల అదనంగా రు.52.86 కోట్లు వస్తుంది. దీనిలో రు. 1 కోట్లు 0.08 రాష్ట్రాలకు పోతుంది.

ఆదాయపు పన్నునుండి మినహాయించిన మొత్తం బ్రహ్మచారులకు రు. 2000 నుండి రు. 2500 కు, పెండ్లిఅయి ఒకబిడ్డ ఉన్నవారికి రు. 4300 నుండి రు. 4800 లకు పెంచబడింది.

దూది,నూలు వస్త్రాలపైన పన్ను పెరిగింది కుతక నూలు బట్టలపైన పన్ను పెంచలేదు.

వ్యయం పన్నులను పూర్తిగా రద్దు చేశారు.

ప్రత్యక్ష పన్నులలో మార్పులు చేయాలని ఆర్థికమంత్రి ప్రతిపాదించారు.

వ్యక్తిగత ఆదాయం పరిమితిని మరో బదువందల రూపాయలకు పెంచారు. వ్యక్తిగత ఆదాయం పన్ను రు. 3 వేలనుండి రు. 3500 వరకూ మినహాయింపు యివ్వబడింది.

సోడియం నిలిటావ్, కార్బన్‌డయాక్సైడులపై సుంకాన్ని కొద్దిగా హెచ్చించడానికి ప్రతిపాదించారు.

యాన్యుయిటీ డిపాజిట్స్‌మినహాయింపుపై పరిమితిని 16 వేల నుండి 25 వేలకు పెంచారు.

అంటే ఎలాంటి పన్ను విధింపు లేకుండా 15 వేలనుండి 25 వేలవరకూ యాన్యుయిటీ డిపాజిట్లు చేసుకోవచ్చు.

ఆదాయాలపైన 10 శాతం ప్రత్యేక సర్‌ఛార్జిని ఆర్థిక మంత్రి ప్రకటించారు. దీనివల్ల రు 25.8 కోట్ల ఆదాయం రావచ్చు.

బహుమతి పన్నును తగ్గించారు. దీనికి మినహాయింపు పరిమితి 5 వేలనుండి 10 వేల వరకు పెంచారు.

### బడ్జెట్ వివరాలు

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సచీంద్రచౌదరి నేడు 1966-67 సంవత్సరానికి బడ్జెట్ అంచనాలను లోక్ సభకు సమర్పించారు.

రెవిన్యూ పద్దులో ఆదాయం: రు 2617 కోట్లు.
వ్యయం: 2407 కోట్లు.
మిగులు రు 210 కోట్లు.
కాగా పెట్టుబడి ఖాతాతో కలుపుకుని ఇది లోటు బడ్జెట్.

వచ్చే సంవత్సరం రక్షణ వ్యయం రు. 29 కోట్లు అదనంగా వుంటుంది.

వచ్చే సంవత్సరం ప్రభుత్వ రుణపత్రాల ద్వారా రు. 280 కోట్లు సేకరించబడుతుంది. విదేశీ అప్పులద్వారా రు. 460 కోట్లు సేకరిస్తారు.

వచ్చే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం, రాష్ట్రాల ప్రణాళిక పెట్టుబడి రు. 2081 కోట్లు.

వచ్చే సంవత్సరానికి ప్రణాళిక వ్యయం రు 2081కోట్లు అంటే, ప్రస్తుత సంవత్సరానికంటె ఈ మొత్తం రు. 144 కోట్లుతక్కువ.

రాష్ట్రాల పెట్టుబడిలో రు. 505 కోట్లు కేంద్రం సహాయం చేస్తుంది రు. 421 కోట్లు ఆయా రాష్ట్రాలలోని వనరుల ద్వారా సేకరించ బడుతుంది.

ప్రయివేటు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చెదరకుండా వుండడానికి, ప్రభుత్వ రంగ పరిశ్రమలను అత్యంత సమర్థవంతంగా నిర్వర్తించడానికి బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చినని ఆర్థికమంత్రి శ్రీ శచీంద్రచౌదరి చెప్పారు.

పెట్టుబడి మార్కెట్టును పునరుజ్జీవింపజేయడం. ప్రయివేటు పెట్టుబడులను అత్యధికంగా పరిశ్రమల వాటాల్లో పెట్టుబడి పెట్టించడం సాంఘిక ప్రయోజనాలదృష్ట్యా వాంఛనీయమని అన్నారు.

భారత - పాక్ సంఘర్షణల మూలంగా ఈ సంవత్సరం రక్షణ వ్యయం రు 28 కోట్లు పెరిగిందన్నారు.

ప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో ఆర్థిక వ్యవహారాల నిర్వాహణలోఉన్న అసంతృప్తికర పరిస్థితిని ప్రణాళిక సంఘం రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి తక్షణమే తొలగించవలసిన అవసరం వున్నదన్నారు.

ఈ బడ్జెట్ ధరల పరిస్థితిని ద్రవ్య పరిస్థితినీ స్థిరీకరించేదిగా వుండగలదని ఆయన అన్నారు.

రాబోయే సంవత్సరానికి రక్షణవ్యయాన్ని ప్రస్తావించి "మనం శాంతికోసం అంకితమైనప్పటికీ, దేశభద్రత విషయంలో ఏమరుపాటు వహించరాదు అన్నారు.

బడ్జెట్ విషయమై ప్రస్తావిస్తూ, ఇది ఉత్పత్తి పెంచేందుకు ప్రోత్సహించేదిగా వుండాలనీ, పొదుపుకు ఉత్పత్తికి సర్వతోముఖ సామర్థ్యానికి తగిన మానసిక వాతావరణం సృష్టించేదిగా వుండాలనీ అన్నారు.

ప్రభుత్వ వ్యయాన్ని, ముఖ్యంగా పరిపాలనపై వ్యయాన్ని, దీర్ఘకాలానికిగాని ఫలితా లివ్వని కొత్త అభివృద్ధి పథకాలపై వ్యయాన్ని సాధ్యమయినంత పరిమితం చేయడానికి సర్వ ప్రయత్నాలు చేయబడుతున్నాయి.

సరుకుల ఎగుమతులను ప్రోత్సాహించడానికై ఈ విషయంలో గతంలో తీసుకొన్న చర్యలను మరింత విస్తృత పరచడమేకాక, బాటిలో మార్పులు కూడా చేస్తామని ఆర్థిక మంత్రి అన్నారు.

## సిగరెట్లు,పొగాకు,డీసిల్ నూనె,నూలు,పంచదార,బట్టలుమున్నగువాటిపైపన్ను హెచ్చింపు

భారతదేశం చతుర్థ ప్రణాళికకోసం భారత సహాయక సంస్థ లోగడలాగానే విదేశాలనుండి సహాయం సేకరించకూడదనే ఆశాభావం వ్యక్తం చేశారు.

కంపెనీల పన్నులను తగ్గించడానికి ఆర్థికమంత్రి ప్రతిపాదనలో సూచించారు. ఇదేసమయంలో కంపెనీల ఆదాయంపై జనరల్ పన్నును దాదాపు 10 శాతం పెంచవున్నట్లు సూచించారు.

బోనస్ వాటాలు జారీ చేస్తున్న స్వదేశీ కంపెనీలపై ప్రస్తుతం విధించబడుతున్న 12.5 శాతం పన్ను రద్దుచేయబడింది.

యుద్ధంలో చనిపోయిన పోలీసులకూ, సైనికులనూ మరణ సుంకం రద్దుచేసినట్లు ప్రకటించారు.

విదేశీకంపెనీల సహకారంతో పనిచేస్తున్న స్వదేశీ కంపెనీలకువచ్చే లాభాలపై పన్నుల పరిమితి మినహాయింపు సౌలభ్యాన్ని ఈ ప్రతిపాదనలు కల్పిస్తున్నాయి.

ఈ మినహాయింపు నూటికి 25 వంతులు వుంటుంది.

### మరణ సుంకం హెచ్చింపు

మధ్యరకాల వారిపై మరణ సుంకం హెచ్చించ బడుతుందని ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఒకటి నుండి రెండు లక్షల ఆదాయం వచ్చేవారిపై మరణ సుంకం 8 నుండి పది శాతం వరకూ వుంటుంది, మూడున్నర లక్షల నుండి 5 లక్షల వరకూ ఆదాయం వచ్చే వారిపై 15 నుండి 25 శాతం వరకూ, బదుమంది వరిలక్షల ఆదాయం వచ్చేవారిపై రు. 25 నుండి 30 శాతంవరకూ మరణసుంకం విధించ బడుతుంది.

కంపెనీల సుంకం రేట్లలో మార్పు మూలంగా సర్‌టాక్స్‌పై రు. 5.8 కోట్లు, తగ్గించిన లాభాలపన్ను, కంపెనీల సుంకం ద్వారా మొత్తం రు. 43.48 కోట్ల ఆదాయం రాగలదని ఆర్థికమంత్రి ప్రకటించారు.

అభివృద్ధి రిబేటును, టీ, న్యూస్‌ప్రింట్, ప్రింటింగ్ యంత్రాల పరిశ్రమల మూటింటికి కూడా విస్తరింపజేశారు.

అభివృద్ధి రాయితీలలో మార్పుల ద్వారా తేయాకుతోటల విస్తరణకూ అభివృద్ధికీ ప్రోత్సాహం కల్పించనున్నట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు.

### అంతర్రాష్ట్రీయ వ్యాపారంపై పన్ను

ఈ సంవత్సరం జులై నెలనుండి అంతర్రాష్ట్రీయ వ్యాపారంపై సుంకాన్ని రెండు నుండి మూడు శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు.

అంతర్రాష్ట్రీయంగా జరిగిన సరకుల వర్తకంపై అమ్మకంపన్ను పరిమితిని రెండు నుండి మూడు శాతానికి హెచ్చించడం ప్రాధాన్యం గలదని ఆయన పేర్కొన్నారు. దీని ఫలితంగా వచ్చే ఆర్థిక సంవత్సరానికి రు. 7.5 కోట్ల అదనపు ఆదాయం రాగలదని అన్నారు.

బహుమతి పన్ను మినహాయింపు పరిమితిని రు 5 వేలనుండి రు 10 వేలవరకు హెచ్చించారు.

పన్నుల ప్రతిపాదనలో శాసు చేసిన మార్పుల ఫలితాలను ఆర్థికమంత్రి శ్రీ శచీంద్రచౌదరి సమీక్షిస్తూ, ఎక్సైజు సుంకం వల్ల రు 52.86 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. దీనిలో రాష్ట్రాలకు వాటా రు10.07 కోట్లు పోతే, కేంద్రానికి 42.79 కోట్ల నికర ఆదాయం వుంటుందన్నారు.

వ్యక్తిగత పన్నుల ప్రతిపాదనలో పేర్కొన్న మార్పులను పూర్తిగా అమలు జరపడంతో, రు. 22.14 కోట్ల ఆదాయం వస్తుందన్నారు.

కంపెనీల సుంకంవల్ల డివిడెంటు, సర్‌టాక్స్ మొత్తం కలుపుకొని రు. 36.70 కోట్ల నికరాదాయం లభిస్తుందన్నారు.

ఈ ప్రతిపాదనల ఫలితంగా అదనంగా రు. 101.52 కోట్ల కొత్త పన్నులు విధించబడ్డాయి. వీటి ఫలితంగా ప్రస్తుతమున్న రు. 117 కోట్లలోటు రు. 25 కోట్లకు తగ్గుతుందని ఆర్థిక మంత్రి అన్నారు.

## 1966-67 బడ్జెట్ వివరాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

ఆర్థికమంత్రిగా మొట్టమొదటి బడ్జెట్‌ను ప్రతిపాదించుతూ శ్రీ సచీంద్ర చౌదరి నేడు లోక్ సభకు 1966-67 బడ్జెట్‌లో మొత్తంపై రు. 117 కోట్లు లోటు వుంటుందని తెలియజేశారు.

వచ్చే సంవత్సరం మొత్తం రెవిన్యూ ఆదాయం ప్రస్తుత పన్నుల స్థాయి ననుసరించి 2617 కోట్ల రూపాయలని అంచనా వేయబడింది. రెవిన్యూ ఖాతాలో వ్యయం రు. 2407 కోట్లు ఉంటుంది.

వచ్చే సంవత్సరం రెవిన్యూ మిగులు రు. 210 కోట్లు. ఆఏదంగా ఈ సంవత్సరానికి తిరిగి వేసిన అంచనాలకంటె రు. 72 కోట్లు తక్కువ ఉంటుంది.

పెట్టుబడి ఖాతాలో మొత్తం చెల్లింపు- పి. యల్. 480 రుణాలసద్దుబాటుమినహాయించి- రు. 1952 కోట్లు వుంటుంది. రెవిన్యూ మిగులుగాక రు. 744 కోట్లను దేశంలోను విదేశాలనుండి అప్పులేవడంతో ఈవ్యయాన్ని పూర్తిచేస్తాం. చిన్నమొత్తాల పొదుపుద్వారా రు. 135 కోట్లు, పి. యల్. 480 ఫండ్సు ద్వారా రు. 230 కోట్లు, వార్షిక డిపాజిట్ల ద్వారా 44 కోట్లు, అప్పులు తిరిగి చెల్లింపులు రు. 370 కోట్లు అమాంబాపతు ఆకాయం, వివిధ జిపాజిట్‌ల ద్వారా 102 కోట్లు లభించుతాయి. ఆవిధంగా మొత్తంపై లోటు రు. 117 కోట్లు ఉంటుంది.

వచ్చే సంవత్సరం రెవెన్యూ ఖర్చును గురించి ఆర్థిక మంత్రి చెపుతూ కొన్ని హెచ్చింపులు తప్పని సరిగా ఉంటాయన్నారు.

ఆర్థికమంత్రి ఇలా అన్నారు:

నాల్గవ ఫైనాన్స్ కమిషన్ సూచనల నాధారం చేసుకొని రాష్ట్రాలకు మార్పులు చేయబడుతాయి. ఉదాహరణకు స్టాట్యూటరీ గ్రాంటుల క్రింద ఖర్చులు రు. 77 కోట్లు ఉంటుంది. కేంద్ర ఎక్సైజ్ పన్నులలో రాష్ట్రాలవంతు రు. 67 కోట్లు ఉంటుంది.

అప్పులపై వడ్డీలు చెల్లింపవలసింది రు 42 కోట్లు పెరుగుతుంది. ఎగుమతులను పెంచే పర్యవసానం ఇంకా వివిధపన్నుల అప్పు పథకాలవల్ల (వీటిని ఇదివరకే అవలంబించాము) మరో 24 కోట్ల రూపాయలు అదనంగా ఖర్చవుతుంది. వచ్చే సంవత్సరం వ్యయం రు. 48 కోట్లు మాత్రమే పెరుగుతుంది.

రెవిన్యూ ఖాతాలో ప్రణాళిక ఖర్చు 38 కోట్ల రూపాయలు తక్కువ. రక్షణ నిల్వంకికి ఖర్చు 27 కోట్ల రూపాయలు పెరిగింది. పోలీసులకు 14½ కోట్ల రూపాయలు. ప్రధానంగా సరిహద్దు భద్రత కోసం ఖర్చు మొత్తం పెరిగింది. కరువు నివారణకు 11½ కోట్లు, బడ్జెట్ లోట్లు పూర్తిచేసేందుకు కేంద్ర పాలిత ప్రాంతాలకు అదనపు కోట్ల రూపాయలు ఎక్కువ కేటాయించబడుతుంది.

పోలీసులుగాక పరిపాలన సర్వీసులకు ఖర్చు వచ్చే సంవత్సరం 93 కోట్ల రూపాయలు అంటుంది. ఈ సంవత్సరం కేంద్ర మొత్తం 98 కోట్ల రూపాయలు. గత సంవత్సరం 88 కోట్లు రూపాయలు ఖర్చయింది.

వచ్చేసంవత్సరం రు 8 కోట్ల హెచ్చింపులో ఎన్నికల ఖర్చు 2½ కోట్లు కూడా ఉంటుంది. పన్నులు, సహాయం మొదలైన రు. 18 కోట్లు పోను రెవెన్యూ ఖర్చులో మిగతాది ప్రణాళికేతర అభివృద్ధి పద్దుల క్రింద వస్తుంది. మూడవ ప్రణాళిక పథకాలను పూర్తి చేసేనా వాటికి అవసరమే నిర్ణయించిన ఖర్చు కూడా దీనిలో ఉంటుంది. తగినంత కృషి, పొదుపు, నిగ్రహము అవలంబించి నందువల్లనే ఇలా కొద్దిపాటి హెచ్చింపులు చేయగల్గాం. చాలా అంశాలకు వ్యయం తప్పనిసరి యైనవి. ఉదాహరణకు రక్షణ, సరిహద్దు భద్రతలకు వ్యయం తప్పించ వీలులేనిది.

భారత పాక్ యుద్ధంలో అమృతసర్ ప్రాంతంలో 12 గ్రామాలు పూర్తిగా ధ్వంసమైనవి.

## తిరుగుబాటు అణచడానికి నుక్రుమా నిశ్చయం

### మాస్కో బయలుదేరుతూ పెకింగ్‌లో ప్రకటన

పెకింగ్, ఫిబ్రవరి 28

"ఘనాలో తిరుగుబాటును సత్వరమే అణచడానికి నిర్ణయించుకొన్నాను. నేను ఘనా తిరిగి వెళ్ళిన తర్వాత, ఘనా రాజ్యాంగాన్ని పునరుద్ధరించడానికి నేను తీసుకొనే యెలాంటి చర్యనైనా, సుహృద్ భావంగల ప్రజలు, ఘనాదేశం బలపరచగలరని నాకు తెలుసు" అని ఘనా మాజీ అధ్యక్షులు నే దిక్కడ ఒక ప్రకటన చేశారు.

పెకింగునుండి మాస్కోవెళ్ళే ఇల్యూషిన్ 18 విమానంలో ఆయన బయలుదేరేముందు యీ ప్రకటన చేశారు. ఆయన యిక్కడనుండి యీరోజు మధ్యాహ్నం బయలు దేరారు. విమానాశ్రయం వద్ద చైనా అధ్యక్షులు లీ-షావ్-చీ, ప్రధాని చౌ-ఎన్-లై ఆయనకు వీడ్కోలు ఇచ్చారు. పెకింగ్‌లోని రష్యా రాయబారి నెర్గియా లాపిన్‌గూడా యిక్కడ వున్నారు.

గత మంగళవారంనాడు యిక్కడకు చేరుకున్న ఘనా ప్రభుత్వ ప్రతినిధివర్గంగూడా మాస్కోవెళ్ళే యింకొక విమానంలో బయలుదేరి వెళ్ళారు.

ఘనా అధ్యక్షులు, ప్రతినిధివర్గం యెక్కడికి వెడుతున్నారని అడుగగా "అది యెవ్వరికి తెలియదని" సోవియట్ రాయబారి [illegible] ప్రశ్నన్నాడు.

నుక్రుమా, చౌ-ఎన్ లై కలసి ఒక నల్లకారులో విమానాశ్రయానికి వచ్చారు. కారు మీద చైనా-ఘనా పతాకాలు అమర్చబడలేదు.

## మార్చి 27న ప్రధాని అమెరికా పర్యటన

### లోక్‌సభలో స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

వచ్చే మార్చి 27 నుండి నాలుగురోజుల పాటు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అమెరికాలో పర్యటిస్తారని యీరోజు లోక్‌సభలో విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటించారు.

అమెరికాలో పర్యటించడంవలనింధిగా అధ్యక్షుడు జాన్సన్ పంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని ప్రధాని యీ పర్యటన జరుపుతారని ఆయన అన్నారు.

## మద్రాసులో 10 మంది డిటెన్యూల విడుదల

మద్రాసు, ఫిబ్రవరి 28

దేశరక్షణ చట్టం క్రింద అరెస్టు చేయబడి కడలూరు జైలులోవున్న 10 మంది డిటెన్యూలను మద్రాసు ప్రభుత్వం నేడు విడుదల చేసింది. ఇదివరకు 16 మంది డిటెన్యూలను విడుదల చేశారు. ఇంకా 62 మంది నిర్బంధంలో వున్నారు.

## ప్రధాన మంత్రి కార్యదర్శులను పెంచడానికినిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

ప్రజలకు సంబంధించి, పత్రికలకు సంబంధించిన వ్యవహారాలపై తగువిధంగా నిర్వహించడానికి ప్రధాని కార్యదర్శులను పెంచడానికి నిశ్చయించబడిందని నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు ప్రశ్నపూర్వకంగా సమాధానం చెబుతూ ప్రధాని ఇందిరాగాంధి అన్నారు.

అయితే యీ విషయంలో పెద్ద మార్పు లుండబోవని అన్నారు. శ్రీ దర్శనింగం ప్రశ్నకు సమాధానంగా యీ విషయం చెప్పారు.

## రాష్ట్ర బడ్జెట్‌పై చర్చ

### శ్రీ పిల్లలమర్రి విమర్శ

(5 వ పేజీలో)

## ఆర్. టి. సి సమ్మె బ్యాలెట్

### అత్యధిక సంఖ్యాకులు సమ్మెకు అనుకూలం

విజయవాడ, ఫిబ్రవరి 28

బోనస్, కరువుభత్యం పెంపుదల, జీతాల స్కేల్సు సవరణ వగైరా కోర్కెలను రోడ్డు రవాణా కార్పొరేషన్ నిరాకరించుటచేత, మార్చి నెలలో ఏదో ఒక రోజున నిరసన సమ్మె చేయు విషయంలో ఆర్. టి. సి. యంప్లాయిస్ యూనియన్ ఆదేశం ప్రకారం కృష్ణాడివిజన్‌లో ఫిబ్రవరి 25వ తేదీన సమ్మె బ్యాలెటు నిర్వహించబడింది. విజయవాడ గ్యారేజి, రీజినల్ వర్క్‌షాపు, పైరు రిట్రేడింగ్‌షాపు, స్టోర్సు, బందరు, గుడివాడ; నూజివీడు, జగ్గయ్యపేటలలోని కార్మికులు యిందులో పాల్గొన్నారు. మొత్తం 2200 మందినిబ్బందిలోను 1604 మందిబ్యాలటులో పాల్గొన్నారు. అందులో సమ్మెచేయుటకు అనుకూలంగా1541 మంది. వ్యతిరేకంగా 63 గురు ఓటు చేశారు. డివిజనల్ కంట్రోలర్ కార్యాలయ సిబ్బందిగూడ పాల్గొన్నారు.

దాదాపు 800 వరకు శలవులోనున్నవారు, యితర ప్రాంతాలకు వెళ్ళినవారు పాల్గొనలేక పోయారు. ఐ.యన్.టి.యు.సి. అనుబంధ యూనియన్‌కు చెందినవారు హెచ్చుమంది బ్యాలెటులో పాల్గొనలేదు.

## బడ్జెట్ సంగ్రహ స్వరూపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

1966-67 సంవత్సరం కేంద్ర బడ్జెట్‌లో కొత్త పన్నుల ప్రతిపాదనలు ఈ క్రింది విధంగా వున్నాయి.

వంపదార పైఎక్సైజు సుంకం క్వింటాల్‌కు రు. 28-35 నుండి రు. 37 లకు పెంచబడింది.

కండసారి చక్కెరకుకూడా ఇదే హెచ్చింపు వర్తిస్తుంది. దీని ఫలితంగా రు. 21.93 కోట్ల అదనపు ఆదాయము లభిస్తుంది.

సిగరెట్లు, చుట్టలు, సిగరెట్ల తయారీకి ఉపయోగించే పొగాకుపై నూటికి 25 నుండి 30 వంతుల సుంకం పెంచారు. దీనివల్ల రు. 8.10 కోట్ల అదనపు ఆదాయం లభిస్తుంది.

లైట్ డీసెల్ ఆయిల్‌పై ఎక్సైజు సుంకం కిలో లీటర్‌కు రు 65 లకు హెచ్చించారు. దీని ఫలితంగా రు 5.35 కోట్లు అదనపు ఆదాయం వస్తుంది.

నూలు, నూలు వస్త్రాలూ, రేయాన్, సింథటిక్ నూలుపై సుంకం హెచ్చించబడింది. నూలుపై సుంకం హెచ్చింపు మూలంగా రు 7.28 కోట్లు, బట్టలపై సుంకం హెచ్చింపు మూలంగా రు 6.3 కోట్లు, రేయాన్, సింథటిక్ నూలుపై సుంకం హెచ్చింపు మూలంగా రు 50 లక్షలు అదనపు ఆదాయం లభిస్తుంది.

సోడియం నిలికేట్, కార్బన్‌డయాక్సైడ్‌పై ఎక్సైజ్ సుంకం హెచ్చింపబడింది. దాని ఫలితంగా రు. 1.48 కోట్ల అదనపు ఆదాయం లభిస్తుంది.

ఎక్సైజు సుంకం పెంపు ఫలితంగా రాష్ట్రాలకు యిచ్చే వాటా రు. 10.07 కోట్లను కలుపుకొని కేంద్రానికి రు. 52.86 కోట్ల ఆదాయం లభిస్తుంది.

### ప్రత్యక్ష పన్నులు

వ్యక్తుల ఆదాయం పన్నుల మినహాయింపు పరిమితిని రు. 3 వేలనుండి, రు. 3500 లకు పెంచారు. అవివాహితుల ఆదాయం పన్ను మినహాయింపు పరిమితిని రు 2 వేల నుండి రు 2500 కు హెచ్చించారు. ఒకరికంటె మించి బిడ్డలు గలిగిన వివాహితుల ఆదాయం పన్ను మినహాయింపు పరిమితిని రు. 4300నుండి రు. 4500 కు పెంచారు. దీని ఫలితంగా ఆదాయం రు 3.5 కోట్లు తగ్గుతుంది.

4 తరహాల వార్షికడిపాజిట్లపై పన్ను మినహాయింపు పరిమితిని రు 15 వేలనుండి రు 25 వేలకు పెంచారు. దీని ఫలితంగా రు 7 కోట్ల ఆదాయం తగ్గుతుంది.

ఆర్జిత, అనార్జిత ఆదాయంపైనా, ఆదాయం పన్నుపైనా మొత్తంగా పదిశాతం ప్రత్యేక సర్‌ఛార్జీ విధించడం జరిగింది. దీనివల్ల రు. 25.8 కోట్ల అదనపు ఆదాయం లభిస్తుంది.

వ్యయంపన్ను రద్దుచేశారు. దీనివల్ల రు. 60 లక్షలు నష్టం వస్తుంది.

యుద్ధంలో చనిపోయిన పోలీసులకూ, సైనికులకూ మరణసుంకం రద్దుచేశారు.

# బొంబాయి జౌళికార్మికుల సమ్మె

## మొదటిషిఫ్టులోనే లక్షమంది సమ్మెలో చేరినట్లు వెల్లడి: బోనస్, వేతనాలసమస్యలపైపోరాటం

### పారిశ్రామిక ప్రాంతాలలో పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్తు

బొంబాయి, ఫిబ్రవరి 28

బొంబాయి నగరమంతటా ఈరోజు ఉదయంనుండి జౌళికార్మికుల నిరవధిక సమ్మె ప్రారంభమైంది.నగరంలోని మొత్తం 60 జౌళిమిల్లులో, తొలిషిఫ్టులోసుమారు లక్షమందికి పైగా కార్మికులున్నారు. సమ్మె నూటికి నూరుపాళ్ళు జయప్రదమైందని గిర్నీకాంగార్ యూనియన్ నాయకులు శ్రీ పాట్కర్ ప్రకటించారు.

1964 సంవత్సరపు బోనస్ చెల్లింపు, మూతబడిన మిల్లుల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, వేతనాల్లో కోత [illegible] మానులు పారిశ్రామిక న్యాయస్థానాల్లో దాఖలుచేసిన నోటీసుల ఉపసంహరణ [illegible]

ఈ సమ్మె బొంబాయి గిర్నీ కాంగార్ యూనియన్ ఆధ్వర్యాన జరుగుతూవుంది.

### పోలీసుల ఆర్భాటం

ఈ రోజు ఉదయం మొదటి షిఫ్టులో సమ్మె ప్రారంభమయ్యే సరికే, నగరంలోని 60 జౌళి మిల్లుల వద్ద పోలీసులు పెద్దబందోబస్తుతో ప్రత్యక్షమైనారు.

ఈ మొదటి షిఫ్టులో నగరమంతటా సుమారు ఒక లక్ష మందికిపైగా పనివారుంటారు.

మిల్లుల ప్రాంతంలో పోలీసులఆర్భాటమే తప్ప, పనిలోకివచ్చే కార్మికులు ఎక్కడా కన్పించడంలేదు.

రాత్రి షిఫ్టు కార్మికులు ప్రాంతంగా పనులనుండిదిగి యిండ్లకు వెళ్ళిపోయారు.

ఈ రోజు మధ్యాహ్నం వరకు సమ్మె ప్రశాంతంగానే జరుగుతూ వుందని పోలీసులు మధ్యాహ్నం వేళ ప్రకటించారు.

చెదురుమదురుగా కొన్ని చోట్ల మాత్రం ప్రదర్శకులు రాళ్ళు రువ్వారనీ ఆ సందర్భములో ఒక వ్యక్తిని అరెస్టు చేయగా, అతణ్ణి విడుదల చేయాలని ప్రదర్శకులు ఒక పోలీసు స్టేషన్‌ను చుట్టివేశారని వారు చెబుతున్నారు.

సమ్మె నూటికి నూరు వంతులు సఫలమైందని యీ సమ్మెకు నాయకత్వం వహిస్తున్న గిర్నీకాంగార్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. ఆ. పాట్కర్ ప్రకటించారు.

## సంత్ ఫతేసింగ్ నిరాహారదీక్ష వాయిదా

అమృత్‌సర్, ఫిబ్రవరి 28

పంజాబీ సుబా సమస్యపై తాను తలపెట్టిన నిరాహార దీక్షను, ఆత్మబలిదానాన్ని మార్చి చివరవరకు వాయిదావేసుకున్నానని అకాలీ నాయకుడు సంత్‌ఫతేసింగ్ నేడిక్కడ ప్రకటించాడు.

ఏజంటు కావలెను

పశ్చిమ గోదావరిజిల్లా శివరావుపేట లో విశాలాంధ్ర పత్రికను ధరావతుకట్టి తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజంటు కావలెను.

ఇట్లు
సర్క్యులేషన్ మేనేజర్
విశాలాంధ్ర

12వ చేనేత సప్తాహం
చేనేత వస్త్ర ప్రదర్శనము
27-2-66 నుండి 6-3-66 వరకు
గాంధీనగరం. ఆంధ్ర జింఖానా గ్రౌండ్స్‌లో
రూపాయికి 10 పైసలు చొప్పున ప్రత్యేక రిబేటు
1-3-66 మంగళవారం కార్యక్రమం:
సాయంత్రం 6 గం॥ నుండి 7 గం॥ వరకు బహిరంగసభ
అధ్యక్షులు: శ్రీ తల్లాకోటి వీరయ్య
ఉపన్యాసకులు: శ్రీ అర్కాల కోటయ్య M. L. C,
శ్రీ గుర్రం మల్లయ్య
7 నుండి 8 వరకు "భరతనాట్యం" శ్రీ J. S. R. శాస్త్రి, విజయవాడ.
8 నుండి 11 వరకు "కురుక్షేత్రం" నాటకం శ్రీ ఎ. వి. సుబ్బారావు అండ్ పార్టీ
ఆంధ్ర చేనేత సహకారసంఘం లిమిటెడ్, విజయవాడ-1

విశాలాంధ్ర

# పంజాబీసుబాపై జాప్యం

చూడు అంటుకునేదాకా మేలు కోకపోవటం, ఆఖరు క్షణంలో హడావిడిగా ఏవో చర్యలు తీసుకోవటం, కుంభకర్ణ నిద్రాముద్రితుల లక్షణం. ఇదిగో అదిగో అంటూ ఆరు నెలలు గడుపుతూ ఈలోగా మొత్తం ప్రజాకాంక్షనే పక్కదారులు పట్టించటానికి వీలవుతుందేమోనని దొంగ చూపులు చూడటం మోసకారుల పద్ధతి.

ప్రభుత్వ విధానాలలో ఈ రెండు అంశాలూ ఉన్నాయి. పంజాబీ సుబాపై కేంద్రం ప్రస్తుతం అవలంబిస్తున్న వైఖరిలో ఇవి ప్రత్యక్షంగా వ్యక్తమౌతున్నాయి.

సెప్టెంబరులో భారత్‌పై పాకిస్తాన్ దాడిచేసినపుడు, పంజాబీ సుబాపై త్వరలోనే ప్రభుత్వం ఒక నిర్ణయం చేయగలదనే ప్రకటన వెలువడ్డది. ఆ ప్రకటన వెలువడిన మీదట, తన ఆత్మహనన యత్నాన్ని సంత్ ఫతేసింగ్ విరమించాడు. పంజాబీలోని సిక్కు ప్రజానీకం యావత్తూ అపూర్వమైన దేశరక్షణ దీక్షను ప్రదర్శించింది. యుద్ధ విరమణ జరిగిన వెంటనే పంజాబీసుబాపై ప్రభుత్వనిర్ణయం వెలువడుతుందని సిక్కు ప్రజలు, సంత్ ఫతేసింగ్ ఎదురుచూస్తూ వచ్చారు.

యుద్ధం ముగిసింది. తాష్కెంట్ ఒడంబడిక కుదిరింది. ఒడంబడికలోని అంశాలు జయప్రదంగా అమలు జరగటమూ పూర్తిఐంది. కేంద్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడ్డది. జయపూర్ కాంగ్రెసు మహాసభ ముగిసింది. అన్నీయథాప్రకారం జరిగిపోతున్నాయి. రోజులు, నెలలు, దొర్లిపోతున్నాయి. కాని పంజాబీ సుబాపై ప్రభుత్వ నిర్ణయం మాత్రం వెలువడలేదు.

అంతేకాదు. అసలు పంజాబీసుబానే ఏర్పరచకుండా ఏదో అతుకుల బొంత పరిష్కారం చేయాలనే యత్నమూ ప్రారంభమైంది.

పంజాబ్ ముఖ్యమంత్రి రాంకిషన్ పంజాబీసుబాకు తన వ్యతిరేకతను బాహాటంగా వ్యక్తం చేయసాగాడు. హోంమంత్రి నందా కూడా పంజాబీ సుబాపట్ల వైముఖ్యతను దాటుమాటుగా వెల్లడించ సాగాడు. పంజాబీసుబాకు బదులుగా ప్రాంతీయ మండలాల ఏర్పాటువంటి పథకాలను సూచిస్తూ కొన్ని రాయబారవర్గాలు ఢిల్లీలో తిష్ఠవేశాయి.

పంజాబీసుబా సమస్యపై ఏర్పడిన మంత్రివర్గ ఉపసంఘంలోని ఒకసభ్యుడైన మహావీర్ త్యాగి, తాష్కెంట్ ఒప్పందానికి నిరసనగా మంత్రి పదవికి రాజీనామా ఇచ్చాడు. ఇందిరాగాంధి ప్రధాన మంత్రియైంది. దాంతో ఇక మిగిలింది నందా ఒకరే.

కాబినేటు ఉప సంఘం ఆ విధంగా దాదాపు రద్దుకావటంతో, కేంద్రం కొత్త ఉప సంఘాన్ని నియమించింది. నందా, చావన్, జగజీవన్‌రాం, సంజీవరెడ్డి గారలు నూతన కమిటీలో సభ్యులు.

మొత్తంమీద ఈ వ్యవహారమంతా నత్త నడకగా సాగుతున్నది. వీలైనంత ఎక్కువకాలం జాప్యం చేయాలనే దురుద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తున్నది.

కనుకనే పరిస్థితులలో పూర్తిగా విసుగుచెంది సంత్ ఫతేసింగ్ తిరిగి ఆత్మహననానికి సంకల్పించాడు.

అప్పటికిగాని ప్రధాని ఇందిరాగాంధికి, పంజాబీసుబా సమస్య అంటూ ఒకటి ఉన్నదని జ్ఞప్తికి రాలేదు. మార్చి ఆఖరుకుగాని, ఏప్రిల్ మొదటి వారంలోగాని,ఈ సమస్యపై ప్రభుత్వం తన నిర్ణయం తెలియజేస్తుందని, కనుక త్వరపడి ఎట్టి చర్యకు ఉపక్రమించవద్దని లేఖ వ్రాసింది.

కాని సంత్ ఫతేసింగ్ తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. ఆమరణ నిరశనదీక్ష సంకల్పాన్ని ఆకాలీదళ్ పరచింది. తేదీ నిర్ణయించ వలసిందిగా ఫతేసింగ్‌ను ఆదేశించింది.

ఇదీ నేటి స్థితి.

గత సెప్టెంబర్‌లో ఈ సమస్యపై పంజాబ్ రాష్ట్రం అంతటా ఎంతటి ఉద్రిక్తవాతావరణం ఏర్పడ్డదో ఒక్కసారి జ్ఞప్తిచేసుకోవటం అవసరం. పాకిస్తాన్ దాడి, సిక్కుప్రజానీకం ఈనాడూ అదే రకమైన ఉద్రిక్త పరిస్థితి ఏర్పడుతున్నది. ప్రభుత్వం ఇదే విధమైన మొండి వైఖరిని, కాలక్షేప విధానాన్ని అవలంబిస్తే, పొట్టి శ్రీరాములు ఉదంతం పంజాబ్‌లో పునరావృతంకావటంలో ఆశ్చర్యంలేదు.

ఆ పరిస్థితిని, మాస్టర్ తారాసింగ్ వంటి మతతత్వ వాదులు ఏ విధంగా దుర్వినియోగ పరచుకోగలరో ఊహించటమూ కష్టసాధ్యంకాదు.

కనుక ఈ పరిస్థితికంతటికీ కేంద్ర ప్రభుత్వమే పూర్తిబాధ్యత వహించవలసి ఉంటుంది.

కాగా, ఈ సందర్భంలో సంత్ ఫతేసింగ్, ఆయన పార్టీపైన కూడా ఒక బాధ్యత ఉంది.

పంజాబీసుబా కేవలం సిక్కుప్రజల కోర్కె కాదు. పంజాబీభాష మాట్లాడే అన్నివర్గాల ప్రజలకు సంబంధించిన జాతీయవాంఛ. ఆ రూపంలో, ఆ కోర్కెపై ఆందోళన జరిగినప్పుడే ఆ పోరాటం ప్రజాతంత్ర పోరాటమౌతుంది.

కాని ఈ కోర్కెను కేవలం సిక్కు ప్రజలకు సంబంధించిన కోర్కెగా మార్చి మతప్రాతిపదికపై ఆందోళన చేసే తారాసింగ్ వర్గం ఒకటి ఉండనే ఉంది. కనుక, అట్టికుల,మతశక్తులతో చేతులు కలిపి, వారి పన్నాగాలకు లోనయ్యే విధంగా ఆందోళనను కొనసాగించినట్లయితే, అది తీవ్రమైన దుష్పరిణామాలకు తోవదీయగలదు. కనుకనే భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు సంత్ ఫతేసింగుకు ఈప్రమాదాన్ని గురించి హెచ్చరించారు. కుల మత శక్తుల వలలో ఇరుక్కునే విధంగా, పోరాట పద్ధతులను రూపొందించవలదని విజ్ఞప్తిచేశారు.

భాషా ప్రాతిపదికపై రాష్ట్రం ఏర్పడాలనే కోర్కె పంజాబీ సుబాకు ప్రాతిపదిక. ఇది పూర్తిగా ప్రజాతంత్రయుతమైన వాంఛ. భారతదేశంలో ఇతర రాష్ట్రాలన్నీ భాషా ప్రాతిపదికపై పునర్వ్యవస్థీకరించబడ్డాయి. పంజాబ్ మాత్రమే ద్విభాషా రాష్ట్రంగా కొనసాగుతున్నది.

పంజాబీ భాష మాట్లాడే ప్రజానీకంతో కూడిన పంజాబీసుబా నొకదానిని, హిందీ భాష మాట్లాడే ప్రజలతో కూడిన హరియానా ప్రాంతం ఒకదానిని ఏర్పరచట మొక్కటే ఈ సమస్యకు పరిష్కారం. ఈ పరిష్కారాన్ని పంజాబ్‌లోని ప్రతిపక్షాలకు చెందిన ప్రజాతంత్ర పార్టీలన్నీ మొదటి నుండీ సూచిస్తూనేఉన్నాయి. కాంగ్రెసు పార్టీలోని ఒకవర్గంకూడా ఈకోర్కెను బలపరుస్తున్నారు.

కాగా పంజాబ్ కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంలోని కొందరికి మాత్రం ఈ పరిష్కారం నచ్చటంలేదు. తమ స్వార్థప్రయోజనాలకు భంగం కలుగుతుందనే దుర్బుద్ధే అందుకు కారణం.

ఇట్టివర్గాలను అడ్డుపెట్టుకుని, పంజాబీసుబాను కేంద్రం విరాకరించినట్లయితే, పంజాబ్ అంతటా తీవ్ర పరిణామాలు సంభవించగలవు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడకముందు,మహారాష్ట్ర ఏర్పడేముందు, రాష్ట్రకాంగ్రెసు పార్టీలలోనిఒకవర్గం ప్రాంతీయ, స్వార్థ ప్రయోజనాలను రెచ్చగొట్టి యావత్ ప్రజానీకం కోర్కెను వీలైనంత కాలం అడ్డుకొట్టిన విషయం మరచిపోరాదు. పంజాబ్‌లోనూ నేడు తిరిగి అదే జరుగుతున్నది.

కాగా ఆంధ్రరాష్ట్ర సాధనకు, శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మాహుతి, మరి పెక్కుమంది వీరుల బలిదానం, మహారాష్ట్ర సాధనకై వందలాది ప్రజానీకం తుపాకి గుండ్లకు గురికావటం జరిగాయి. తిరిగి పంజాబీసుబా సాధనకు పైతం ఆ ఘటనలన్నీ పునరావృతం కావలసిందేనా?

ఇందుకు సమాధానం ఇవ్వవలసింది కేంద్రం. ప్రభుత్వం వెన్వెంటనే పంజాబీసుబా కోర్కెను ఆమోదిస్తుందా, లేదా అనే సమస్యపై ఈ పరిణామాలు ఆధారపడి ఉంటాయి.

## భద్రాచలంలో గాంధీజీ విగ్రహ ప్రతిష్ఠాపన

### సన్నాహాలకు కమిటీఏర్పాటు

కొత్తగూడెం, ఫిబ్రవరి 27

భద్రాచలంలో మహాత్మాగాంధీ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఈ క్రిందివారితో ఒక కమిటీని ఎన్నుకోబడింది. అధ్యక్షులు శ్రీ వై. వి. శివశాస్త్రి, ఉపాధ్యక్షులు సయ్యద్ జానీ, కపిలవాయి సూర్యనారాయణ, కార్యదర్శి సయ్యద్ అమీర్, సంయుక్త కార్యదర్శి. వల్లూరి కృష్ణ, కోశాధికారి, శ్రీ కె. పుష్పోత్తం మరో ఐదుగురితో కమిటీ ఎన్నికైంది.

1949 లో ఇక్కడ ప్రతిష్ఠించిన గాంధీజీ విగ్రహం 1953 గోదావరి వరదలకు కొట్టుకుపోయింది.

వియత్నాంపై

# అమెరికా దురాక్రమణకు ఎమెన్ అధ్యక్షుని ఖండన

## డాక్టర్ హో చి మిన్‌కు లేఖ

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 28

తమదేశం వియత్నాంపై జరుగుతున్న దురాక్రమణను అందిస్తున్నదని, న్యాయం కోసం పోరాడుతున్న వియత్నాం ప్రజలకు తన అండదండలను తెలియజేస్తున్నదని ఎమెన్ అధ్యక్షులు అబ్దుల్లా అల్‌సలాల్ ఉత్తరవియత్నాం అధ్యక్షులు డాక్టర్ హోచిమిన్‌కురాసినలేఖ నేడిక్కడ విడుదల చేయబడింది.

"అన్నిదేశాల ప్రజల స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను మేము సమర్థిస్తున్నాం. తమదేశ సమైక్యతకోసంవారు జరిపేపోరాటాన్ని మేము బలపరుస్తాం. శాంతియుతంగా జీవించేకోసం, ప్రజాస్వామ్యయుతంగా దేశ సమైక్యతకోసం వియత్నాం ప్రజలు జరుపుతున్న పోరాటాన్ని మేముబలపర్చుతున్నాం.

"ఈ వివాదంలో ప్రమేయంవున్న అన్ని పక్షాలవారూ సద్భావం చూపాలి. 1954 జెనీవా ఒప్పందాలను అమెరికా బేఖాతరుచేయాలి.

"ఈ విధంగా ప్రమేయంవున్న అన్ని పక్షాలవారూ సద్భావం చూపాలి. 1954 జెనీవా ఒప్పందాలను అమెరికా బేఖాతరుచేయాలి. బలప్రయోగ బెదరింపులను విరమించాలి.

అలా జరిగినప్పుడే వియత్నాం సమస్య పరిష్కారమౌతుంది.బలప్రయోగాన్ని,బయటివారి జోక్యాన్ని గర్హిస్తున్నాం" అని సలాల్ ఈ లేఖలో తెలియజేశారు.

# వియత్నాంగ్‌ను గుర్తించడటు!

## హంఫ్రీ మొండితనం

వాషింగ్టన్, ఫిబ్రవరి 28

వియత్నాంలో వియత్కాంగ్ వారిని స్వతంత్రపక్షంగా ఎట్టి పరిస్థితిలోనూ అమెరికా గుర్తించదు. వాళ్ళు హంతకులు; దోపిడీదారులు; దురాక్రమణ పరులు; దక్షిణవియత్నాం పాలిటబద్ధ శత్రువులు. అని అమెరికా ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ నిన్న యిక్కడ టెలివిజన్ ఒక గోష్ఠిలో తిట్టి పోశారు.

ఈయన యిటీవల ఆగ్నేయాసియాలో పర్యటించి వచ్చారు. తన పర్యటన అనుభవాన్ని ప్రస్తావించి, వియత్కాంగ్ వారికి శాంతి కావాలనే కోర్కెవున్నట్లు తనకు తోచ్చిగా అనిపించలేదని ఆయన అన్నారు.

## 'మానవ శ్రేయస్సుకై విద్యార్థులు బద్ధకంకణులుకావాలి' రాష్ట్రపతి ఉద్బోధ

అలీఘర్, ఫిబ్రవరి 27

తమ తెలివితేటల్ని, నిపుణతని, బలమతాలతో నిమిత్తంలేకుండా యావత్తుమానవాళి అభివృద్ధికోసం వినియోగిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞబూనాలని రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడు అలీఘర్ విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసంలో అన్నారు.

రాధాకృష్ణన్ తన ప్రసంగంలో ఇంకా యిలా అన్నారు:

"10 వేల సంవత్సరాల క్రితం ప్రారంభమయిన నాగరికత, అభివృద్ధియి యిప్పుడు దాని పరిణామం యీ వర్తమానవళి చేతికందే దశ వచ్చింది. అందువల్ల విద్యావంతులయిన వారందరు ఈ లక్ష్యాన్ని త్వరగా చేరటానికి ప్రయత్నించాలి."

రాధాకృష్ణ ప్రసంగిస్తూ వుండగా పలుసార్లు విద్యార్థులు హర్షధ్వనులు చేసారు.

విశ్వవిద్యాలయ ఆవరణలో నిదుడు జరిగిన పటనలను మర్చిపోవాలి.

విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి, సమరస భావంతో పని చేయాలి. లేకపోతేయానివర్శిటీ ఒక్కడుగు ముందుకు వేయలేదు.

విశ్వవిద్యాలయం పేరుప్రతిష్ఠల్ని పెంపొందించటంలో విద్యార్థులకు ప్రత్యేక పాత్ర వుంది. పట్టువదలక తో పని చేస్తే ఏ పనయినా సాధ్యమవుతుందిగాని, కేవలం కేకలు వేయటంవల్ల ప్రయోజనం వుండదు.

విద్యావంతులయిన యువతీ, యువకుల మీద దేశాభివృద్ధి ఆధారపడి వుంటుంది."

## వైస్ ఛాన్సలర్ నివేదిక

యూనివర్శిటీ వ్యవహారాలకు సంబంధించిన కొత్తచట్టాలను రూపొందించేటప్పుడు యూనివర్శిటీ వెలిబుచ్చే అభిప్రాయాలను ప్రభుత్వంగణనలోకి తీసుకుంటుందనే ఆశాభావాన్ని అలీఘర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ త్రిఅలియానర్‌జంగ్ నేడిక్కడ అన్నాడు.

స్నాతకోత్సవాల సందర్భంలో ఆయన వార్షిక నివేదికను చదువుతూ, యూనివర్శిటీ కార్యనిర్వాహక సమితి, కోర్టు నూతన చట్టం ఎలా వుండాలనే విషయపై తమ అభిప్రాయాలను వెలిబుచ్చాయని చెప్పారు.

పార్లమెంటు సార్వభౌమాధికారాన్ని ప్రశ్నించకపోయినా, యూనివర్శిటీ అభిప్రాయాలను, నూతన చట్టాన్ని రూపొందించేటప్పుడు గణనలోకి తీసుకొంటారనే తాము భావిస్తున్నామని అన్నాడు.

యూనివర్శిటీ సంస్థానకుల లక్ష్యాన్ని ఆయన వివరించాడు.

## జబల్‌పూర్ విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యుల రాజీనామా

జబల్‌పూర్, ఫిబ్రవరి 26

జబల్‌పూర్ విశ్వవిద్యాలయ పాలకమండలికి ఎన్నికైన ఐదుగురు సభ్యులలోను నలుగురు తమ పదవులకు రాజీనామా యిచ్చారు.

## 'ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయాలి' జయప్రకాశ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

దేశంలో ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చెయ్యవలసిందిగా కోయంతూరు సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్, కేంద్ర న్యాయమంత్రి శ్రీ పతక్‌కు విజ్ఞప్తి చేశారు.

కీ. శే. లాలా లజపతిరాయి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉపన్యాసాల సందర్భంగా ప్రజాస్వామ్యంలో ఆనధికార సంస్థల కర్తవ్యంపై జయప్రకాశ్ మాట్లాడుతూ పై విజ్ఞప్తి చేశారు. పథక్ అధ్యక్షత వహించారు.

కేంద్ర ప్రభుత్వం ఆనుసరిస్తున్న దేశరక్షణ చట్టం భారత దేశంలో ప్రజాస్వామ్యానికి ఒక మచ్చ అని కూడా జయప్రకాశ్ అన్నారు. ఎంత తొందరగా దేశ రక్షణ చట్టాన్ని తొలగిస్తే అంత మంచిదని ఆయన చెప్పారు.

అధికార కేంద్రీకరణ ప్రజలను ప్రజాస్వామ్యానికి దూరం చేసిందనీ, అట్టి పరిస్థితులలో ప్రజలు చొరవతో కృషిచెయ్యందే అభివృద్ధి సాధ్యంకాదనీ జయప్రకాశ్ అన్నారు.

ప్రజలలో ఉత్సాహం రేకెత్తించగల శక్తివంతులైన త్యాగశీలురైన యువ వాలంటీర్లు ముందుకు రాకపోవడం విచారకరం అనీ, దేశంలోని పరిమిత వనరుల దృష్ట్యా ప్రజలు బచ్చిరంగా సహాయం చేసుకోవడం అవసరమనీ, ప్రభుత్వం అన్ని రంగాలలోను పూనుకొని కృషి చేయగలిగిన స్థితిలో లేదనీ చెప్పారు.

కాసన సభ్యులకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేయడం ద్వారా శ్రీ జయప్రకాశ్ గాంధీజీ సందేశాన్ని ఆందజేశారని శ్రీ పతక్ చెప్పారు, సాంస్కృతిక, సాంఘిక సంస్థల్లో ప్రజలు తగువులాడుకోడం బాధాకరంగా వుందని అన్నారు. మత సంబంధమైన సంస్థలు కూడా తగువులాటలతో నిండి వుంటున్నాయనీ, ప్రజలలో సహకార భావం లోపించడమే అందుకు కారణమనీ ఆయన చెప్పారు. అల్ప సంఖ్యాకులు, అధిక సంఖ్యాకుల తీర్పును ఆమోదించకపోరాడ్డానికి సిద్ధపడుతున్నారని చెప్పారు.

సామాన్యుడు స్వార్థరహిత దృష్టితో పని చెయ్యడానికి సిద్ధపడితేగాని, సంక్షేమరాష్ట్రం విజయవంతం కావనీ, బచ్చిక సంస్థలకు నిదులకొరత వుందనీ అన్నారు.

## పాక్ సైనికులు నేలమట్టం చేసిన మన పట్టణాలు

అమృతసర్, ఫిబ్రవరి 26

పాక్ సంక్షోభ సమయంలో పాక్ సేనలు వశపరచుకొన్న ఖేమకరన్ పట్టణం, మరో ఇతర 11 గ్రామాలూ శిథిల స్మశానాల్లా తీరి గొల్పుతున్నాయి.

ఈనగరాన్ని, గ్రామాలన్నిటిని పాక్ సైనికులు నేలమట్టం చేశారు.

టూకంవం పీఠభాగానికి బలియైన విమ్మట కనిపించేటంత భయానకంగా ఖేమకరన్ పట్టణం కనిపిస్తూవుందని, ఈ ప్రాంతాలను సందర్శించిన పి. టి. ఐ. విలేకరి రాస్తున్నాడు. పట్టణమంతా, గుట్టలు గుట్టలుగా పడివున్న ఇటికలు చెల్లాచెదరైన భవన శిథిలాలతో భయానకంగా వుంది.

ఈ పట్టణంలోని భవనాలన్నిటినీ పాక్ సేనలు ధ్వంసంచేసి నేలమట్టం చేశాయి. ప్రసిద్ధమైన దాగ్గార్ బజార్‌యుద్ధానికిపూర్వం ఈ ప్రాంతం ప్రధాన వర్తక కూడలిగా కళకళలాడుతూండేది. ఆ బజారు ఎక్కడ చూచినా నిర్మానుష్యంగా ఇటికల దిబ్బలతో నిండివుంది.

పాక్ సైనికులు నిక్కుల గుడుద్వారాలను కూడా ధ్వంసం చేశారు. నామమాత్రావశిష్టమైన తమ ఆలయాల గోడలు, ఒకప్పుడు ఇక్కడ గుడుద్వారాలుండే వనడానికి చిహ్నంగా ఇటుక దిబ్బలలో చిదిలివున్నాయి.

సనాతన ధర్మమందిరం పూర్తిగా నేలమట్టమైంది. ఖేమకరన్ రైల్వేస్టేషన్, రైల్వే ఉద్యోగుల క్వార్టర్లు, ఏసల్ రెస్ట్ హౌస్, పంజాబ్ సాయుధ పోలీసు కేంద్ర కార్యాలయం, ఇవన్నీ నేలమట్టం చేయబడ్డాయి. రెండు మైళ్ళ పొడవున రైల్వే మార్గం, స్లీపర్లతోసహా లాగివేయబడి వుంది.

మామిడి మున్నగు ఫల వృక్షాలను మొదలంట నరికివేసి తీసుకపోయారు. గొట్టం దావులను, విద్యుత్ స్థంభాలను పీకివేశారు.

ఇండ్లకూ, షాపులను ధ్వంసంచేసి వాటికి గల కలప సామగ్రి సంతా తొలగించారు.

ఈ రంగంలో భారతీయ గ్రామాలన్ని శిథిలమైనాయి. రాతి కట్టడాలు కలిగిన బలిష్టమైన భవనాలనుకూడా ధ్వంసం చేశారు.

పాక్ సైనికులు ఈ విధంగా తాము ఆక్రమించిన ప్రాంతాలలోసర్వవిధ్వంసాన్ని కొనసాగిస్తే మన సైనికులు ఆక్రమించిన పాకిస్తాన్ ప్రాంతాలలో మసీదులకు వెళ్లేవారి పవిత్రతను కాపాడడానికి శతధా ప్రయత్నించారు.

నాలుగో ప్రణాళికలో ఆర్. టి. సి. అభివృద్ధికి 20 కోట్ల రూపాయలు అవసరమని అంచనా.

## ఆల్ప్స్ పర్వతాల్లో కూలిన భారత విమానం జాడ

### పరిశోధనా దళంచే గాలింపు కొనసాగింపు

ఫ్రెంచిఆల్ప్స్, ఫిబ్రవరి 27

గతనెలలో "ఆల్ప్స్" పర్వతావళిప్రాంతంలో కూలిన "ఏఎంఆర్ ఇండియా" కు చెందిన ఒకరోహవు ముక్కును బ్లాంక్ గ్లాసియర్ పర్వతశిఖరానికి సమీపంలో ఆల్‌పైన్ పరిశోధనా దళం తనుగొని గలిగిందని నేడిక్కడకు తెలియవచ్చింది.

విన్న దట్టమైన మంచు కురవడం మూలంగా గాలింపు ఆపుచేయవలసివచ్చింది. వాతావరణం అనుకూలమైన అనంతరం తిరిగి పరిశోధన ప్రారంభించారు. పరిశోధన జరుపుకుంటగా బ్లాంక్ గ్లాసియర్ పర్వత శిఖరానికి సమీపంలో యీ లోహపు ముక్కను రెనెడెన్‌మైన్, ఎమిరిట్రోట్టియర్ (గైడ్లు) పట్టుకొనడం జరిగింది.

విమానానికి సంబంధించిన రికార్డులు వున్న "బ్లాక్ బాక్స్"ను తనుగొనడమే వీరి ప్రధాన లక్ష్యం.

ఈ పర్వతంపై గాలింపు జరపడానికి పరిశోధన బృందం హెలికాప్టర్‌లో గతవారం యిక్కడ దిగాడు.

విమాన విసరాలకొరకు ఫ్రెంచి స్టేట్ రేడియో, టెలివిజన్ విభాగం కొ గురితో కూడిన పర్వతా రోహకదళాన్ని నియమించినది రాయిటర్ విలేకరి తెలియజేస్తున్నాడు. ఈ రాత్రి వారు బ్లాంక్ గ్లాసియర్ శిఖరాన్ని అధిరోహించారని, విమాన ప్రమాదం జరిగిన దిలబోరెస్టికి 4 మైల అడుగుల దూరంలో వున్నారని కూడ తెలిపారు.

గత నెలలో భారతదేశం నుంచి ఫ్రాన్స్‌కి ప్రయాణం చేస్తున్న ఎయిర్ ఇండియా ఆల్ప్స్ పర్వత ప్రాంతంలో కూలిన ఫలితంగా 117 మంది మరణించిన విషయం విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

## కాబూల్ మేయర్

మద్రాసు, ఫిబ్రవరి 27

కాబూల్ మేయర్ మహమ్మద్ అస్‌గర్ మహమ్మద్ అస్‌గర్ అస్‌గర్ రచయిత ఫెర్‌హాంగ్‌తో కలిసి హైదరాబాద్‌నుండి ఇక్కడికి ఈ సాయంత్రం వచ్చారు. ఫెర్‌హాంగ్ పార్లమెంటు సభ్యుడు కూడా వీరు మూడురోజులపాటు పట్టణంలోని విద్యాసారిక్రామిక, దారిద్ర స్థలాలను సందర్శించనున్నారు.

## భారత - పాక్ అధినేతల సమావేశం

### జయప్రకాష్ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

తాష్కెంట్ ప్రకటనవల్ల ఏర్పడిన సౌహార్దావ వాతావరణంలో, భారత-పాక్ దేశాలపద్య సంబంధాలను మరింత అభివృద్ధి చేసుకోవడానికి భారత-ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి. పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సాధ్యమయినంత త్వరలో సమావేశం కావాలని శ్రీ జయప్రకాష్ నారాయణ్ నేడిక్కడ సూచించారు.

అటువంటి సమావేశానికి భారతదేశం యెక్కువ చొరవ చూపించాలని ఆయన కోరారు.

మంత్రుల స్థాయి సమావేశానికి భారత ప్రతినిధివర్గం వయన మవుతున్న సంవత్సరంలో, భారత-పాక్ మైత్రి సంఘం ఏర్పాటు చేసిన సభలో శ్రీ జయప్రకాష్ మాట్లాడుతూ భారత-పాక్ దేశాల నాయకులు పరస్పరం అర్థం చేసుకోవటం తాష్కెంట్ ఒప్పందంలో అత్యంత ప్రధానమైన అంశమని శ్రీ నారాయణ్ అన్నారు.

మన నూతన ప్రధాని, అయూబ్ ఖాన్‌లు సాధ్యమయినంత త్వరలో సమావేశ మయితే తాష్కెంట్ ఒప్పందం అమలుకని బోహదం చేయగలదని అన్నారు.

పరిహస్తులవెంట ఇరువక్షాల సైన్యాలను ఉపసంహరించవటంతో, తాష్కెంట్ ఒప్పందం మొదటి పద్దం జయప్రదంగా పూర్తి అయిందని అన్నారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇంకా యిలా అన్నారు:

"రావల్పిండి మంత్రుల స్థాయి సమావేశం మంచి ముందడుగు అనటంలో సందేహంలేదు. ఈ సమావేశంలో కుట్టో ఏమి చెబుతారోనని నాకు కొద్దిగా ఆందోళన వుంది ఏమైనా కుట్టో తన దాదాపును గుర్తించుకారనిఆశిస్తున్నాను. ఈసమావేశం ఇరుదేశాల మధ్య అవగాహనకు దోహదకారి కాగలదని ఆశిస్తున్నాను.

## ఎరువుల ఫ్యాక్టరీల పెట్టుబడుల గురించి అమెరికా పరిశీలన

న్యూయార్క్, ఫిబ్రవరి 27

అమెరికా సహకారంతో భారతదేశంలో నిర్మించ దలపెట్టిన ఎరువుఫ్యాక్టరీల నిర్మాణానికి పెట్టుబడులు సమకూర్చే విషయాన్ని ప్రవంచ బ్యాంకు పరిశీలన సాగిస్తున్నది. ఇంకా ప్రాథమిక పరిశీలన పూర్తికాలేదు.

ఇండియన్ కెమికల్ ఇండస్ట్రీస్ సహకారంతో భారత ప్రభుత్వం కాన్పూర్‌లో నిర్మించదలపెట్టిన ఎరువుల ఫ్యాక్టరీ ఒకటి ప్రపంచబ్యాంకు పరిశీలనలో వుంది.

## గుజరాత్ రిఫైనరీలో మూడవ బాయిలరు

బరోడా, ఫిబ్రవరి 26

గుజరాత్ నూనె శుద్ధి కర్మాగార విద్యుత్ కేంద్రానికి చెందిన మూడవ బాయిలరుకు గుజరాత్ పారిశ్రామిక మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

దీనితో ఆ కర్మాగార నిర్మాణంలో భారీ పద్దం పూర్తిఅయినట్లు కాగలదు.

## రాజస్థాన్ మంత్రి వర్గంలో మార్పులు సంభవం?

జైపూర్, ఫిబ్రవరి 28

రాజస్థాన్ మంత్రుల మధ్య శాఖల పునర్విభజన జరిగే అవకాశం వున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.

కొంతమందిని అదనంగా డిప్యూటీ మంత్రులుగా చేర్చుకునే సూచన లున్నాయి. ఇప్పుడు మంత్రివర్గంలో స్థానాలులేని ప్రాంతాలవారికి అదనంగా మంత్రివర్గంలో స్థానాలు లభించుతాయి.

కొంతమంది మంత్రులు తమ వ్యతిరేక గ్రూపుకు చెందినవారిపై వగ సాధించే వైఖరిని అవలంబించుతున్న కారణంగా, కొన్ని హద్దులు జరగాలని చాలా మంది శాసనసభ్యులు ముఖ్యమంత్రిని కోరారు.

## రక్షణ వ్యయానికి హెచ్చు మొత్తాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

తాష్కెంటు ఒప్పందం కుదిరినప్పటికీ భారతదేశరక్షణ వ్యయంలో కోతపుండదని స్పష్టంగా తెలియవచ్చింది.

రానున్న బడ్జెటులో రక్షణకు గానుడు 80 కోట్లవరకు అదనంగా కేటాయించవచ్చునని కూడా విశ్వసించబడుతున్నది.

గత సంవత్సరం బడ్జెటులో రు. 878 కోట్లను రక్షణకు గాను కేటాయించడం జరిగింది. ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక సంవత్సరంలో రక్షణకు గావించిన వ్యయం కేటాయింపును దాటి దాదాపు రు. 40-50 కోట్లకు పెరిగిందని విశ్వసించబడుతున్నది. వాస్తవంగా దాని ఎక్కువగా ఐదు పెట్టబడింది. భారత-పాకిస్తాన్ సంఘర్షణకాలంలో భారతసైనిక సరకులకొనుగోలుపైపెట్టిన రాజ్యాలు నిషేధాలు విధింపబడలేదు. యుద్ధంలో గొప్పగా నష్టపోయిన సంపత్తిని తిరిగిపూర్చుకోవడానికి యీ బడ్జెటులో కేటాయింపులు జరగవచ్చునని విశ్వసించ బడుతుంది.

(ఐ. పి. ఎ.)

## దేశరక్షణ చట్టం రద్దు చెయ్యాలి

### శ్రీ యస్. పి. వర్మ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

దేశరక్షణ చట్టాన్ని దుర్వినియోగ పరచడం కారణంగా అత్యవసర పరిస్థితిని రద్దు చేయాలనే డిమాండు ఉధృతమైనదని ఇండియా డాట్ ఆసోసియేషన్ ప్రధానకార్యదర్శి శ్రీ యస్.పి. వర్మ నేడిక్కడ చెప్పారు.

చైనా దెబ్బరింపునకు మూడు సంవత్సరాంక్రితం ఎంత ప్రాధాన్యం యిచ్చారో, నేడుహడా అంత ప్రాధాన్యం యిస్తున్నారని ఆయన తన ప్రకటనలో విమర్శించారు.

1962 నవంబరు 8 న రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తరువును ఉపసంహరించుకోడం ప్రభుత్వం జరుపుతున్న అధికార దుర్వినియోగాన్ని కొంతవరకు తగ్గించగలదని ఆయన అన్నాడు.

దేశ రక్షణ చట్టాన్ని, అత్యవసర పరిస్థితులను రద్దుపరచాలని యస్. యస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ రామసేవక్ యాదవ్ నే డొక ప్రకటనలో కోరాడు.

## సైగాన్ సమీపంలో సంకుల సమరం

సైగాన్, ఫిబ్రవరి 28

సైగాన్‌కు శూన్యదిశగా 70 మైళ్ళ దూరంలో వియత్కాంగ్ గెరిల్లాలకు దక్షిణ వియత్నాం సైన్యాలకు మధ్య జరిగిన పెద్ద పోరాటంలో ప్రభుత్వ సైన్యాలకు ఎక్కువ నష్టాలుసంభవించాయని సైనికవర్గాల ద్వారా తెలియ వచ్చింది.

వియత్కాంగ్ గెరిల్లాలు దక్షిణ వియత్నాంకు చెందిన పెద్ద సైనిక స్థావరంపై దాడి జరిపిన అనంతరం యీ పోరాటం జరిగిందని, గెరిల్లాలు రెండు బెటాలియన్లకు సైగ్గా వుండవచ్చునని తెలియవచ్చింది.

దక్షిణ వియత్నాంకు చెందిన 150 మంది మరణించి వుండవచ్చునని, లేక గెరిల్లాల చేతనిక్కి వుండవచ్చునని తెలుస్తున్నది. వీరికి సహాయంగా కొంత సైన్యాన్ని దక్షిణవియత్నాం ప్రభుత్వం హుటాహుటీగా పంపిందని తెలుస్తున్నది.

వీర

# అత్యవసరస్థితి వెంటనే రద్దుకావాలి

## పార్లమెంటరీ ప్రజాతంత్ర వ్యవస్థ భవిష్యత్తు దానిపైననే ఆధారపడివుందని వివరణ

మన రిపబ్లిక్ ఏర్పడి, మన రాజ్యాంగం రూపొందిన పదహారు ఏళ్లు అయింది. అందులో గత మూడుంపావు సంవత్సరాలు అత్యవసరస్థితి అవిచ్ఛిన్నంగావుంది. రాజ్యాంగ చట్టంలో ఇవ్వబడిన పౌరసత్వాలూ, రాష్ట్రీ స్వయం పరిపాలనాధికారమూ హరింపబడినాయి.

రక్తం రుచిమూచిన కాంగ్రెసు నాయకులు అత్యవసర స్థితిని రద్దుపరచే సూచనలు లేవని ఇటీవలి వార్తలు తెలుపుతున్నాయి. నిరంకుశాధికారాలు కొనసాగించడానికే వారు దృఢసంకల్పంతో వున్నారు.

అత్యవసర స్థితి చరిత్రను ఓమారు గుర్తు చేసుకోవడం అవసరం. 1950-60 ల మధ్య భారత పాకిస్తానుల నడుమ అనేక ఘర్షణలు జరిగేయి. అందులో కొన్ని తీవ్రమైనవే కూడా. కాని అవేవీ అత్యవసరస్థితిని కల్పించలేదు. 1959 లోనూ, తర్వాతనూ, చైనాతోనూ ఘర్షణలు కలిగేయి. కాని అపుడూ అత్యవసర స్థితిలేదు.

1962 లో చైనా సేనలు పెద్దగా దాడి ప్రారంభించి, మాక్ మోహన్ రేఖ ని వాటినాకనే రాజ్యాంగ చట్టంలో చెప్పిన అసాధారణ, ప్రత్యేకాధికారాలను స్వీకరించి అత్యవసర పరిస్థితి ప్రకటించారు. బయటినుంచి వచ్చిన ప్రమాద వలితంగా ఏర్పడిన "తీవ్ర అత్యవసరస్థితి" ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

అయితే తరువాత నవంబరు 21 వ తేదీన యుద్ధం ఆగింది. కాల్పుల విరమణ జరిగింది. చైనా సేనలు ఉపసంహరించుకొన్నాయి. తరవాత కొంచెం ప్రతికూల నలు. పరిస్థితులు చక్కబడసాగేయి, 1963 నడిమికి పూర్తిగా మారినాయి.

యుద్ధకాలీనమూ, సైనిక పరికరాలనూ చైనీయులు తిరిగి ఇచ్చివేసిన సంగతీ,అత్యవసర స్థితిదృష్ట్యా ప్రభుత్వం అదివరకిచ్చిన అదేశాలనూ,ఆజ్ఞలనూ రద్దువరచుకోవడమూ ఇక్కడ గుర్తు చేయవలసివుంది. 1962 లో దేశంలో జరగవలసిన ఉపఎన్నికలు నిలిపివేయబడినాయి. దానికందరూ సమ్మతించారు. పరిస్థితులు చక్కబడడంలో మరల వానిని జరిపారు.

ప్రతికూలతలెదో, ప్రజాతంత్రోద్యమం యెడా ప్రభుత్వ దృక్పథంలో తప్పు మిగతా జీవిత రంగాలన్నీ మామూలుస్థితికి వచ్చేశాయి. అయినా అత్యవసర పరిస్థితి కొనసాగింపబడింది. భయసంక్రాంత పరిశమయిన. రక్షణ చట్టమూ కొనసాగింపబడింది.

ప్రజల్ని పీడించేటందుకు ప్రభుత్వం తన చేతులలో నిరవధిక మయిన నిరంకుశాధికారాలను పట్టుకొన్నట్టుంది, వానిని వదలదలచుకోవడం లేదని అందరికీ అర్థమయింది. రెండవ ప్రపంచ యుద్ధసంతరం దేశ రక్షణ చట్టాలూ, నిబంధనలూ రద్దయిపోయినప్పుడు చేయిజారిపోయిన స్వర్గం 1962 లో మళ్ళీ కొరికినట్లే అనిపించింది.

మరొకటి ఒకరాజ్యాంగచట్టాన్ని తయారు చేయడం, దానిని పాటిస్తామని కాంగ్రెసు పాలకులు ప్రతిజ్ఞ తీసుకోవడంతో వారికి చట్టబద్ధ ప్రజాతంత్ర విధానాల మీద గురి కుదిరిపోయిందనుకోరాదు. రాజ్యాంగ చట్టమూ, దాని మూల సూత్రాలూ యావత్తూ కాంగ్రెస్ దుష్పరిపాలనను సమర్థించేవి మాత్రమే. వారి దృష్టిలో, ప్రజావ్యతిరేక, ప్రజాతంత్ర వ్యతిరేక విధానాలను రక్షణ చట్టపు దుడ్డుకర్రతో సాగించడమే వారి ఉద్దేశం.

దేశంలో అత్యవసరచట్టం ప్రకటించి, కొన్ని ప్రాథమికహక్కుల్ని నిర్మూలిస్తే తప్ప ఆ దుడ్డుకర్రను వుపయోగించలేదు. పైగా అధికారులు నిరంకుశత్వానికీ, బ్లాక్ మెయిల్‌కూ, లంచగొండితనం, అసమర్థత మొదలయిన వానిని కమ్ముకొనేటందుకూ అత్యవసర స్థితి ఒక ముసుగుగా తయారయింది.

ఉన్నత స్థానాలలోవున్న మరుగుజ్జులు తమ విధానాలు, వ్యవహారాలూతో బయటపడిపోయి ప్రజాతంత్రోద్యమం రాక్షసిలా వెంటాడిన కొద్దీ కాంగ్రెసు మంత్రివర్గాలకు దేశరక్షణ నిబంధనలమీదా, అత్యవసర చట్టం మీదా అభిమానం పెచ్చుపెరిగిపోతుంది. హోం మంత్రి నందాకు దేశ రక్షణ నిబంధనల మీదగల విశ్వాసమపారం. దానిని వుపయోగించడంలో అయనకు అమితానందం.

### "చట్టబద్ధ నియంతృత్వం"

కాంగ్రెసు ప్రభుత్వం ఎంత ఎక్కువ అప్రతిష్ఠ పాలయితే, అంత ఎక్కువగా బూర్జువా పార్లమెంటరీ ప్రజాతంత్ర సాధారణ సూత్రాలకికూడా తిలాంజలిఇచ్చేస్తుంది.

అధికార గుర్తుకు అంటి పెట్టుకొని తన దుష్పరిపాలనను రాజ్యాంగ చట్టంలోని సాధారణ నిబంధనల క్రింద సాగించడం అసాధ్యమనివించినకొద్దీ, విశృత, అసాధారణాధికారాలు వెతుక్కుంటూంది. మాజీ అటార్నీ జనరల్ శ్రీ ఎం. సి. సెతల్వాడ్ చెప్పినట్లు "చట్టబద్ధ నియంతృత్వాన్ని" సాగిస్తూంది.

తమరు చేసిన మన కార్యాలు చూసుకొని మన కాంగ్రెసు పాలకులు ఆత్మ సంతృప్తి పొందవచ్చు. ఇక్కడికి రెండు వందల సంవత్సరాల నుంచి ప్రపంచానికి పార్లమెంటరీ ప్రజాతంత్రం గురించి తెలుసు. నేటి మన కాంగ్రెసు పాలకులు దీనికి మాటికీ బ్రిటిష్ వారిని వుపహరిస్తూంటారుకూడా.

అయితే ఈ 200 ఏళ్ళలోనూ ప్రపంచంలో పార్లమెంటరీ ప్రజాతంత్రం ఏదీ ఇంత సుదీర్ఘ కాలం, శాంతి కాలపరిస్థితులలో. అత్యవసరస్థితిని కొనసాగించి వుండలేదు.

ఇప్పటికి నలభయి నెలలుగా అత్యవసర స్థితి సాగిస్తున్నారు. ఇంతకాలంలో నిజంగా యుద్ధం జరిగినది మూడు నెలలే. 1962 లో జరిగిన భారత-చైనా యుద్ధాన్నీ, 65 లో జరిగిన భారత-పాకిస్తాన్ యుద్ధాన్నీ రెంటినీ కలిపినా-అంతే.

ఈ సందర్భంలో మరొకటి గమనించాలి. పట్టి సరిహద్దు ఘటనలూ, సరిహద్దుఘర్షణలూ చూపించి అత్యవసర పరిస్థితులను ప్రకటించిన మరో పార్లమెంటరీ ప్రజాతంత్రాన్ని మనం ఎక్కడా చూడబోము. అల్లాంటి ఘర్షణలూ, యుద్ధాలూ జరిగిన సంఘటనలు ప్రపంచంలో అనేకంవున్నాయి.

దేశరక్షణ చట్టాన్ని ఈ విధంగా కొనసాగించటం వలన ప్రజాతంత్ర వ్యవస్థని గౌరవించే దేశాలలోనూ, ప్రజలతోనూ భారత దేశం ప్రతిష్ఠను కోల్పోతుందన్న సంగతి కాంగ్రెసుప్రభుత్వ నాయకులకు ఏమాత్రం కళ్ళు చెవులూ వున్నా బోధపడివుండేది. మన కాంగ్రెసు ప్రభుత్వం మన రాజ్యాంగ చట్టాన్ని, మన రాజకీయవ్యవస్థనూ గబ్బు పట్టించింది.

భారతదేశ పరిస్థితులనుచూసి ప్రపంచంలోని అభివృద్ధి కాముకులు ఆశ్చర్యపడ్డారంటే వింత ఏముంది? భారత ప్రజాతంత్ర శక్తులమీద దేశరక్షణ నిబంధనల నుపయోగించినందుకూ, అత్యవసర చట్టాన్ని కొనసాగిస్తున్నందుకూ సోవియెట్లు దేశాలలోనే కాదు. బ్రిటన్, ఫ్రాన్సు, ఇటలీవంటి పెట్టుబడిదారీ దేశాలలోని పత్రికలుకూడా విమర్శించాయి. బ్రిటన్‌లోని కన్సర్వేటివ్ పత్రికలుకూడా, దేశరక్షణ నిబంధనలనూ, అత్యవసర స్థితిచట్టాన్నీ సమర్థించలేకపోయాయి.

ఒక రాష్ట్రముఖ్యమంత్రి (ఆయనపేరునే చెప్పదలచుకోలేదు. ఆయన ప్పుడు అధికారంలో లేడు కూడా) 1963 లో నాతో మాట్లాడుతూదేశంలో కమ్యూనిస్టులుకొందర్ని అరెస్టుచేస్తే, మరికొన్ని బాంబర్లు దొరికే టట్లయితే పర్వాలేదు అన్నారు. ఎవరో కొద్ది మంది కమ్యూనిస్టుల స్వాతంత్ర్యం తన్న దేశరక్షణ ముఖ్యంకదా.

అత్యవసరస్థితి గురించీ, దేశరక్షణ నిబంధనలను గురించీ పార్లమెంటులోచర్చలు జరిగినప్పుడు అత్యవసర వసుపులసరవరాలు సక్రమంగా జరగేటట్లు చేయడానికి, దేశ ఆర్థిక వ్యవస్థను సక్రమస్థితిలో వుంచడానికీ ఉత్పత్తిని పెంచడానికీ. దొంగనిలవలూ, అతిలాభాశను నిరోధించడానికీ, సంఘ వ్యతిరేక శక్తులను నొక్కివుంచడానికి ప్రభుత్వానికి అత్యవసర చట్టాధికారాలు వుండాలన్న వాదనలను హోంమంత్రి బాగా వుపయోగించుకొన్నారు.

### అన్నిరంగాలలో వైఫల్యం

అత్యవసరపరిస్థితిని అంతగా కాగలించుకొంటున్న కాంగ్రెసు పాలకులు ఇప్పుడేమంటారు? అత్యవసరస్థితి దేశరక్షణ నిబంధనలూవున్నా ఈ విషయాలన్నింటా వారు విఫలంకాలేదూ? 1962 నుంచీ దొంగ నిలవలు, అతిలాభాశ మొదలయినవి విపరీతంగా పెరిగిపోలేదూ? గుత్త వ్యాపారస్తులూ మొదలయిన సమాజ వ్యతిరేకశక్తులు వెనకటికంటె బలంగా పెరగలేదూ? ఈ అత్యవసర పాలన కాలంలోనే ఆర్థిక పరిస్థితి, దేశానికి కావలసిన అత్యవసర పరిస్థితుల సప్లయీ బాగా క్షీణించలేదూ?

యుద్ధకాలంలో దానిని సుసమర్థంగా నిర్వహించేటందుకు కొన్ని ప్రత్యేకాధికారాలు అవసరం అవుతాయి. కాని మిలిటరీ పరిపాలన సాగే దేశాలలోనూ, ఏదోరూపంలో నిరంకుశ పరిపాలన సాగేదేశాలలోనూ తప్ప ఈ మాదిరి అత్యవసరస్థితి ప్రకటన క్రింద పాలన జరగదు.

ప్రస్తుతం యుద్ధమేం లేదు. మన సైన్యాన్ని కదిలిస్తున్నదిలేదు. పెద్ద యుద్ధం ఏదో వస్తుందన్నట్లు మోహరింపరాదూ లేదు. ఒక్క ప్రాథమిక హక్కుల విషయంలో తప్ప ఇక అన్ని ప్రధాన విషయాలలోనూ మన ప్రభుత్వం కాంతికాల ప్రాతివదికలమీదనే సాగుతూంది.

ఇంత అయితే యుద్ధం వెదురు ఒకటుంది. కాని, ఆప్రమాదం ఎంతచిన్నదైనా, రాజ్యాంగపు హక్కుల్ని రద్దుచేయడమూ, అత్యవసరస్థితి కొనసాగింపూ జరగవలసిందే నంటారా?

పైగా ప్రస్తుతం తాష్కెంట్ ప్రకటన కూడా వచ్చింది. అత్యవసర పరిస్థితి కొనసాగించాలనే మన స్థితికి. తాష్కెంట్ మదర్స్థితికి పొత్తు కుదరదని తెలియడం మేలు.

### ఎందుకీ అత్యవసర పరిస్థితి

దేశ రక్షణ శక్తిని దృఢపరచాలనీ, సైన్య బలగాలను మంచి స్థితిలో వుంచాలనీ అందరూ వాంఛిస్తారు. ఎవ్వరూ కాదనరు. కాని, దానికి దేశ రక్షణ నిబంధనలూ, అత్యవసర స్థితీ కావాలా? ప్రాథమిక హక్కులనూ, రాజ్యాంగ చట్టంలోని ఇతర కీలక హక్కులనూ రద్దుపరచనిదే దేశరక్షణ సాధ్యం కానంత బలహీనంగా మన రక్షణ వ్యవస్థ వున్నదా?

సోవియట్ యూనియన్ నుంచి మిగ్ విమాన తయారీశాలని కొనాలన్నా, ఇతర రక్షణ పరిశ్రమల్ని నిర్మించాలన్నా అత్యవసర స్థితి వుండవలసిందేనని శ్రీ జి. ఎల్.

(మిగతా 4 వ పేజీలో)

# ఆర్. టి. సి. డ్రైవర్ల, కండక్టర్ల విశ్రాంతి గదుల తగ్గింపు

## జగ్గయ్యపేటబస్సుస్టాండులో మార్పులపై అసంతృప్తి

భీమవరం, ఫిబ్రవరి 28

కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో ఆర్. టి. సి. డిపో బస్‌స్టాండ్‌వద్ద నాలుగు వెయిటింగ్ రూములున్నాయి. నాల్గు రూముల్లో ఇంతకు ముందు రెండు రూములను బందరు; భీమవరం. నర్సాపురం, కొవ్వూరు, గుంటూరు, హైద్రాబాద్ బస్‌లలో నైట్ డైవర్సుకి. కండెక్టర్సుకి. విశ్రాంతి తీసుకోడానికి ఇచ్చి యున్నారు. ఆ రెండు గదులలో 20 మంది సర్దుకొని కాలక్షేపంచేసేవారు. వాటిలో ఎనిమిది మందాలు మాత్రమే ఉన్నాయి.

ప్రస్తుతం ఆర్. టి. సి. డ్రైవర్సు కి. కండక్టర్సుకి ఇచ్చిన గదులను భారీచేయించి ఆర్. టి. సి. అధికారి డి. సి. కి. ఎ. ఎం. ఎస్. టి. ఆఫీసులు పెట్టుకొనే నిమిత్తం ఇచ్చారు. దీనివల్ల 20 మంది ఆర్. టి. సి. డ్రైవర్లకి, కండక్టర్లకు పగలు విశ్రాంతి తీసుకోడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా డ్రైవర్లు పగలు నిద్రలేకపోతే రాత్రి ఎక్స్‌ప్రెస్ బస్సు. యాక్సిడెంట్సు కలిగే ప్రమాద పరిస్థితి దీని వల్లఏర్పడింది.వీరిని బస్‌స్టాండులోని షెడ్‌లో నిద్రపొమ్మంటున్నారని, అప్పట ఎండ విపరీతంగా యుండుటవల్లనూ, పైన రేకుకారి, లోపల ప్రయాణీకులగోల, అల్లరివల్ల సరిగా నిద్రపట్టక డ్రైవర్సు బాలా ఇబ్బంది పడుచున్నారు. (వి. వి.)

# బాడ్మింటన్ పోటీలు

రాజమండ్రి, ఫిబ్రవరి 26

రాజమండ్రి మునిసిపల్ మ్యూజియం గ్రౌండ్సులో 21 వ తేదీన సప్తమ శేషారావు మెమోరియల్ ఆలిండియా బాల్ బాడ్మింటన్ టూర్నమెంటుకు ప్రారంభోత్సవం చేస్తూ మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ కార్యదర్శి శ్రీ ఎస్. నరసింహారావు అన్నారు. పోటీలను నిర్వహిస్తున్నా భారత మోటార్స్ క్లబ్ కార్యదర్శి శ్రీ పి. మృత్యుంజయుడు స్వాగతం చెప్పారు.

మునిసిపల్ ఇంజనీర్ శ్రీ వహీద్ అహమ్మద్ జండా ప్రతిష్ఠాపన చేశారు.

కార్యదర్శి శ్రీ టి. వెంకటనారాయణ వందన సమర్పణ చేశారు. (వి. వి.)

# సత్తెనపల్లి హైస్కూలు వార్షికోత్సవం

సత్తెనపల్లి, ఫిబ్రవరి 22

గుంటూరుజిల్లా సత్తెనపల్లి శ్రీ శరభయ్య గుప్త హైందవోన్నత పాఠశాల ముప్పదిబదవ వార్షికోత్సవ సారస్వతసభ మొన్న జరిగింది. గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి, కె. యమ్. సుగుణ ఈ సభను ప్రారంభించారు. ఉదయం స్థానిక తహసీలుదారు శ్రీ యన్. జానకి రామయ్యగారు జాతీయ పతాకాన్ని ఎగరవేయడంతో కార్యక్రమం ప్రారంభమైనది. సాయంత్రం జరిగిన సభకు ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డి. యం. పి. గారు అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ మద్దిఆదినారాయణగారు పాఠశాల నివేదికను చదివారు. ఇన్‌కమ్‌టాక్సు అసిస్టెంటుకమిషనరు శ్రీ ఎ. సత్యనారాయణగారు విద్యార్థుల విజ్ఞానవివృద్ధికి తరచుగా వక్తృత్వ పోటీలు, స్పెషల్ క్లాసులు తరచుగా అవసరమన్నారు.

ఆటలు, పాటలు, వరుగుట మున్నగు విషయాలలో గెలుపొందినఉపాధ్యాయు, విద్యార్థినీ,విద్యార్థులకు శ్రీమతి కాసు శేషమ్మగారు బహుమతులు పంచిపెట్టారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థుల వినోద ప్రదర్శనలు జరిగాయి. ప్రధానోపాధ్యాయుని వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

ఇదే సందర్భంగా పాఠశాల విద్యార్థి సంరక్షకుల ద్వితీయ వార్షిక సభ జరిగింది. దీనికి కాళ్లూరి సమితి అధ్యక్షులు శ్రీ నెల్లబడిది వెంకట్రావుగారు సమావేశానికి అధ్యక్షత వహించారు. జూడీషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ యం. శ్రీధరరావుగారు ఏర్పాటు పురోభివృద్ధి గురించి తల్లిదండ్రుల సెమినార్ ఏర్పాటు బాగుంటుందని సూచించారు. ఇంకా శ్రీమతి వెలుగూరి కామలాదేవి కుమారి ఎన్. ఆర్. సి. యోగేశ్వరి, శ్రీ కొప్పరావూరి రాములుగార్లు మాట్లాడారు.

ఏన్ని రాయబారాలు వెళ్లినా తమ సమస్యలు పరిష్కరించనందున వి. డి. ఓ. వైఖరికి నిరసన తెలియజేసూ సమితి ఉపాధ్యక్షులు శ్రీ అందె ఏన్నయ్యగారికి పశ్చిమ గోదావరిజిల్లా మొగల్తూరు బ్లాకు ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యవర్గం మెమొరాండం సమర్పించింది. మార్చి 15 లోగా సమస్యలు పరిష్కరించుటకు ఏర్పాట్లు చేయకపోతే ఆయన వాగ్దానం చేసియున్నారు.

# సంపద కేంద్రీకరణకు తోడ్పడ్డ మన పంచవర్ష ప్రణాళికలు

**1966** ఏప్రిల్ 1 లో నాల్గవ ప్రణాళిక అమలుకు రావలసి వుంది. నాల్గవ ప్లాను ప్రాథమిక 1963 లోనే రచన ప్రారంభింపబడింది. సంగ్రహ రూపంలో నేషనల్ డెవలప్ మెంట్ కౌన్సిల్ 1964 అక్టోబర్ 27, 28 తేదీలలో జరిగిన సమావేశంలో ఆంగీకరించి ప్రకటింపడం జరిగింది.

1 వ ప్లాను, రెండవ ప్లాను, మూడవ ప్లానులు కలసిన మొత్తంగావుండవలెనని రు. 22600 కోట్లు ఉండవలెనని అంటూ 21,500 కోట్ల రూపాయలుకూడా ఆలోచించవచ్చునన్నారు.

26000కోట్లు, 21,000కోట్లు 19600-కోట్లు నాల్గవ ప్లానుకు అతివాద ప్రతివాదాలు చెలరేగాయి. చివరకు 21,500 లు అంగీకరిస్తూ ఆర్థిక వనరులు అదనంగా తెస్తే 22600 లను అంగీకరించ వచ్చునని రాజీగా తేల్చారు.

వివిధరాష్ట్రాలు తమతమఅవసరాలను నిర్ణయించక ప్రణాళికలు చేయసాగాయి.అందులో మన రాష్ట్రంకూడా 700 కోట్లకు ఒక ప్రణాళిక వేసింది. అందులో నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులకు సంబంధించిన 75 కోట్లు కేంద్రంసహాయంతో వుంది. అంటే మొత్తంగా 775 కోట్లకు నాల్గవ ప్రణాళిక తయారు చేశారు.

### అత్యవసర స్థితి దొంగ వ్యాపారానికడ్డు రాలేదు

అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాలలోనూ అంతకుముందు మూడు ప్లానులకు సాగినవిధంగా ఆలోచనలు సాగకుండామందగమనం సాగించారు. అందుకుకారణంఅత్యయికస్థితి అని అన్నారు. ప్లానులలో సామాన్య ప్రజల జీవితంలో ఈ అత్యయిక పరిస్థితి వారికెవరికి పట్టలేదు. రాబడి పన్ను 210 కోట్లు బకాయి వుందని ఈ జనవరిలో కేంద్రప్రభుత్వం ప్రకటించింది. పన్ను మినహాయింపులు యిస్తామన్న దాచిన ధనం, బంగారం లెక్కలు మెచరు బయట పెట్టినపాపానపోలేదు. కాని ప్రణాళిక అంచనాలలో ఈ అత్యయిక స్థితి అష్టం రాశ తప్పలేదు. వ్యాపారస్తులు నాల్గవ ప్రణాళిక ఆలోచన నాటినుండే ఇంత మొత్తాలెందుకు లెమ్మని శ్యాసారధ్యం ప్రారంభించారు. మొత్తాన వారి ప్రభావంగాని. అత్యయిక పరిస్థితిప్రభావంగాని నాల్గవప్లాను ఆలోచనలో సత్ఫల సాగింది.

1965 సెప్టెంబరు 5, 6 తేదీలలో నాల్గవ ప్రణాళిక చర్చలకు జాతీయాభివృద్ధి కౌన్సిల్ సమావేశం అయింది. అదే తేదీ పాకిస్తాన్ ఇండియాపై దాడి సాగింది. 21,100 కోట్లకు అంచనా మూకుమ్మడిగా అంగీకరించి, దేశరక్షణ దృష్ట్యా అవసరమైన మార్పులు చేయటకు అధ్యక్షులైన ప్రధానమంత్రికి అధికారమిస్తూ. అప్పటికి తయారుచేసిన అంచనాలు ప్రకటించారు. దేశం పాకిస్తాన్ దాడి నెదుర్కొనే సందర్భంలో నిమగ్నమైపోయింది. పాకిస్తాన్ దాడి సెప్టెంబరులో ప్రారంభం అయి 23 వ తేదీ యుద్ధవిరమణ ప్రకటన చేయబడింది. చివరకు జనవరి 10 వ తేదీ తాష్కెంట్ ప్రకటనతో ఇండియా పాకిస్తాన్‌ల యుద్ధం ముగిసింది. దురదృష్టవశాత్తు ఆ తెల్లవారుజామున శ్రీ ప్రధాని లాల్‌బహదూర్ హఠాన్మరణానికి గురియైనారు.

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధాన మంత్రి అయ్యారు.

ప్లానింగు కమిషన్ ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా నూతన మంత్రివర్గంలో ప్లానింగు మంత్రిగా వచ్చారు. వారు జనవరి 28 రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో వ్యాసం వ్రాస్తూ "ఇక్కడనుండి ఎక్కడికి మనం

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య

అన్నట్టుంది. ప్లానింగు గురించి యోచన చేసినా, దానివివరాలు యోచించినా"అన్నారు.

### ఎక్కడికి, ఏ వైపు మన ప్రయాణం

ఆ యోచనలోనే ప్రభుత్వ ద్రవ్య విధానానికి మూల కీలకం బ్యాంకులు అయినందున వాటిని కొంత అదుపులో వుంచడం అవసరం అని సాగర్ విశ్వవిద్యాలయ స్వాగతోపన్యాసంలో చెప్పాడు. అనే అభిప్రాయాలు జయపూర్ కాంగ్రెస్‌లో తాను వంపిన వివరాలలో కూడా ఉదహరించాడు. ఈమాత్రపు ఆరోపణకే అగ్రహులై అటు గుత్త పత్రికల సంపాదకులు, రివలాన్ కరిందోడి పారిశ్రామికులు, అటు కాంగ్రెస్సు, ఇటు కేంద్ర ప్రభుత్వాన్ని అప్పుడే దుయ్యబట్టడం ప్రారంభించారు. దీనితో నిజంగా తేలిపోతున్నది ఎక్కడికి మన ప్రయాణం అని. పారిశ్రామికుల లాభాలుసాధించే ఆర్థిక వ్యవస్థవైపుకా, లేక దేశంలో బలహీనంకలిగిన ఉత్పత్తి అయిన సంపదధనందేశశ్రేయోభాగ్యానికి వుంచి, వారి జీవన సౌకర్యానికాఅనీ నిజంగా మనం అందరం శ్రీ అశోకమెహతా వద్ద జిజ్ఞాసలో ప్లానింగు - దాని ఫలితాలు వాటిని అమలు జరిపే మన ధ్యేయం ఎక్కడికో తేల్చుకోవలసిన రోజు వచ్చిందని తేలిపోతున్నది.

దేశరక్షణ ప్రయత్నాలలో బట్టు చేసిన మొత్తాలు ఇతర దేశాలనుండి వస్తవని ఆశించిన పెనుబలాలే అనుమానాలు యిందుకు కారణమయితే కావచ్చును. కాని అసలు ఈ పైమాటలు అనుకోడానికి కారణం ఒకటి రెండు ప్రణాళికల ఫలితాలు. పరిశీలించే సిన-మహాలనోబీస్ కమిటీవారు 1964 డిసెంబరు 10 న పార్లమెంటుకు అందించబడిన గుత్తపెట్టుబడులపై విచారణ సంఘ నివేదిక తేల్చిన సారాంశాలు ఈ అభిప్రాయకలుగుటలో ప్రధాన కారణమై వుండవలెనను వించుతుంది.

### విపరీతంగా పెరిగిన సంపద కేంద్రీకరణ

మహలనోబీస్ నివేదికలో గృహాల వల్ల కేంద్రీకరణ ఒకవిధంగా వున్నా, వ్యక్తిగత సంపద,అర్థే కంపెనీల వాటాల కేంద్రీకరణ దాలా వుందని ఆదాయం పంపకంలేకపోగా, సంపద పంపకంలో హెచ్చు తగ్గులు చాలా పెరిగిపోయినవనీ, అదీ విదేశాలలోలేనంతగా పెరిగిందని చెప్పారు. భూమి పంపకం చాలా హెచ్చు తగ్గులను పెంచిందన్నారు.

ప్రభుత్వ లెక్కలే చెప్పుచున్నవి. అంటే ఈ సంవత్సరంలో 20 శాతం పెరిగినవన్న మాట. రెండవ ప్రణాళిక నుండి 3 సంవత్సరాలలో 40 శాతం పెరిగితే మిగతా రెండు సంవత్సరాల్లో ఇంకా అదనంగా 20 శాతం పెరిగినవి. అసలు నిజమైన ధరలు అనడానికి వీలులేదు. ఇంతకన్నా అధికంగా పెరిగినవని జీవితానుభవంలో బోధపడుతున్నవి. గుత్త కంపెనీల నివేదికలో "దురదృష్టవశాత్తు ఈ సంకట సంవత్సరాల్లో ఆహార ధాన్యాల ఉత్పత్తి దేశంలో పెరిగిపోతున్న జనాభా అనువుగా లేనందున ఈ అవకాశాన్ని, దొంగనిల్వలువేసి స్వార్థానికి ఉపయోగించుకున్నందున ప్రభుత్వం ధాన్య పిదేశాలనుండి కొనవలసివచ్చిందని అందుకు అధికధనం విదేశీమారకం వినియోగించవలసి వచ్చిందని" వ్రాశారు. ఈ ధాన్యం పంపకంలో స్వార్థపరులు వీరవిహారంచేసి ధరలు ఆకాశానికంటేటట్లు చేస్తున్నారు.

గతడిసెంబరు 2వతేదీన క్యూబావిప్లవదినోత్సవంనాడు మాట్లాడుతూ, శ్రీ ఫైదెల్‌కాస్ట్రో "ఆహార ధరలు పెరగడంగా చూడరాదు అవసరం అనీ, అవి పెరిగితే అన్ని ధరలు పెరుగుతాయనీ వాటిని పెరగకుండా చేయకపోతే అసలు దేశ ఆర్థిక విధానమే అస్తవ్యస్తం అవుతుందనీ హెచ్చరిక దూరదృష్టి కలిగింది. ఈ ఆర్థిక గండరగోళం కూడా శ్రీ అశోకమెహతాను బాధించిందేమో.

పది టన్నులుగా నాల్గవ ప్రణాళిక. 25 సంవత్సరాల ప్లాను లో మధ్యంతస్థులో వుందని అందుచే కాస్త కఠినంగా వున్నాయే మార్గం అనుసరించాలో ఆలోచించవలెనని అన్నారు.

మన అనుభవాలు అందుకు ఆలోచించే మార్గాలు ఆఫ్రికా, ఆగ్నేయాసియా దేశాలతో సమస్యలను సామ్రాజ్యత్వం వుందని కూడా అన్నారు. ఈలాంటి సమస్య నెదుర్కొనేటందుకు దేశంలోని సమృద్ధిని అంతర్జాతీయ సహకారాన్ని పొందగల విధంగా పథకాలు చేయవలసివుంటుందన్నారు అధ్యయిక పరిస్థితి కూడా వుంది. అన్ని రాజకీయ సమస్యలు, ఆ స్థాయిలోనే సంప్రదింపులు చేయవలసి వచ్చింది. ఘోరగమిస్తున్న ప్రపంచం మన అభివృద్ధిని గురించి ఆలోచించడానికి అవకాశంలేదు. మనం స్వయం సమృద్ధికి ఆలోచించే టప్పుడు ఈ విషయం గూడా తెలుసుకొని వుండడం అవసరం అని కూడా అన్నారు.

వ్యవసాయ ఉత్పత్తులు పెంచుకోవలసి వుంది. కరువు కాలం అమెరికా నుండి వచ్చిన అదనపు గోధుమలవల్ల కొంతవరకు నివారింపబడినట్లే. అయితే వ్యవసాయోత్పత్తికి కావలసిన చీకనివారణ మందులు రసాయనిక ఎరువులు, సహజ ఎరువులు, ఇరిగేషన్ గిడ్డంగులు, విత్తనాలు దూరదృష్టితో ఆలోచించాలి. విదేశీ మారక సమస్య వుంది. శాంతి సమయాల్లోని ఆర్థిక విధానంవలెనాక యుద్ధ సమయంలో లాగా తీవ్రతరం చేయాలి. దిగుమతులు తగ్గించుకోవాలి. నిరాడంబరం సహజసిద్ధంగా గల మనదేశానికి యిదిఅంత కష్టంకాదు, ఎగుమతులు పెంచుదామనే ఆసక్తి పెంపొందించాలంటూ నాల్గవ ప్రణాళిక వివరాలన్నా 1966-67 సంవత్సర ప్లానింగు విషయం యోచన ప్రారంభించారు. అంటే దీనినిబట్టి తెలుచున్నది నాల్గవ పంచవర్ష ప్రణాళిక రూపం యింకా తేలలేదు.

1966 ఏప్రిల్ దగ్గర పడుతున్నందున నాల్గవ ప్రణాళిక పంచవర్ష ప్రణాళికగా అలోచించడం కాకుండా ప్రథమతః 1966-67 సంవత్సర ప్రణాళిక సంగతి మాత్రమే యోచన ప్రారంభించారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి డిసెంబర్ నెలలో జరిగిన శాసనసభా సమావేశంలో 1966-67 సంవత్సర ప్రణాళిక నాల్గవ ప్రణాళిక మొదటి సంవత్సరంగా వుంటుందా అంటే అది చెప్పలేం అన్నారు. బహే 3 వ ప్రణాళిక 6 వ సంవత్సరంగా వుంటుందా అంటే అదీ చెప్పలేమని అన్నారు. కాని 3వ ప్రణాళికలో మిగిలిపోయిన కార్యక్రమాలే ఎక్కువగా పూర్తి చేసుకోవలసి వస్తున్నదన్నారు.

### "ప్లాన్ హాలిడే"

ఈ ప్లాను హాలిడేగా' గమనించినా గమనించ వచ్చునన్నారు. ఇప్పుడు శ్రీ అశోక్ మెహతా చెపుతున్నది గూడా అదే పద్ధతిలో సాగుచున్నది, నాల్గవ ప్రణాళిక పూర్తి రూపం ఇవ్వలేదుగానీ 1966 - 67 సంవత్సరం సంగతి ఆలోచించ మంటున్నారు. క్రిందటి సంవత్సరం 1965-66 లో 2250 కోట్లు వ్యయం చేస్తే నాల్గవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో 1550 కోట్లు ఇవ్వగలమా అని ఆలోచిస్తున్నామన్నారు. దీనికి కోడు ఇతర రాష్ట్రాలు వారి స్వంత'వనరులనుండి 250 కోట్ల రూపాయలు సమకూర్చుకుంటే దాదాపు 1900 కోట్లకు అందుకోగలుగుతామ అన్నారు. రాష్ట్రాలు 100 కోట్ల వరకు తమ వనరులనుండి సమకూర్చుకుంటానికి అంగీకరించాయి.

1966-67 సంవత్సర బడ్జెట్టులో ఈప్లాను కూడ సమ్మిళితం చేయవలసి వుంటుంది.

(మిగతా 4 వ పేజీలో)

### అపార సంపదను అధికారాన్ని పొందిన గుత్తవర్గం

ఈ విధంగా అధికారాలు, సంపద కేంద్రీకృతమైంది అంటే అది సరైన నివేదిక కాదు అన్నారు. అందుపై చేసిన గుత్త వ్యాపార సంస్థల పరిశీలన సంఘం డిసెంబరు 11 న నివేదికను సమర్పించింది. అందులో తమ అభిప్రాయాలు ప్రకటనకన్నా, వివరాలు ఇవ్వటంలో కృత కృత్యులైనారనాలి. కోటిమించి పెట్టుబడి పెట్టిన కంపెనీలు 836 వున్నవన్నారు. ఇందులో 159 కోట్ల పెట్టుబడి గలవి కూడా వున్నవి. ఒక్కొక్క కంపెనీ క్రింద గ్రూపులుకంపెనీలు 151వరకూవున్నవి. ద

# రేడియో

## బుధవారం మార్చి 2

శక 1887 ★ ఫాల్గుణ 11

### విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-30 వందేమాతరం, సుప్రభాతం, ప్రసార విశేషాలు; 6-40 అం. వా; 6-45 భక్తిరంజని; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా; 7-15 లలిత సంగీతం; 7-30 వాద్య సంగీతం; 7-45 సారంగి; 8-00 అం. వా; 8-15 సంకీర్తనం; 8-30 లలిత పంచనాదన్; 9-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉ॥ పాఠశాలలకు. ఉర్దూ; 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమం: 1-00 మహిళాసమాజం; 1-30 అం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 హై. వి. రిలే; 2-01 కన్నడ శ్రోతలకు; 2-10 ఉ.వా; 2-20 తట్టా; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం; 5-50 వద్యపఠనం; 6-00 అం. వా; 6-05 ప్రాం. వా - ఉర్దూ (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా; 6-25 ప్రస్తుతాంశం; 6-30 వి. రిలే; 7-00 తె. వా; 7-15 దీక్ష; 7-25 ముఖ్యప్రకటనలు; 7-30 చిత్రకీమ; 7-45 కాంబర్గం, మన కర్తవ్యం-ప్రసంగం; 7-55 విరామ సంగీతం; 8-00 వి.రిలే; 8-30 సుగం సంగీతం; 8-50 ఈరోజు పార్లమెంటు; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఉ. వా; 9-30 ఆంగ్లం; 9-45 సారంగి; 10-00 ఉర్దూలో కార్యక్రమం; 10-30 అం. వా; 10-35 వాతావరణసూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

### హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-30 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-40 అం. వా; 6-45 భక్తిరంజని; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా; 7-15 లలిత సంగీతం; 7-30 వాద్య సంగీతం; 7-45 సారంగి; 8-00 అం. వా; 8-15 సంకీర్తనం; 8-30 లలిత పంచనాదన్; 9-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉ॥ పాఠశాలలకు. ఉర్దూ; 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమం: 1-00 మహిళాసమాజం; 1-30 అం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 హై. వి. రిలే; 2-01 కన్నడ శ్రోతలకు; 2-10 ఉ.వా; 2-20 తట్టా; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం; 5-50 వద్యపఠనం; 6-00 అం. వా; 6-05 ప్రాం. వా - ఉర్దూ (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా; 6-25 ప్రస్తుతాంశం; 6-30 వి. రిలే; 7-00 తె. వా; 7-15 దీక్ష; 7-25 ముఖ్యప్రకటనలు; 7-30 చిత్రకీమ; 7-45 కాంబర్గం, మన కర్తవ్యం-ప్రసంగం; 7-55 విరామ సంగీతం; 8-00 వి.రిలే; 8-30 సుగం సంగీతం; 8-50 ఈరోజు పార్లమెంటు; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఉ. వా; 9-30 ఆంగ్లం; 9-45 సారంగి; 10-00 ఉర్దూలో కార్యక్రమం; 10-30 అం. వా; 10-35 వాతావరణసూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

### హైద్రాబాద్ - (బి)

కడప

383.3 మీ. (900 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

---

69.42 మీ. (3955 కిలో సై.)

[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6-00 హై. ఎ. వలె; 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

6-00 హై.ఎ.వలె; 9-00 సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.)

[హైద్రాబాద్ మాత్రమే]

11-45 వమొలిన్; 12-05 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె; 2-00 వాతావరణ సూచన; 2-01 లలిత పంచనాదన్; 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె; 7-00 తె. వా; 7-15 హై. ఎ. వలె; 8-15 అంగ్లం; 9-30 హై.ఎ.వలె; 9-45 వమొలిన్; 10-30 హై. ఎ. వలె; 10-35 వాతావరణ సూచన - నేటి భావన - జన గణ మన - సమాప్తి.

### మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళ గానం; 7-00 తె. వా; (193.5 మీటర్లపై గూడ) 7-15 సంగీత మంజరి; 7-30 సంగీతామృతం; 8-00 అం. వా; 8-15 సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సై.)

మధ్యాహ్నం: 12-00 కార్మికుల కార్యక్రమం; 1-00 పాశ్చాత్య సంగీతం; 1-30 అం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

[5-30 నుండి 8-30 వరకు 60.98 మీ.గూడా]

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం.వా; 6-05 ప్రాంతీయభాషలు: (193.5 మీటర్లపై గూడా) 6-20 వాతావరణ సూచన; 6-40 వమొలిన్; 7-00 తె. వా; (193.5 మీటర్లపైగూడా) 7-15 చిత్రగానం; 7-30 గీతమాలిక; 8-00 ఆదర్శ శిబిరాలు - నాటిక; 8-30 వాద్య గోష్ఠి; 8-50 ఈ రోజు పార్లమెంటు; 8-55 ప్రస్తుతాంశం; 9-00అం. వా. 9-30 అంగ్లం; 9-45 వాద్య సంగీతం; 10-30 అం.వా; 10-35 వాతావరణసూచన, జన గణ మన - ప్రసార సమాప్తి.

# అత్యవసరస్థితి

( 3 వ పేజీ తరువాయి )

నందా, రాష్ట్ర ముఖ్యమంత్రులు వారించరను కుంటాను.

దేశరక్షణకు ప్రజాసహకారం యావత్తూ, యావత్తు రాజకీయ పార్టీలూ నడుం కట్టేయి. మన రక్షణలు బలపడి దుర్దైవం కావాలనేదే వారికోరిక యావత్తును. అత్యవసర స్థితి ప్రకటించి నిర్బంధించ వలసిన పనే ముంది?

గతంలోనూ ఇప్పుడూకూడ రక్షణ తయ్యారీలు చేసుకోవడంలో ప్రభుత్వమే విఫలమైంది.అవుకూంటికూడా. మూడేళ్ళు అత్యవసర స్థితిని కొనసాగించాకకూడా కవర్‌లో పరిస్థితులెట్లా వుంచారో చూశాం. ప్రజలకు దేశరక్షణ విషయంలో గల అనాసక్తిని వుపయోగించుకొని తమ రాజకీయ ప్రత్యర్థుల్ని, ప్రజాతంత్రోద్యమాలనూ హింసించబూనుకోవడం సరియైన పనికాదు. ఇది ఎందరో ఎన్నో మాట్లు అనుసరించిన ఎత్తుగడయే.

దేశ రక్షణ శక్తుల కర్తవ్య నిర్వహణలో అత్యవసర పరిస్థితి కోడ్పడాలనే భావన. కాని నేడు ఆ అస్థితిని అడ్డంపెట్టుకొని యదేచ్ఛా విహారం చేస్తున్నది పౌరాధికారులూ, మంత్రులూ, వున్నతోద్యోగులూ, కమీషనర్లూ, మేజస్ట్రేట్లూ, పోలీసులూను ప్రజల్ని అదిరించడానికీ, బెదిరించడానికీ వారి చేతులలో ఇదొక పెద్ద ఆయుధమయి పోయింది.

అత్యవసరస్థితి పేరుతో దేశరక్షణ చట్టాన్నువుపయోగించి కాంగ్రెసు ప్రభుత్వం తన రాజకీయ ప్రత్యర్థుల్ని విచారణైనా లేకుండా జైళ్ళలో పెట్టింది. ఈ క్షణంలో చేయమంటికి పైగా ఆ విధంగా జైలుగోడల మధ్య వున్నారు. వారిలో పార్లమెంటు సభ్యులున్నారు. శాసనసభ్యులున్నారు. వారి మీద ఒక కేసులేదు. విచారణలేదు.

దేశరక్షణచట్టంయొక్క దేశరక్షణ నిబంధనలయొక్క హక్కుల నువయోగించుకొని ఈ విధంగా డిటెయిను చేశారు. అవి చెల్లనేరవు. కాని అత్యవసరస్థితి వుండడంచేత దాని చుట్టరుతో అవిచెల్లుతున్నాయి. ఈఅత్యవసరస్థితి సుప్రీంకోర్టును కూడా వివశం చేస్తూంది.

దేశరక్షణ నిబంధనలు వుపయోగింపబడుతున్న తీరును సుప్రీంకోర్టు, హైకోర్టులు కూడ అనేకమార్లు ఖండించాయి. అత్యవసర స్థితి కొనసాగింపదాన్నీ, దేశరక్షణ నిబంధనలను దురుపయోగం చెయ్యడాన్ని గురించి పలుమార్లు ఆందోళన తెలిపాయి. ప్రజాతంత్రానికీ, చట్టబద్ధపాలనకీ గొప్పప్రమాదం కలిగిస్తున్న దానిలో విచారణ లేకుండా డిటెయిన్ చేయడం ఒకటి మాత్రమే.

ఏదో ప్రజాపుద్యమంలో పాల్గొన్నందుకో పట్టి అనుమానం మాత్రంతోనో దేశరక్షణ నిబంధనలక్రింద ఎన్నుకయితేనేం ఏభయివేల మందికిపైగా అరెస్టుచేసినట్లు చెప్పవచ్చును.

గత సంవత్సరం ఒక్క బీహారులోనే అసాధారణ సంఖ్యలో ఆయిదువేల మందికిపైగా దేశరక్షణ నిబంధనల క్రింద అరెస్టయ్యారు. ఆ విధంగా ఒక్కడు తప్ప మిగతా బీహార్ అసెంబ్లీలోని కమ్యూనిస్టు శాసనసభ్యులూ, సంయుక్త సోషలిస్టుపార్టీ శాసనసభ్యులు యావన్మందీ అరెస్టుచేయబడ్డారు.

### ఉద్యమాల అణచివేత

కార్మికోద్యమాలను, ప్రభుత్వోద్యోగులు మొదలయినవారి వుద్యమాలను, రైతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు మొదలగువారి వుద్యమాలనూ మాటమాటకూ దేశరక్షణ చట్టం క్రింద ఎదుర్కొన్నారు. నియమరహితమయిన ఈ చట్టం క్రింద నిర్బంధించబడే ప్రమాదానికి సిద్ధపడితేతప్ప ప్రభుత్వాన్ని వల్లెత్తుమాట కూడా అనడం సాధ్యంకాదు.

పరిశీలన జరపడంలో వివేకమైనప్పుడూ, శక్తులు ఏర్పడచేయలేనప్పుడూదిన్నచిన్న నేరాలకు కూడా ప్రభుత్వం దేశ రక్షణ నిబంధనలనువయోగిస్తూంది. ఆ విధంగా వానిని మామూలు చట్టానికి ప్రత్యామ్నాయం చేశారు.

దీనివలన పెద్దప్రమాదం ముంచుకు వచ్చినది. చట్టబద్ధ పరిపాలనకు, ఇంతవరకు ఒక్కకేసులో కూడ ప్రతిద్యమ కార్యకర్తలెవ్వరూ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో దేశరక్షణ కృషికి ఆటంకం కలిగించేటట్లు వ్యవహరించేడని ప్రభుత్వం నిరూపించలేకపోయింది.

విచారణ లేకుండా డిటెయిన్ చేయడానికి అజ్ఞలు జారీచేయడం పరిపాటి అయిపోయింది. అటువంటి ఆజ్ఞనేకం వాటిని హైకోర్టులూ, సుప్రీంకోర్టు త్రోసివుచ్చాయి. అయితే చట్టవిరుద్ధంగా అటువంటి ఆజ్ఞలను జారీచేసి, ప్రజల వ్యక్తి స్వాతంత్ర్యాన్ని హరించిన వారిమీద ఎట్టివర్యా తీసుకోలేదు.

స్థానిక కాంగ్రెసు నాయకుల్ని సంతోషపెట్టేటందుకే. ప్రత్యర్థిని రంగంలోంచి తప్పించి ఎన్నికలలో ఏ కాంగ్రెసు అభ్యర్థినో గెలిపించేటందుకోడిటెన్షను ఆజ్ఞలు జారీచేసిన పట్టాలు కూడా వున్నాయి. బీహారు రాష్ట్రంలోని భాగల్పూరు జిల్లాలో దేశరక్షణ నిబంధనం అదేశాలను పోర్టరీచేసి, వాని సహాయంతో అరెస్టులు జరిపారు.

సరే శేరశమరోవుదాహరణ. గత సంవత్సరం మధ్యంతర ఎన్నికలయాక, కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పడకుండా చేసేటందుకూ, శాసనసభను సమావేశ పరచకుండానే దానిని రద్దుపరచేటందుకు కారణం కనబరిచేటందుకూ దేశరక్షణ నిబంధనల క్రింద నూతనంగా శాసనసభకు ఎన్నుకోబడిన ఇరవయ్యొనిమిది మందిని అరెస్టు చేశారు. అవిధంగా ఒక మొత్తం రాష్ట్రం మీదా, చట్టరీత్యా రాష్ట్రానికి గల ప్రాథమిక హక్కుమీదా దెబ్బతీశారు. రాజ్యాంగానికి ప్రజాతంత్రానికీ జరిగిన ఈ ద్రోహాన్ని చేసినవి అత్యవసర స్థితి, దేశరక్షణనిబంధనలూ.రాష్ట్రాలలోకూడ కాంగ్రెసు ప్రభుత్వాలే వుండంచేత ఒక ముఖ్యమయిన విషయం బయటపడటంలేదు. మన రాజ్యాంగచట్టం 7 వ షెడ్యూలులో రాష్ట్రాల హక్కులలోనివిగా పేర్కొన్న అంశాలపై రాష్ట్రాలకుగల పూర్తి అధికారాన్ని ఈ అత్యవసర చట్టం హరిస్తూంది. కొన్ని రాష్ట్రాలయినా కాంగ్రెసేతర ప్రభుత్వాలక్రింద వుంటే దాని తీవ్ర మయిన రాజ్యాంగచట్ట సంక్షోభాలు వచ్చివుండేవి.

### సమాఖ్య సూత్రానికి తిలాంజలి

మన రాజ్యాంగ చట్టంలోవున్న సమాఖ్య సూత్రాన్ని అత్యవసరస్థితి, దేశరక్షణ నిబంధనలూ నిర్మూలిస్తున్నాయి. గాని, రాష్ట్రాలలో కూడ సోషలిస్టు కాంగ్రెసు ప్రభుత్వాలే వుండడంచేతవారి విషయం ఎత్తుకోరు. రాష్ట్రాలలోని కాంగ్రెసు ప్రభుత్వాలు తమ సంకుచిత ప్రయోజనాలకోసం రాజ్యాంగంలో రాష్ట్రాల కివ్వబడిన అధికారాలను చేరం పెట్టేశారు.

భద్రత దృష్ట్యా గాని, మరేవిధంగా గాని డిటెయిన్ చేయనక్కర్లేదని రాష్ట్ర ప్రభుత్వాలు భావించిన కొన్ని సందర్భాలలో కేంద్రం ఒత్తిడి చేసి, వారిచేత రాజకీయ ప్రత్యర్థుల్ని దేశరక్షణ నిబంధనల క్రింద డిటెయిన్ చేయించిన ఘటన లున్నాయి. కాంగ్రెసు ప్రభుత్వాల చేతులలో రాజ్యాంగ చట్టానికి భద్రత లేదనడాని కిదొక వుదాహరణ.

మనం ఇప్పుడు మరో ఏడాదిలో ఎన్నికలు జరుగుకొనవలసివుంది. తన అధికారగుత్తను కొనసాగించుకొనేటందుకై కాంగ్రెసు ఎన్నికల సన్నాహాలు చేసుకొంటూంది. వారు తమ దుష్పరిపాలనను కొనసాగిస్తారు. కాని, అత్యవసర స్థితి కారణంగా ప్రతిపక్షాలు చెయ్యి అడించలేకున్నాయి.

అత్యవసర చట్టమూ, దేశరక్షణ నిబంధనలూ దేశంలో భయ సంత్రాసాన్ని కలిగిస్తున్నాయి. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో ఎన్నికలు జరగకుండా అవి అటంకం కలిగిస్తాయి. రాజకీయంగా మౌనగింపబడినప్రజానీకానికి ఎన్నికలలో తన స్థానాన్ని బలపరచుకొనేటందుకే ప్రభుత్వం నేడు అత్యవసరచట్టాన్ని పట్టుకు ప్రాకులాడుతుంది. అది వుండగనే ఎన్నికలు జరిపిస్తాడు.

ఈ వ్యాసం ముగించేముందు సుప్రసిద్ధ న్యాయశాస్త్రవేత్త శ్రీ ఎం. సి. సెతల్వాద్ వాక్యాలను గుర్తుచేయడం సముచితంగా భావిస్తాను.

"దేశరక్షణ చట్టమూ, అత్యవసర పర్యయిగా దానిక్రింద రూపొందించినదేశరక్షణ నిబంధనలూ ఇంకా అవరణలోనే వున్నాయి. వానిలో కొన్ని నిబంధనలు రాజ్యాంగ చట్టంలోని 14,21,22 (4), (5), (7) ఆర్టికల్సుకు విరుద్ధం. సుప్రీంకోర్టు ఎనుబంధాలకు అంటీముట్టనట్లు అవి చెల్లరాదని చెప్పేరు. అయినా వాని నువయోగించి వందలకొద్దీ పౌరులను అరెస్టు చేస్తున్నారు. డిటెయిన్ చేస్తున్నారు. అవి చెల్లరాదని ఒప్పుకొన్నా, వాటినింకా మన ప్రజాతంత్ర రిపబ్లికు న్యాయశాస్త్ర గ్రంథంలో ఇంకా వుండనిచ్చారు. వుపయోగిస్తున్నారు.

అత్యవసరపరిస్థితిని దుండగీళ్ళు, సర్వసామాన్య ప్రభుత్వాధికార నిర్వహణ కోసం అత్యవసర స్థితిపేరుతో ప్రభుత్వ నిర్వాహకులు నిరంకుశములయిన విస్తృతాధికారాల నువయోగిస్తుండడం ఆందోళన కరమయిన విషయం.

నిజానికి, ప్రభుత్వ నిర్వాహకులు చైనా దురాక్రమణ నువయోగించుకొని చట్టబద్ధ నియంత్యత్వాన్ని తమ చేతిలోకి పెట్టుకొన్నారు. వరకటు నిలవలు పోయకుండా నిరోధించడం. సమ్మెలు రాకుండా నిరోధించడం వంటి సామాన్య విషయాలకు కూడా వారి నియం తృత్వాధికారాన్ని వుపయోగిస్తున్నారు.

### ఈ సవాలును ఎదుర్కోవాలి

అధికార దుర్మదాంధులయిన కాంగ్రెసు పాలకుల ఈ దుష్ట సవాలును మనం బలంతో ప్రజాతీవరంలోని ప్రజాతంత్రశక్తులందరి పోరాటంతో ఎదుర్కొనాలి. అర్థంలేని, అనవసరమయిన నిరాకర అత్యవసర స్థితి పరిపాలనక్రింద ప్రతరణానికి స్వాతంత్ర్యపోరాటం సమం అరిపివుండలేనిది వాళ్ళకర్థమయ్యే భాషలో చెప్పాలి.

ప్రజాభిప్రాయంలంతో అత్యవసరపరిస్థితిని ఎత్తేసేటట్లు, దేశరక్షణ చట్టాన్నీ, నిబంధనలనూ రద్దు పరచేటట్లు చేయాలి, ఇది ఒక్కపార్టీ సమస్య మాత్రమేకాదు.

ప్రజాతంత్రానికీ, పీఠనకు మధ్యనమస్య ఇది. అత్యవసరస్థితిని నిష్కారణంగా పొడిగించేటందుకూ, చట్టబద్ధ నియంత్యత్వాన్ని సాగించేటందుకూ కాంగ్రెసు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను భగ్నపరచాలి. భారతదేశంలోని పార్లమెంటరీ ప్రజాతంత్రం ఇప్పటికే విశీర్ణమయింది. దాని భవిష్యత్తును నిర్ణయింపగలదిదే.

---

## జీవిత భీమా ఏజంట్ల శిక్షణ తరగతులు ముగింపు

విశాఖపట్నం, ఫిబ్రవరి 25

మొన్న సాయంత్రం యిక్కడి డాల్ఫిన్ నగర్‌లోని జీవితభీమా దెవలపమెంటు ఆఫీసులో జీవిత భీమా ఏజంట్ల శిక్షణా తరగతులు ముగింపు జరిగింది. వీటిని ఇన్‌స్ట్రక్షన్ అసిస్టెంట్ బ్రాంచి మేనేజరు శ్రీ డి. సీతారామరాజుగారు గత 8 రోజులుగా నిర్వహించారు. వీటిలో శ్రీ వైద్యనాథన్‌గారు జనరల్ ఇన్సూరెన్సు మొదలగు అంశాలపై ఆసక్తిదాయకంగా తరగతులు నడిపారు.

అసిస్టెంటు డివిజనల్ మేనేజర్ శ్రీ టి. రామారావుగారు అధ్యక్షత వహించిన యీ సమావేశం సభలో డి. వి. తె. రైల్వే ప్రాపర్టీస్ డిప్యూటీ చీఫ్ అప్రైజర్స్ అధికారులు, పాల్గొనవలసి అయిన శ్రీ అక్కిశ్ అచ్యుత రామంగారు ప్రధాన అతిథిగా వుపన్యసించారు కలో, మిల్లులలో "ఆటోమేషన్" కారకమునూ 200 కోట్ల రూపాయలను ఖర్చు చేయకలసిన అవసరమేమిటని ప్రశ్నించారు. ఇప్పటివరకు ఏటా 300 కోట్ల గజాల బట్టను ఉత్పత్తి చేస్తున్నదని ప్రభుత్వంకూడా అంగీకరిస్తున్న చేనేత పరిశ్రమకు ఇకముందు అదికూడా దక్కేట్లు లేన్నారు. ఉదాహరణకు మిల్లులు 550 కోట్ల గజాలను, సుమారు 1,45000 పవర్ మగ్గాలు 400 కోట్ల గజాలను ఉత్పత్తిచేస్తుండగా, యిక చేనేత పరిశ్రమకు మిగిలేది కేవలము 150 కోట్ల గజాలే కదా అని నిరూపించి "ఇదేనా చేనేత పరిశ్రమపట్ల ప్రభుత్వానికిగల "అపార సానుభూతి"కి నిదర్శనమని అడిగారు,ఒకరిన్ని బీడీలంకురైనెన్సు లేకుండా వుంటే పట్టుకొనే మహాపరిష్కారమైన, విపులమైన అధికారపర్యాలకి కొన్ని వందల, వేలయానిల్లు విద్యుద్ధ కిపాలుకావైనెన్సు లేకుండావున్న ఈ దొంగమగ్గాలను పట్టుకొనే సామర్థ్యం లేదా అని నిగ్గదీశారు. కీన్నిబట్టి ఈ దొంగలవల్ల ప్రభుత్వానికి సానుభూతి వుండనుకోవాలా? లేదనుకోవాలా అని ప్రశ్నించారు.

### మాకోర్కెలు అత్యంత సమంజసాలు

సోషలిజం సోషలిజం అని జపించే ప్రభుత్వంపారిశ్రామికరయజమానుల"కుక్కిన పేనులాగ" వ్యవహరించడాన్ని ఖండించారు. ఈ సోషలిజం కలవారిని మరింత కలవారినిగా, లేనివారిని మరింత లేనివారినిగా తయారు చేస్తుందన్నారు. ఇది ఎటువంటి సోషలిజమో అర్థం కావడం లేదన్నారు. పారిశ్రామిక కార్మికులకే ప్రభుత్వోద్యోగులంతటి కాపు కరకరకాల కోర్కెలను (అవి న్యాయమైనవైనా) కోరినట్లు కోరడం లేదనీ, రోజుకు 16-18 గంటలు పనిచేస్తే ఇంత గంజి దొరికే ఏర్పాటు మాత్రమే నన్నారు. తమ కోర్కెలు ఏ విధంగా అన్యాయమని ప్రశ్నించారు.

ఒకవేళ చేనేత పరిశ్రమ ఇప్పటివరకు 900 కోట్లు గజాలు ఉత్పత్తి చేసినా, ఆ లెక్కన గూడా 1250 కోట్లు గజాలు తయారు అయ్యే వీలుంది గదా? మరి ఇంకా "ఆటోమేషన్" పవర్ మగ్గాలు దేనికన్నారు. దీన్ని చేనేత పరిశ్రమను నాశనంచేసే పన్నాగం అనుకొంటూంటే తప్పేమీన్నారు.

"విద్యుద్ధక్తి పరకాలకొరకు అత్యవసర పరిస్థితిలో ఈ దిక్కులేని చేనేతవారి దబ్బే తక్కువయిందా? ఇదంతా అనుద్దేశమూ, అహేతుకాహిత్యమూనని ఎలా అనుకొనగల"మని సవాలు చేశారు.

దేశమంటే పారిశ్రామిక కార్మికులు మాత్రమేకాదని, మంత్రి శ్రీ మనూభాయిషా అంగీకరించినట్లు ఉపన్యాసంలోసహా అయిదు కోట్ల మంది గల చేనేత పరిశ్రమ కూడా అందులో ఒక పెద్ద భాగమని ప్రభుత్వం గమనించాలన్నారు.

తమకు కావలసిందల్లా 16-18 గంటల పాటు పనిచేసే పొట్టనిండే మార్గమేనని, శుష్క ప్రియాలు కావని అన్నారు. ఇవి కోట్లాది చేనేతవారి అభ్యర్థనని ముగించారు.

కానమండరి సత్యులు శ్రీఅక్కిశ్ కోటయ్య గారు వందన సమర్పణ చేశారు. తర్వాత "లంచము" నాటిక ప్రదర్శన జరిగింది.

(వి. వి.)

---

## గమనిక

ఈ నెల 25 వ తేదీ సంచికలో "కృష్ణా మైనింగ్ కంపెనీ పార్టులో 2000 కార్మికులు అని ఉండవలసిన చోట ఆ సంఖ్య పొరబాటున 200 అని పడింది. పరిదించు కోవ ప్రార్థన —సం॥

విజయవాడలో ప్రాచ్య ప్రతినిధివర్గానికి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యాన జరిగిన సన్మానం

చేనేత సప్తాహం:

# కావలసిందిశుష్కసానుభూతికాదు చేతినిండాపని; పనికితగిన కూలి

## లక్షలాది చేనేత కార్మికులు నేడు దీనులై అర్థిస్తున్న దిదేనని శ్రీ కోటయ్య వివరణ

విజయవాడ, ఫిబ్రవరి 27

"ఈనాడు దేశంలోని లక్షలాది చేనేత కార్మికులు, తమకు చేతినిండా పని; పనికి తగిన కూలిని మాత్రమే అర్థిస్తున్నారు. కాని; ప్రభుత్వ నాయకుల శుష్కసానుభూతివచనాలు కా"దని చేనేత కాంగ్రెస్ నాయకులు శ్రీ ప్రగడ కోటయ్యగారు 'చేనేత సప్తాహసభ'లో వివరించారు.

ఆంధ్ర చేనేత సహకార సంఘ ఆధ్వర్యాన నేటి సాయంత్రం యిక్కడ ఉంధాన మైదానంలో 12 వ చేనేత సప్తాహోత్సవాలను, ఆర్థిక మంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డిగారు ప్రారంభించారు. చేనేత మగ్గాల రైజిస్టర్ శ్రీధర్, శ్రీ కాశ బసవరాజు, శ్రీ అక్కిశ్ కోటయ్యగార్లు వేదిక నలంకరించారు. వివిధ చేనేతసొసైటీలు ఈ సందర్భంగా 30 కి పైగా విక్రయశాలలను నెలకొల్పాయి. ఈ సభకు శ్రీ ప్రగడ కోటయ్యగారు అధ్యక్షత వహించారు. ఆయన ఆర్థికమంత్రి ప్రసంగంలోని కొన్ని అపోహలను, అపార్థాలను ఎత్తిచూపించారు. చేనేతపరిశ్రమపట్ల కేంద్రరాష్ట్రప్రభుత్వాలుఅనుసరిస్తున్న "శుష్క ప్రియాలు పరికి కన్నీరు తుడిచే" వైఖరిని, చుట్టపిక్కారం చేస్తున్న ఫవర్‌మిల్లుల యజమానులపట్ల చూపుతున్న "మాటీ ప్రూఫింగ్ లాంగువేజు వైఖరిని" ఆయన అత్యంత నిశితంగా ఖండించారు.

శ్రీ జనన్నాధరావుగారిచ్చిన సన్మాన పత్రంలో ఆంధ్రలో 690 సొసైటీలున్నాయనీ, ఒకరోజు ముప్పయి అయిదువేలమంది సభ్యులున్నారనీ, వీరందరికీ పనులు చూపించాలంటే తగినంత పెట్టుబడిలేక రాష్ట్రం, ప్రాథమిక స్థాపైటీలు చాల అవస్థ పడుతున్నాయని వివరించబడింది. "మద్రాసు బ్లీడింగ్" బట్ట ఎగుమతులు మందగించిన పరిణామంగా మరీ యిక్కట్టయిందన్నారు. మద్రాసు రాష్ట్రానికి సహకార రంగంలో 13 నూలు మిల్లులకు లైసెన్సులు రాగా, ఆంధ్రలో దరఖాస్తు పెట్టిన ఆరింటిలో రెండింటికే ఇండస్ట్రియల్ లైసెన్సులు వచ్చాయన్నారు. మిల్లుబట్టలకు విధిస్తున్న సుంకాలు మొదలయిన వాటిని పవర్‌మిల్లుల బట్టలకు కూడా వర్తింప జేయాలని ఆయన సూచించారు. ఇప్పటికన్నా మరింత హెచ్చుగా ఆర్థిక సహాయం చేయ గోరారు.

మంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు జవాబిస్తూ, తృతీయ ప్రణాళికలో చేనేత పరిశ్రమపై కేటాయించిన డబ్బును తగ్గించడానికి కారణం, విద్యుద్ధక్తి పరకాలపరిచిన అవసరమని సమర్థించుకున్నారు, పవర్ మగ్గాల వాడకం అనేది నేటి దశలో ఒక ప్రవాహం వంటిదంటూ,వాటిని తీసుకొనడమే ఉత్తమమని పరోక్షంగా ధ్వనించారు. చేనేత పరిశ్రమపట్ల తమకు చాల సానుభూతివున్నట్లు చెప్పారు. ఆర్థిక సహాయ బ్యాంకు స్థాపనను రిజర్వు బ్యాంకు వ్యతిరేకిస్తున్నదంటూ తాము తప్పుపన్నారు. అయితే ఇటీవల చేనేత వారికి క్రెడిట్ బ్యాంకు ఋణ సౌకర్యం యిచ్చేట్లున్న దన్నారు. "బ్లీడింగ్ మద్రాసు" రకంబట్ట ఎగుమతికి హాండ్‌లూం ఎక్సపోర్టు కార్పొరేషన్ ప్రయత్నిస్తున్నదనీ ఇందుకై చీరాలలో "కలెక్షన్ సెంటర్" ను తెరిచిందనీ తెలిపారు.

### కాకినాడ రేవును అభివృద్ధి పర్చాలి

ఎగుమతుంపు మద్రాసు రేవును కాకుండా కాకినాడరేవును వాడటం అవసరమని, అక్కడ అన్ని సౌకర్యాలు కల్పించబడతాయని సూచించారు. దీనివల్ల బట్టల ఉత్పత్తిదారులేగాక, చిన్న చిన్న పరిశ్రమదారులు కూడ నేరుగా ఎగుమతిదారులు అయ్యే వీలుందనీ, ఇందువల్ల అవసరమధ్యవర్తిత్వం అగ్గి, మసగసులు కొనేవారికి సరసమైన ధర గిట్టి, మనకు ఆర్థిక ఎన్నడూ వుండగలదన్నారు.ఇందుకు ప్రభుత్వంకూడ తగిన విధంగా సహాయ పడుతుందన్నారు.

### శుష్కప్రియాలుకాదు; కావలసింది పని; కూలి

శ్రీ ప్రగడ కోటయ్యగారు ప్రసంగిస్తూ చేనేత కార్మికుల అభ్యర్థనలోని న్యాయాన్ని సహేతుకంగా నిరూపించారు.

మనదేశంలో కావలసిన బట్టను ఉత్పత్తి చేయడానికి అవసరమైన సాధనాలు పూర్వసిద్ధమై యుండగా, నాటగవ ప్రణాళికలో, మిల్లులలో "ఆటోమేషన్" కారకమునూ 200 కోట్ల రూపాయలను ఖర్చు చేయకలసిన అవసరమేమిటని ప్రశ్నించారు. ఇప్పటివరకు ఏటా 300 కోట్ల గజాల బట్టను ఉత్పత్తి చేస్తున్నదని ప్రభుత్వంకూడా అంగీకరిస్తున్న చేనేత పరిశ్రమకు ఇకముందు అదికూడా దక్కేట్లు లేన్నారు. ఉదాహరణకు మిల్లులు 550 కోట్ల గజాలను, సుమారు 1,45000 పవర్ మగ్గాలు 400 కోట్ల గజాలను ఉత్పత్తిచేస్తుండగా, యిక చేనేత పరిశ్రమకు మిగిలేది కేవలము 150 కోట్ల గజాలే కదా అని నిరూపించి "ఇదేనా చేనేత పరిశ్రమపట్ల ప్రభుత్వానికిగల "అపార సానుభూతి"కి నిదర్శనమని అడిగారు,ఒకరిన్ని బీడీలంకురైనెన్సు లేకుండా వుంటే పట్టుకొనే మహాపరిష్కారమైన, విపులమైన అధికారపర్యాలకి కొన్ని వందల, వేలయానిల్లు విద్యుద్ధకిపాలుకావైనెన్సు లేకుండావున్న ఈ దొంగమగ్గాలను పట్టుకొనే సామర్థ్యం లేదా అని నిగ్గదీశారు. కీన్నిబట్టి ఈ దొంగలవల్ల ప్రభుత్వానికి సానుభూతి వుండనుకోవాలా? లేదనుకోవాలా అని ప్రశ్నించారు.

కానమండరి సత్యులు శ్రీఅక్కిశ్ కోటయ్య గారు వందన సమర్పణ చేశారు. తర్వాత "లంచము" నాటిక ప్రదర్శన జరిగింది.

(వి. వి.)

---

## పెదముప్పారం కమ్యూనిస్టు ఖు

మానుకోట, ఫిబ్రవరి 22

వరంగల్‌జిల్లా మహబూబాబాద్ తాలూకా పెద ముప్పారం గ్రామ కమ్యూనిస్టు పార్టీ మహాసభ ఫిబ్రవరి 18 న జరిగింది. శ్రీయుతులు, ఈదురు నర్సయ్య, దుస్సా శివలింగం గార్లు అధ్యక్షత వహించారు. 79 మంది పార్టీసభ్యులు హాజరైనారు

(శ్రీ రిగల సత్యనారాయణరావు, శ్రీ కొండవల్లి గోపాల్‌రావు, శ్రీఎం. వెంకటమల్లుగార్లు పార్టీ నిర్మాణ పరిస్థితులపై సందేశాలు యిచ్చారు. తర్వాత ఈదురు నర్సయ్య కార్యదర్శిగా, శ్రీ దుస్సా స్వరాజ్యం సంయుక్త కార్యదర్శిగా, శ్రీయుతులు నందెల బుచ్చిరామయ్య, దుస్సా శివలింగం, 

# పంజాబు సుబాపై ఏప్రిల్‌లో నిర్ణయం

## ప్రధాని ప్రకటన

అమృతసర్, ఫిబ్రవరి 27

పంజాబీసుబా సమస్యపై ప్రభుత్వ నిర్ణయం మార్చి నెలాఖరుకు గాని, ఏప్రిల్ మొదటివారానికి గాని తెలియ చేస్తామని ప్రధాని ఇందిరాగాంధి నేడు తెలియచేశారు.

ఎతేసింగ్‌కు ఒక లేఖ వ్రాస్తూ ప్రధాని, "గత సెప్టెంబరులో పార్లమెంటులో ప్రకటించినట్లుగానే" ప్రభుత్వ విధానం ఉంటుందని హామీ యిచ్చారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకటించనున్న దృష్ట్యా అకాలీదళనాయకుడు తేజాసింగ్ తన నిరసన వ్రతాన్ని విరమించవలసిందని ప్రధాని కోరారు.

నేడు విడుదలైన ప్రధాని లేఖలో ఇంకా ఇలా ఉంది:

"ఈ విషయాన్ని త్వరగా పరిష్కరించడానికి నేను ఆసక్తి కల్గియున్నాను. ఈ సమస్యకు సంబంధించిన వివిధ కమిటీలు మూడు వారాలలో తమ పని పూర్తి చేయవచ్చు. దీని అర్థం ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చి నెలాఖరుగాని ఏప్రిల్ నెల మొదటి వారంలోగాని ప్రకటించ గల్గుతుంది."

## ప్రధాని సూచనకు ఫతేసింగ్ తిరస్కృతి

పంజాబీసుబా సమస్యకు పరిష్కారం కనుగొనడానికి, కేంద్ర ప్రభుత్వంతోనూ, కాంగ్రెస్ నవ కమిటీతోనూ చర్చించడానికి, ప్రతినిధులుగాని, సంప్రదింపుల కమిటీనిగాని, పంపించవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చేసిన విజ్ఞప్తిని శ్రీ సంత్ ఫతేసింగ్ తిరస్కరించారు.

ఇలా చేయడం సమస్యను పొడిగించడమే అవుతుందని ఈ సమస్యను నిర్ణయించడానికి యిప్పటికే 6 మాసాలు పట్టిందని ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ అన్నారు.

# తారాసింగ్ వర్గం డిమాండ్

జలంధర్, ఫిబ్రవరి 27

పంజాబీ సుబాకు ఇండియన్ యూనియన్‌లో రాజకీయ స్వయంపాలనాధికారాలు యివ్వాలని రెండురోజులపాటు యిక్కడ జరిగిన అఖిలభారత అకాలీ మహాసభ (తారాసింగ్ వర్గం) కోరింది. అట్టిహక్కులు యివ్వడం ద్వారా నిక్కులు స్వేచ్ఛగా అభివృద్ధి చెందగలరని వారు తెలియ జేశారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత, అన్నిస్థాయిలలోను అన్ని నిర్ణయాత్మక హక్కులు హిందువుల చేతులలో కేంద్రీకృతమై పోయాయనీ, ఆ హక్కులను వారు నిక్కులపట్ల పక్షపాత దృష్టితో ఉపయోగిస్తున్నారనీ ఆ తీర్మానంలో తెలియ జేశారు.

భారతప్రభుత్వ అధికారవాసగా హిందీని, గుర్తించి, పంజాబులోనే పంజాబీ భాషకు యివ్వవలసిన స్థానాన్ని యివ్వనిరాకరించడం అందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని కూడా ఆ తీర్మానంలో విమర్శించారు.

వెంటనే ప్రత్యేక కార్యక్రమంతో కాన్వాచరణ సమితిని ఏర్పాటు చెయ్యవలసిందిగా మహాసభ అకాలీదళ అధ్యక్షుడు శ్రీ భూపేందర్‌సింగ్‌కు అధికారం యిచ్చింది.

నిక్కులందరూ త్యాగాలకు సిద్ధపడవలసిందిగా ఆ సభ విజ్ఞప్తి చేసింది.

పంజాబీసుబా ఏర్పడవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని నిక్కులు ఇంకా ఏమాత్రం అభ్యర్థించరనీ, ఎట్టి త్యాగాలు అవసరమైనా చెమదిద్యుకుంటా చేసి, పంజాబీ సుబాను సాధిస్తామని తారాసింగ్ చెప్పారు.

ఈవిషయంలో ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో నిర్ణయానికి రావాలనీ, లేకపోతే అకాలీ దళం అన్ని పద్ధతులను అవలంబించవలసి ఏ మాత్రం వెనుకాడదనీ, తన కర్తవ్య నిర్వహణకు ఏ ప్రాంతాన్నుంచైనా సహాయం స్వీకరిస్తుందనీ తారాసింగ్ కేంద్రాన్ని హెచ్చరించారు.

## తారాసింగ్ ప్రసంగం

నేడిక్కడ ప్రారంభమైన అకాలీ దళం 16 వ మహాసభలో ఉపన్యసిస్తూ మాస్టర్ తారాసింగ్ పై విషయాలు తెలియజేశారు.

కాంగ్రెసు, హిందూమహోన్మాదులు పంజాబీ సుబాను వ్యతిరేకమనీ, వారు నిక్కులపై పెత్తనం చేయాలని కోరుకుంటున్నారనీ అన్నారు. పంజాబీ సుబాను అంగీకరించకపోతే, నిక్కులు పాకిస్థాన్ వైపుచేరి పోతారని కొంతమంది చేస్తూన్న ఆరోపణలు అర్థరహితమని ఆయన ఖండించారు.

"జైహింద్" నినాదం మతవర్గపరంగా కూడుకున్నదనీ, అదార్య వినోదానికి ఇచ్చిన "జైజగత్" నినాదం మంచిదనీ, కాని "జైవాహెగురు" అనే నినాదాన్ని అందరు యివ్వాలని తన అభిమతమని ఆయన చెప్పారు.

పార్లమెంటు సభ్యులు బూటాసింగ్, మరి కొంతమంది కాసనసభ్యులుకూడా మహాసభలో మాట్లాడారు.

## హిందూ మతోన్మాదుల నిరశనదీక్ష

కేంద్ర ప్రభుత్వం భాషా ప్రయుక్త పద్ధతిపై పంజాబును విడగొట్టరాదని కోరుతూ అందుకు హామీ యివ్వాలని, అలా చెయ్యకపోతే పంజాబు ఏకతా సంరక్షణ సమితి ఆమరణ నిరాహార దీక్షలకు పూనుకొంటుందని చెప్పారు.

పై నిర్ణయం సంబంధంగా నేడిక్కడ

# టి. టి. కె. పై ఆరోపణలు

## దర్యాప్తుకు నిరాకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

మాజీ అర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరపటానికి ప్రధాని ఇందిరాగాంధి నిరాకరించారు.

కృష్ణమాచారిపై ఆరోపణలుచేస్తూ కొంతమంది ప్రతిపక్ష సభ్యులు రాష్ట్రపతికి అందచేసిన మెమోరాండం గురించి వచ్చిన అనేక ప్రశ్నలకు శ్రీమతి ఇందిరా గాంధి జవాబుచెప్తూ కృష్ణమాచారిపైవచ్చిన ఆరోపణలకు, ఆధారాలు లేవని స్వతీయ లాల్‌బహదూర్‌శాస్త్రి భావించారని, అయితే తన అభిప్రాయాన్ని ధృవపరచుకునేందుకు మాత్రమే ఈ విషయాన్ని ప్రధాన న్యాయమూర్తి వారి వంపాలని అనుకున్నారని చెప్పారు.

దాదాపు ఈ విషయమై సభ్యులు అరగంటసేపు ప్రశ్నలవర్షం కురిపించారు.

పార్లమెంటు కమిటీ ద్వారా ఈ ఆరోపణలపై దర్యాప్తు జరపాలని శ్రీ హిరేన్ ముఖర్జీ, శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీల సూచనను కూడా ప్రధాన మంత్రి తిరస్కరించారు.

రాష్ట్రపతికిసమర్పించిన మెమోరాండంలో కొన్ని ఆరోపణలు, కృష్ణమాచారిమీద, ఆయన బంధువులమీద వున్నాయని ప్రధాని అన్నారు.

అన్ని అంశాలను పరిశీలించిన మీదటే కాత్త ఈ విషయాన్ని అంతటితో వదలివేశారని ఇందిరాగాంధి చెప్పారు.

## రాజ్యసభకు ఆచార్య కృపలానీ

### స్వతంత్రపార్టీ ప్రతిపాదించడానికి నిర్ణయం

మద్రాసు, ఫిబ్రవరి 27

ఉత్తరప్రదేశ్ నుండి రాజ్యసభకు పార్లమెంటు సభ్యులు శ్రీ ఆచార్య కృపలానీని అభ్యర్థిగా స్వతంత్రపార్టీ ప్రతిపాదించ నున్నదని యిక్కడ జరుగుతున్న స్వతంత్రపార్టీ పార్లమెంటరీలోర్డు సమావేశం నిర్ణయించిందని స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మసానీ నే డిక్కడ అన్నారు.

శ్రీ ఆచార్య కృపలానీ స్వతంత్ర పార్టీ సభ్యుడు కారపోయినా, దేశానికి ఆయన చేసిన సేవదృష్ట్యా భారత జాతీయ జీవితంలో వారిపన్న స్థానందృష్ట్యా ఆయనను స్వతంత్ర పార్టీ తరపున రాజ్యసభకు ప్రతిపాదిస్తున్నామని ఆయన అన్నారు.

స్వతంత్రపార్టీ తరపున ఆయనను ఇండిపెండెంటు సభ్యుడు గా బలపరుస్తామని ఆయన అన్నారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్ర కాసనమండలికి, రాజ్యసభకు స్వతంత్రపార్టీ అభ్యర్థిని నియమించడంలేదనీ,యిక్కడజనసంఘ్‌తోఒప్పందం చేసుకుంటున్నారనీ శ్రీ మసానీ అన్నారు.

ఒరిస్సా నుండి ప్రస్తుత సభ్యుడైన శ్రీ లోక్‌నాథ్ మిశ్రాను ప్రతిపాదించనున్నామని, గుజరాత్‌లో దాబీహిరాలాల్ ఆనందనీ సు ప్రతిపాదించనున్నామని ఆయన అన్నారు.

మద్రాసుకు సంబంధించి రాజ్యసభకు నియమించే అభ్యర్థిని ఎన్నుకొనే విషయం శ్రీ రాజగోపాలాచారికి వదలివేస్తూ నిర్ణయించామని ఆయన అన్నారు.

వచ్చే సాధారణ ఎన్నికలలో తమ పార్టీ తరపున 12 మంది పార్లమెంటు సభ్యులను పోటీ పెట్టడానికి స్వతంత్రపార్టీ పార్లమెంటరీ బోర్డు నిర్ణయించిందని ఆయన అన్నారు. మైసూరునుండి ఒకరు, బెంగాల్ నుండి యిద్దరు, రాజస్థాన్ నుండి యిద్దరు, ఉత్తరప్రదేశ్‌నుండి ముగ్గురు, ఒరిస్సానుండి ముగ్గురు పార్లమెంటుకు పోటీ చేయడానికి నిశ్చయించ బడిందనీ ఆయన అన్నారు.

అయితే వారిపేర్లు మాత్రం తెలుపడానికి ఆయన నిరాకరించారు.

## నీటిపారుదల పథకాలకు ప్రథమ స్థానం

### శ్రీరామమనోహరలోహియా ప్రసంగం

మహాసముంద్ (మధ్యప్రదేశ్), ఫిబ్రవరి 27

ఆహారోత్పత్తిని మెరుగుచేయడానికి వీలుగా, ఇర్రిగేషన్ పథకాలకు ప్రథమ స్థానం కల్పించాలని యస్. యస్. పి. నాయకుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ రామమనోహరలోహియా నేడిక్కడన్నారు.

మొత్తం 82 కోట్ల యెకరాలలో, 5 నుండి 6 కోట్ల యెకరాల భూమికే ఇర్రిగేషన్ సదుపాయాలు వున్నాయని మధ్యప్రదేశ్ సంయుక్త సోషలిస్టు పార్టీ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీలోహియా అన్నారు.

ఇతర కార్యక్రమాలపై ఖర్చు తగ్గించి, ఇర్రిగేషన్ పథకాలపై యెక్కువ నిధులను కేటాయించాలని ఆయన అన్నారు.

సమితి అత్యవసర సమావేశం జరిగింది.

భాషా ప్రయుక్త పద్ధతిపై పంజాబును విభజించని నెహ్రూ, తదితర నాయకులు యిచ్చిన హామీలను పాటిస్తామని ప్రధాని ఇందిరాగాంధీ హామీ యివ్వాలని సమితి కోరింది.

ప్రధాన మంత్రి మార్చి 14 నాటికి ఎట్టి హామీ యివ్వకపోతే, స్వామీ సత్యానంద్ ఆమరణ నిరాహారవ్రతం చేస్తారనీహామీ సమితి తెలియజేసింది. ఆయన తర్వాత శ్రీ రాంగోపాల్‌షాల్‌వాలే ఆమరణ నిరాహార వ్రతం చేస్తారనీ. అదే విధంగా నిరాహార వ్రతాలు కొనసాగేంద బతకాయని పంజాబు ఏకతా సంరక్షణసమితి తెలియని జేసింది.

తిరుచిరాపల్లిపద్ద రెండు బస్సులు ఢీకొని ముగ్గురికి గాయాలు తగిలాయి.

## రాజధాని వెలుపల నివాస గృహంలో సుకర్నో విశ్రాంతి

జకార్తా, ఫిబ్రవరి 26

జకార్తానుండి ఇండోనేషియా అధ్యక్షుడు రాజధానివెలుపల 64 కిలోమీటర్లదూరంలోగల విశ్రాంతి భవనానికి గత రాత్రి వెళ్ళారు.

సుకర్నో పర్యటిక్షణ ప్రదర్శనలు జరిపిన విద్యార్థి సంఘాన్ని రద్దు చేశారు. 5 గురు కంటె ఎక్కువమంది ఒకచోట కూడరాదని నిషేధాజ్ఞలు కూడా ఆయన జారీ చేశారు.

జకార్తాలోని అధ్యక్ష భవనం రక్షణార్థం నిన్నంతా కేంద్రీకరించిన టాంకులు, సైనిక శకటాలుతిరిగి ఉపసంహరించ బడుతున్నాయి.

## స్పీకర్ సుబ్బారెడ్డికి గుండెపోటు

### పరిస్థితి బాగుపడిందని అసెంబ్లీలో ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 26

ఆంధ్రప్రదేశ్ కాసనసభ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డికి గతరాత్రి స్వల్పంగా గుండెపోటు వచ్చిన కారణంగా, ఆయనను ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో చేర్చారు. ఈరోజు ఉదయానికి ఆయన ఆరోగ్య పరిస్థితి బాగుపడిందని డాక్టర్లు ప్రకటించారు.

నేడుదయం కాసనసభ సమావేశం ప్రారంభం కాగానే డిప్యూటీ స్పీకర్ వానుదేవ నాయక్, ఒక సభ్యుడు అడిగినప్రశ్నకు సమాధానంగా ఈ విషయాన్ని తెలిపారు.

స్పీకర్‌నుచూడటానికి చాలమంది సభ్యులు హాస్పిటల్‌కు వెళ్ళరుతంతో, కాసన సభ సమావేశానికి చాలా తక్కువ మంది సభ్యులు ఈరోజున హాజరయ్యారు.

# ఆహార మండలాల సమస్య పరిశీలనకై కమిటీ నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

ఆహార మండలాల రద్దు సమస్యను పరిశీలించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక ఉప సంఘాన్ని నియమించిందని, నిర్ణయం తీసుకొనడానికి ముందు, ఆ కమిటీ సిఫారసులకోసం ప్రభుత్వం ఎదురు చూస్తున్నదని ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

## ఆకలిచావులు

అల్లాహాబాద్ జిల్లాలో కరువు మూలంగా ఇద్దరు చనిపోయిన సంగతి ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అని శ్రీ చంద్రశేఖర్ అడిగారు.

రాష్ట్ర ప్రభుత్వం కోరికమేరగత నెలలో కేంద్రప్రభుత్వం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి 60 వేల టన్నుల గోధుమలను సప్లయి చేసిందని ఆహారమంత్రి అన్నారు. ఈ నెల గోధుమ 70 వేల టన్నులకు పెంచించామని అన్నారు.

ఆకలి మరణాల గురించి వివరాలు పంపవలసిందిగా తాను యు. పి. ప్రభుత్వాన్ని కోరతానని అన్నారు.

అధికార బృందం కొరత సంభవించిన అనేక రాష్ట్రాలలో పర్యటించిందని, త్వరలోనే ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో కూడా పర్యటించబడుతుందని ఆహారశాఖ స్టేట్ మంత్రి శ్రీ గోవిందమీనన్ తెలిపారు.

సమర్థవంతమైన ధాన్యనేరత కారణంగా చాలా ఎక్కువగా కొరత ఏర్పడిందని చెప్పడం అవాస్తవం కాదని, మిగులు జిల్లాలో నేకరణకు అవకాశ మున్నదని శ్రీ. పి. కె. కుమారన్ మంత్రిని అడిగారు.

పన్నులనుండి తప్పించడానికి కరువు పరిస్థితులను ప్రకటించి గ్రామీణులను అవకాశాల హేసం చేస్తున్న ఘటనలు లేవా అని కూడా ఆయన ప్రశ్నించారు.

కరువు పరిస్థితులను గుర్తిస్తే రాష్ట్రాలు ఆదికారాల కేరళను చెర్చసందుకు కాంగ్రెస్ సభ్యులు జోసెఫ్ యాజేస్ నిరసన తెలియజేశారు.

## ఆర్థిక వ్యవహారాలపై భారత - జెక్ జాయింట్ కమిషన్

### భారత్ సూచనకు జెక్ సమ్మతి

కలకత్తా, ఫిబ్రవరి 26

ఆర్థిక వ్యవహారాలపై చెకోస్లావేకియా - భారత ప్రతినిధులతో జాయింట్ కమిషన్‌ను ఏర్పాటుచేసే ప్రతిపాదనకు తమ దేశం పూర్తిగా ఒప్పుకుంటుందని, ఢిల్లీలోని జెక్ రాయబారి జెరాస్లోవ్ కొహాత్ నే డిక్కడ అన్నారు.

వాణిజ్య వ్యవహారాలలో ఇరు దేశాలు సమాంత సన్నిహితం చేయడానికేగాక, ఇరు దేశాల మధ్య పారిశ్రామిక రంగంలో కూడా సన్నిహితత్వాన్ని అభివృద్ధి చేయడానికి అటువంటి కమిషన్ ఉపయోగపడగలదని అన్నారు.

భారత మాజీ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి జాయింట్ కమిషన్ ప్రతిపాదనను బలపరిచారని, నూతనంగా వచ్చిన ప్రధాన మంత్రి, ఆర్థిక వ్యవహారాల మంత్రి ఆ ప్రతిపాదనను బలపర్చడం ముదావహ మని అన్నారు.

## హైద్రాబాద్ హిందీ ప్రచార సభపై దుష్ప్రచారం

విశాఖపట్నం, ఫిబ్రవరి 28

హిందీ కేంద్ర వ్యవస్థాపక్, తె. వసంత సుబ్బారావు,ఇలా వ్రాస్తున్నారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో దక్షిణ భారత హిందీ ప్రచారసభ, మద్రాసువారు మరియు హిందీ ప్రచారసభ హైద్రాబాద్‌వారు ప్రతి ఆరు నెలలు కొకసారి హిందీ పరీక్షలు నిర్వహించుచున్నారు. ఈ రెండు సభల పరీక్షలను కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు అన్ని స్థాయిలలోనూ గుర్తించినారు. కాని చాలా రోజులనుండి హిందీ ప్రచారసభ హైద్రాబాద్‌వారి పరీక్షలకు ప్రభుత్వ పరిగణనలేదని అనంతపుర పరీక్షలు ప్రాసయినవారికి ఉద్యోగములీయరనీ ఒకవైపు ప్రచారం చాలా తీవ్రముగా జరుగుతోంది. ఇది శుద్ధ అబద్ధమనీ గూడిన ప్రచారము. ఇది కొంతమంది స్వార్థపరులు చేయుచున్న ప్రచారం తప్ప వేరుకాదు. కేంద్రప్రభుత్వము, ఆయా రాష్ట్ర ప్రభుత్వములు తమ ప్రాంతమందుగల ఒక్క హిందీ సభల పరీక్షలను గుర్తించినవి, భారతదేశములోగల వివిధ హిందీ సంస్థల పరీక్షలన్నీ ఈ విధముగా గుర్తించబడినవి.

అట్లే హిందీ ప్రచార సభ్య హైదరాబాదు వారి పరీక్షలను, కేంద్రప్రభుత్వము, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, కొన్ని ఇతర రాష్ట్రాలు విశ్వవిద్యాలయాలు కూడ గుర్తించినవి. ప్రవాసంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు హిందీ ప్రచార సభవారి పరీక్ష లన్నింటికి గుర్తింపు నొసగినది. ఇందును సంబంధించిన జి. ఓ. లు హిందీ ప్రచారసభవారి పరీక్షలు నిర్వహిస్తున్న ప్రధ కేంద్ర వ్యవస్థాపకుని పద్ధతినూ కలిపు.

హిందీ ప్రచార సభ హైదరాబాదు వారి ప్రథమ, మధ్యమ పరీక్షలయందు ఉత్తీర్ణత సాధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచారి III,II తరగతుల డిప్లొమాలు పరీక్షకు కూర్చోనవుసరములేదు. అట్లే ఉత్తమ పరీక్ష I తరగతి డిప్లొమాలు పరీక్షకు సమానముగా గుర్తించ బడినవి.

హిందీ ప్రచారసభ, హైదరాబాదువారి విశారద పరీక్షా ప్రాసయినవారు కు. 65-00 చేతనంమీద పుస్తకాయులుగా నియమించ వచ్చునంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారుత్తరువు లిచ్చారు. సభవారి భూషణ విద్వాన్ పరీక్షలయందు ఉత్తీర్ణులైనవారు రెండవగ్రేడు హిందీ పండితులుగా నియమించబడు అవ్వలు. పై పరీక్షలకోసం "రాష్ట్రీయ నిర్మాణ పూర్తిచేసినవారే విద్వాన్ అభ్యర్థులు సీనియర్ పండితులుగా పనిచేయుచున్న అవ్వలు, ఇందును సంబంధించిన జి. ఓ. లు కలవు. కాబట్టి హిందీ ప్రచార సభ, హైదరాబాదు వారి పరీక్షలు గుర్తింపులేదనే తప్పుడు ప్రచారం సమ్మతమైయా తమ పరీక్షలను గూడ కూర్చొని రాష్ట్రభాష హిందీని ప్రోత్సహింపవలసిన దిగా కోరుచున్నాను.

అన్నారు.

చెకోస్లావేకియా భూమివారికొరతను ఎదుర్కొంటున్నదని, భారతదేశానికి ఆ సమస్యలేనే లేదని, పైగా నిరుద్యోగము కూడాయున్నారని అన్నారు. ఈ పరిస్థితి దృష్ట్యా ఉభయదేశాల ప్రయోజనాలను దృష్టిలో పుంచుకొని, ఏ దత్రలు తీసుకోవాలో జాయింట్ కమిషన్ ఎంపికచేస్తుందని అన్నారు.

# జాలిమాటలు; మొండిచేతులు అర్థంలేని అంకెల గారడి

## ప్రభుత్వబడ్జెట్ నిజస్వరూపం ఇదేనని శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి విమర్శ

హైద్రాబాద్, ఫిబ్రవరి 28

'మాటల్లో జారి, చేతల్లో బాస్యం, అర్థంలేని అంకెలగారడి' ఇది రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నిజ స్వరూపమని, ప్రతిపక్షం తరపున రాష్ట్ర శాసనసభలో బడ్జెట్‌పై చర్చను ప్రారంభించుతూ ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు దుయ్యబట్టారు.

శరవేగంతో సాగిన ప్రతిపక్ష నాయకుని ప్రసంగం 100 నిమిషాలు పట్టింది.

ధరలు అదుపులో పెట్టలేని అసమర్థ ప్రభుత్వం పెరిగిన ధరల కనుగుణంగా ఉద్యోగులకు, వర్కర్, పెన్షనేటు సంస్థలలో పనిచేసే ఉద్యోగుల కార్మికులకు డి. ఎ పెంచక పోవటంలో ఔచిత్యం ఏమిటని, ఆయన ప్రశ్నించారు.

కార్మికులకు కనీసంగా రాబడిన బోనసులు వెంటనే యజమానులు చెల్లించేటట్టు చూడాలని కోరారు. పెరిగిన ధరలకు బట్టి యిచ్చే డి. ఎ. ప్రభుత్వం దయాధర్మంగా యిచ్చేదేమీ కాదని, ఉద్యోగుల నిజవేతనాలు హరించుకు పోకుండా చూడటం ప్రభుత్వ కనీస బాధ్యత అని అన్నారు.

సాధుచాటి పదవాలవల్ల, పెరిగే ధరలలో సరభుతమౌతున్నసామాన్యవేద,మధ్యతరగతి ప్రజలకు,ఉపదలభించదని,సహనానికయినా అంతు అంటూ వుంటుందని. అది తప్పితే విషమ పరిణామాలు సంభవించగలవని పిల్లలమర్రి హెచ్చరించారు.

ప్రజా పుస్తమాలను పోలీస్ బలంతో అణచగలమని ప్రభుత్వం భావించితే అది కేవలం భ్రమని అన్నారు.

రాష్ట్రానికి కేంద్రం నుండి వచ్చేసాయం రానురాను తగ్గిపోతున్నదనీ, దీనివల్ల రాష్ట్ర ఆభివృద్ధి ప్రణాళికలు కుంటుపడటమేగాక, మొత్తం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తల్లకిందులయ్యే ప్రమాదం వున్నదని అన్నారు.

ఆదాయంగురించి తగులాగున అంచనాలు వేయకపోవటం, ఖర్చుపెట్టకుండా నిధులను దురగ పెట్టడం, అంటు తాళ్ళుంగా ఎరిగి మించిందని అన్నారు.

వ్యవసాయదార్లకు రుణాల మంజూరు కోసం నిధులు రు. 8 కోట్లు కేటాయించితే ఈ ఏడాది బడ్జెట్‌లో రు. 1 కోటి మాత్రం కేటాయించారని, ఈ మొత్తం పంచితే తలకి 30 పైసల యినా వస్తుందా? అని ప్రశ్నించారు.

రైతులకుపనాలు యివ్వటంలో షెడ్యూలు ప్రాంతులు ఏ మాత్రం శ్రద్ధ వహించటం లేదని ఈ విషయాన్ని మంత్రులలోనసహ అందరూ అంగీకరించుకూనేవాటిని జాతీయం చేయటానికి వెనుకాడు తున్నారని అన్నారు.

1943 లోనే కాంగ్రెస్ ప్రాంతీయకరణ అవసరమని పేర్కొని ఇంతవరకు అదనినిచేయకపోవటంలో ఔచిత్యంఏమిటని ప్రశ్నించారు.

షెడ్యూలు ప్రాంతులను వెంటనేజాతీయం చేయాలని, అటువంటి సమయం ఆసన్నమయ్యిందని శ్రీ పిల్లలమర్రి ఉద్ఘాటించారు.

రూ. 150 కోట్లతో ప్రారంభించి రాష్ట్ర వార్షిక ప్రణాళికను రూ. 70 కోట్లకు కత్తిరించుకుంటూ వచ్చినందుకు ప్రభుత్వాన్ని తూర్పారబడుతూ, నిధులు లేవనే సాకులు కేవలం కల్లబొల్లి కబుర్లని అన్నారు.

ఆదాయంలో రు 16 కోట్లు లోటు కన్పడుతున్నదని ముందు ముందు వేయబోయే అదనపు పన్నులకిది నూచనా? అని అడిగారు.

సంక్షేమ పథకాలకోసం కేటాయించిన మొత్తాలు ఖర్చుపెట్టడంలేదనీ, 1962 లో మంజూరు అయినా జగ్గయ్యపేట హరిజనుల గృహనిర్మాణ పథకం ఇంతవరకు కార్యరూపం ధరించలేదని చెప్పారు.

వ్యవసాయదార్లకు విద్యుచ్ఛక్తిని సప్లయి చేయటంలో ప్రభుత్వఅధికారులు ప్రదర్శించుచున్న నిర్లక్ష్య వైఖరిని ఖండించారు.

మిగతా రాష్ట్రాల బడ్జెట్లలో అభివృద్ధి పథకాల నిధులు పెరుగుతుంటే, మన రాష్ట్రంలో ఈ నిధులు తగ్గి యితర పద్దులు పెరుగుతున్నవని అన్నారు.

పన్నుల బకాయిలు, సేల్స్‌టాక్స్ వగైరా బకాయిలు వసూలుచేస్తే ప్రభుత్వానికి నిధులు కొరత వుండదు. ప్రజలపై అదనపుభారం వేయవలసిన అవసరమువుండదని అన్నారు

"ఒక్క బర్మా షెల్ కంపెనీ విద్యుచ్ఛక్తి బోర్డుకు రు. 6 లక్షల బకాయి వుందని ఉదాహరణగా పేర్కొన్నారు.

ప్రభుత్వ అసమర్థత కారణంగా దుబారా అనవసర వ్యయం కోట్లకొలది జరుగుతున్నదని చెబుతూ, శ్రీశైలం, కొత్తగూడెం, తుంగభద్ర ప్రాజెక్టులకు కావలసిన యంత్రాలు దిగుమతి అయి చాలారోజులైనా వాటిని తెప్పించక పోవడేమి క్రింద రు 22 లక్షలు చెల్లించారని తెలిపారు.

అదనపు ఆదాయం కావాలంటే అమ్మకం పన్నుబట్టలోగల లోపాలను తొలగించాలని సూచించారు.

వ్యవసాయాదాయంపై పన్నును తిరిగి ప్రవేశ పెట్టాలని సూచించారు.

జాయింట్ ప్రకటన జరిగి భారత - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత సడలిన తరువాత, అత్యవసర స్థితిని కొనసాగించటంలో అర్థం లేదని అన్నారు. గుజరాత్‌లో దిగిన పిల్లాను విడుదల చేశారని, మనరాష్ట్రంలో కూడ డిటెన్యూల విడుదలను చేయాలని డిమాండ్ చేశారు.

ప్రత్యర్థి రాజకీయాభిప్రాయాలుగల వారిని జైళ్ళ పాల్జేయటం అనుచితమని అన్నారు.

ప్రాంతీయదాహంలో ప్రభుత్వవ్యవహారాలను జరిపేందుకు సత్వరచర్యలు తీసుకోవాలని, అసువాదాలకోసం కేవలం రు 50 వేలు కేటాయించితే చాలదని అన్నారు.

కేంద్ర సర్వీసుల్లో కోటాపద్ధతి కోసం రాష్ట్రప్రభుత్వం పట్టుపట్టాలని కోరారు.

విశాఖపట్టణం ఉక్కు ఫ్యాక్టరీ విషయమై రాష్ట్రప్రభుత్వం ప్రదర్శించుచున్న అంసక్త ధోరణి ప్రమాదకరమయిన విషయమని పేర్కొంటూ, ఉక్కు ఫ్యాక్టరీ విషయమై కేంద్రం నియమించే కమిటీలు, రోజు రోజుకు రీతిగా ఆలస్యపడుతున్న తతంగం చూస్తే బలమైన అనుమానాలు కల్గుతున్నవని, విశాఖపట్టణానికి ఫ్యాక్టరీ రాకపోతే, ఉక్కుమంత్రి పదవికి రాజీనామా ఇస్తానన్న సంజీవరెడ్డిగారి వాగ్దానం పుండిపోయిందన్నారు.

గోదావరిపై తైలురోడ్డు వంతెన ద్వారేతి నిర్మాణం విషయం బడ్జెట్‌లో ప్రస్తావించ లేకపోవటం విమర్శించారు.

రాష్ట్రంలో కరువు పరిస్థితిని గురించి ప్రస్తావించి అనంతపురం వంటి జిల్లాలు ఏటా కరువుపాత పడుతున్నా, ఇంతవరకూ కరువు నివారణకు, ఇతర పాతివేకపై దర్శులు తీసుకోకపోవటం ప్రభుత్వ అలసత్వానికి నిదర్శనమని అన్నారు.

కరువు నివారణకు గ్రాను కేటాయించిన 75 లక్ష రూపాయలు ఏమూలకూ చాలవని చెప్పారు.

గుంతకల్ కాల్వకు రు. 1 కోటి 25 లక్షలు ఖర్చు అవుతుందని, ఇటువంటి పనిని మొదలుపెట్టితే శీఘ్రంగా కరువువారణకే గాక, నేటి క్లిష్ట పరిస్థితిలో చాలామందికి ఉపాధి లభించగలదని, అందువల్ల అవసరమయితే, కేంద్రంనుంచి రు. 10 కోట్లు రుణం అయినా తీసుకొని శీఘ్రగతి కరువు నివారణకు నిర్విఘ్న పథకాలు అమలు జరపాలని అన్నారు. ప్రతిపాదీ ధాన్యం ఇవ్వని అటిగే కేంద్రం మా 10 కోట్లు రుణం ఇవ్వలేదా? అని ప్రశ్నించారు.

హైద్రాబాదు నగరంలో పనిచేసే ఉద్యోగులకు ప్రత్యేకఅలవెన్సు ఇస్తే అమ్మేఖర్చు రూ. 60 లక్షల కంటే ఎక్కువకాదని, ఈ మొత్తం ఏమంత ఎక్కువేమీకాదని అన్నారు.

ఆహార కార్పొరేషన్ ధాన్య సేకరణలో జాప్యం కావటానికి కారణం ముందు సరిగా ఏర్పాట్లు చేయకపోవటమేనని అన్నారు.

నిజామాబాద్ సిండికేట్ వ్యవహారాలు తలనొప్పి కల్గించేవిగా ఉన్నవని చెప్పారు.

జవాన్లకు ధూపులు యివ్వాలనే సాకుతో బంజార్లను ఊరిలోని చేరకుండ వంత నిరాకరించటం సబబుకాదని, జవాన్లకు నిజంగా ఇవ్వదలంచితే చల్లపల్లి రాజా అక్రమించుకున్న లంకభూములు వేలాది ఎకరాలు వున్నవని చెప్పారు.

రాష్ట్రంలో ఉద్యోగ పరిస్థితి బాగానే వున్నదని కార్మిక మంత్రి సంతృప్తి వెలిబుచ్చటం ఆశ్చర్యకరమని, కాత్త మరణించిన సెంచరీలో పని మానివేసిన కార్మికులకు జీతాలు యివ్వ నిరాకరించే నైచ్యానికి పైయింజనీరింగ్ సంస్థ పాల్పడిందని, ఆహారి వాళ్ళ మిల్లులో రిజిస్టరు పెంటు సాగుతున్నదని తెలిపారు.

ఆర్.టి.సి. ఉద్యోగులకు బోనస్ చెల్లించటంలోపాటు పెరిగిన ధరల కనుగుణంగా కరువుభత్యం పెంచాలని డిమాండ్ చేశారు.

విశాఖపట్నం కోరమండల్ ఎరువుల ఫ్యాక్టరీ ఉత్పత్తుల అమ్మకం, పంపిణీపై కంట్రోలు పూర్తిగా రద్దుచేయటానికి ప్రభుత్వం అంగీకరించటం అనుచిత మన్నారు.

ఆహారోత్పత్తిని పెంచడానికి తీసుకోవలసిన చర్యలు తీసుకోకపోవడం పి.ఎల్. 480 దిగుమతులకోసం కోట్లాది రూపాయల ద్రవ్యాన్ని ప్రభుత్వంఖర్చు చేయడం జరుగుతున్నందుకు విమర్శించారు.

## గుజరాత్‌లో చేపల రేవు ని

సిందోల్ పొడర్లు సిందోల్ విళ్ళలు
సిందోల్ పెయిన్‌బామ్.
నొప్పులు * తుమ్ములు * జ్వరములు
జలుబులు మొదలైన వాటినుండి
గ్యారంటీగా వెంటనే విముక్తిచేయును.
ASEPTICUS COMPANY
P O 550 Bomby-1


## లాపోస్‌లో 7 అమెరికా విమానాలు ధ్వంసం

పెకింగ్, ఫిబ్రవరి 28

ఫిబ్రవరి 4, 17 తేదీల మధ్య సెంట్రల్ లావోస్‌లో పోరాడుతున్న పాథెట్ లావో దళాలు 7 అమెరికా విమానాలను కూల్చివేశాయని, 352 మంది ప్రభుత్వసైనికులను హతమార్చాయని నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

పెద్ద ఎత్తున మందుగుండు సామాగ్రిని కూడా పాథెట్‌లావో దళాలు పట్టుకున్నాయి.

## అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ వైఫల్యం

లావోస్‌లో అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ వైఫల్యాన్ని గుర్తించుకూ బ్రిటన్ సోవియట్ యూనియన్‌లు జెనీవా మహానగర సభ్యదేశాలకు సందేశం పంపాలని సోవియట్ ప్రభుత్వం సూచించింది.

జెనీవా ఒప్పందానికి అనుగుణంగా లావోస్ అంతర్జాతీయ కమిషన్ పనిచేయటంలేదని, సోవియట్ ప్రభుత్వం తన లేఖలో పేర్కొన్నది. కంట్రోల్ కమిషన్ తన విధులను బచ్చితంగా నిర్వహించాలని సోవియట్ ప్రభుత్వం స్పష్టం చేసింది.

## హంగరీ ప్రధాని స్వదేశ పయనం

### బొంబాయిలో ఘనంగా వీడ్కోలు

బొంబాయి, ఫిబ్రవరి 28

భారత దేశంలో గత 9 రోజులుగా పర్యటించిన హంగరీ ప్రధాని యులాకాలై యీరోజు ప్రత్యేక విమానంలో స్వదేశానికి బయలుదేరి వెళ్ళారు.

మహారాష్ట్ర రెవెన్యూమంత్రి, బొంబాయి మేయరూ పలువురు అధికారులూ వారికి విమానాశ్రయంలో వీడ్కోలు యిచ్చారు.

నగరమేయర్ హంగరీ ప్రధానికి పూలమాలవేసి, ఆయన నగరంలోవుండగా వివిధ సందర్భాలలో తీసిన ఛాయాచిత్రాలు కూర్చిన ఒక ఆల్బమ్‌ను బహూకరించారు.

## వ్యవసాయ వస్తువులధరలు

విజయవాడ, ఫిబ్రవరి 28

విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 26 వ తేదీ నాడు అందజేసిన పుత్పత్తిదారులనుండి కొనుగోలు చేయ బోతు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220½ పౌనులు)

ధాన్యం

| | | 75 కి. | 100 కి. |
|---|---|---|---|
| నంబర్లు : | విజయవాడ | రు. 35-25 | 47-00 |
| ,, | కాకినాడ | 35-25 | 47-00 |
| ,, | చిత్తూరు | — | — |
| అక్కుళ్ళు | విజయవాడ | 29-25 | 39-00 |
| ,, | కాదేవల్లిగూడెం | 29-25 | 39-00 |
| ,, | కాకినాడ | 29-25 | 39-00 |
| ,, | అముదాల వలస | 29-25 | 39-00 |
| సన్న కృష్ణకాటుకలు : | | | |
| | కాదేవల్లిగూడెం | 32-25 | 43-00 |
| సన్నాలు : | అముదాలవలస | 32-25 | 43-00 |
| మొలకొలుపులు : | నెల్లూరు | 35-25 | 47-00 |

మిల్లు బియ్యం

| | | 100 కి |
|---|---|---|
| నంబర్లు : | విజయవాడ | 76-02 |
| ,, | కాకినాడ | 76-02 |
| అక్కుళ్ళు : | విజయవాడ | 63-45 |
| ,, | కాదేవల్లి గూడెం | 63-45 |
| ,, | కాకినాడ | 63-45 |
| ,, | అముదాల వలస | 63-45 |
| సన్న కృష్ణకాటుకలు : | | |
| ,, | కాదేవల్లి గూడెం : | 69-78 |
| నంబర్లు : | చిత్తూరు | — |
| సన్నాలు : | అముదాలవలస | 69-78 |
| మొలకొలుపులు : | నెల్లూరు | 76-02 |

పేరుశనగ

| | | |
|---|---|---|
| కాయలు | విజయవాడ | 113-04 |
| ,, | నంద్యాల | — |
| ,, | ఆదోని | 121-25 |
| ,, | విజయనగరం | 120-00 |
| ఎప్పు | విజయవాడ | 168-75 |
| ,, | నంద్యాల | — |
| ,, | ఆదోని | 162-00 |
| ,, | విజయనగరం | 173-33 |
| నూనె | విజయవాడ | 334-80 |
| ,, | నంద్యాల | — |
| ,, | ఆదోని | 326-00 |
| ,, | విజయనగరం | 346-66 |

అపరాలు

| | | పాతవి | కొత్తవి |
|---|---|---|---|
| కందులు : | విజయవాడ | 70-00 | — |
| ,, | గుంటూరు | 74-00 | — |
| ,, | అముదాలవలస | — | |
| మినుములు : | విజయవాడ | 69-00 | 69-00 |
| ,, | గుంటూరు | 71-00 | — |
| ,, | అముదాలవలస | 66-66 | — |
| పెసలు | విజయవాడ | 83-00 | 80-00 |
| ,, | గుంటూరు | 83-00 | — |
| ,, | అముదాలవలస | 74-00 | — |
| శనగలు : | విజయవాడ | 123-33 | |

కొన్నలు

| | | |
|---|---|---|
| అనంతపురం | తెల్లని | — |
| నంద్యాల | పచ్చని | — |

తెల్లం

| | | |
|---|---|---|
| హిందుపురం : | మొదటిరకం | 84-00 |
| ,, | మూడవరకం | 58-00 |
| చిత్తూరు | మొదటిరకం | — |
| ,, | మూడవరకం | 40-00 |

జీడిపప్పు

| | | |
|---|---|---|
| వేటపాలెం | అమెరికన్ రకం | 663-06 |
| ,, | దేశవాళి | 613-62 |
| ,, | బద్దలు | 500-00 |
| ,, | ముక్కలు | 434-07 |

మిర్చి

| | | |
|---|---|---|
| జి 2. | ఒకటవ రకం గుంటూరు | 270-00 |
| జి. రెండు 2. | వ రకం ,, | 260-00 |
| జి. 2. | చర్ల రకం | — |

నెయ్యి

| | పల్నాడు | దేశవాళి |
|---|---|---|
| గుంటూరులో | 780-00 | 740-00 |

కొబ్బరికాయలు

| (వెయ్యింటికి ధరలు) | కొత్తవి : | పాతవి |
|---|---|---|
| విజయవాడ : | 340-00 | 370-00 |
| రాజమండ్రి : | 250-00 | 400-00 |
| పాలకొల్లు : | 300-00 | 350-00 |

పసుపు

| | | |
|---|---|---|
| దుగ్గిరాలలో : | కొమ్ములు | 80-50 |
| ,, | కాస్పూరు | 102-50 |
| ,, | దుంపలు | 77-75 |
| కడపలో : | కొమ్ములు | 75-00 |
| ,, | దుంపలు | 70-00 |

జనపనార

| | | |
|---|---|---|
| విజయనగరం : | మొదటిరకం | 117-39 |
| | రెండవరకం | 112-53 |
| | మూడవరకం | 107-17 |
| అముదాలవలసలో : | | |
| | మొదటిరకం | 112-66 |
| | రెండవరకం | 110-66 |
| | మూడవరకం | 108-66 |

## నెల్లూరు హోటల్ కార్మిక సమ్మె కొనసాగింపు

### ఒప్పందాన్ని తిరస్కరించిన యజమాని మొండితనం ఫలితం

నెల్లూరు, ఫిబ్రవరి 28

గత నెల 27 వ తేదీన ప్రారంభమైన స్థానిక గణేశ్ భవన్ హోటల్ కార్మికుల సమ్మె యిప్పటికీ కొనసాగుతూనే వుంది

ఈ నెల 20 వ తేదీన హోటల్ యజమానులసంఘానికూ, యూనియన్‌కూ మధ్య ఒప్పందం కుదిరిన పరిణామంగా యూనియన్ వారు సమ్మెను విరమించడానికి నిర్ణయించారు.

అయితే, గణేశ్‌భవన్ యజమాని తమ సంఘం అధ్యక్షుడు సంతకం పెట్టిన ఒప్పందాన్ని తిరస్కరించి తన హోటల్‌లో లాకౌట్ ప్రకటించాడు.

యజమాని యీ మొండివర్య కారణంగా తిరిగి సమ్మె అనివార్యమైంది.

## తిరునల్వేలి జిల్లా రైతుల ఇక్కట్లు

### కమ్యూనిస్టు శాసనసభ్యుని వాయిదా తీర్మానం తోసివేత

మద్రాసు, ఫిబ్రవరి 28

తిరునల్వేలిజిల్లాలో వర్షాభావం కారణంగా రైతులు క్లిష్టపరిస్థితుల్ని ఎదుర్కొంటున్నందున రైతుల దగ్గర అధికవృద్ధి పన్ను వసూలును వాయిదా వేయాలని మద్రాసు రాష్ట్ర శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కల్యాణ సుందరం తెచ్చిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ నిరాకరించారు.

తీర్మానాన్ని ముఖ్యమంత్రి భక్తవత్సలం వ్యతిరేకించుతూ విరుదు వర్షాలు లేనందున లెవీవసూలును వాయిదా వేయాలని ఈఏడాది తిరునల్వేలి జిల్లా పరిస్థితి బాగున్నదని అన్నారు. ఆ జిల్లాలో ఈ ఏడాది పంటలు బాగానే పండాయన్నారు.

రైతులకు ఏదయినా సాయం యివ్వవలసి వుంటే ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించుతుందని, అవసరమయిన సాయం చేస్తుందని అన్నారు.

ఈ విషయాన్ని బడ్జెట్ సమావేశంలో చర్చించవచ్చునని, అందుకు ప్రత్యేకంగా వాయిదా తీర్మానం అక్కరలేదని ముఖ్యమంత్రి అన్నారు.

## నాగా తిరుగుబాటు దార్ల రహస్య స్థావరం ధ్వంసం

ఇంఫాల్, ఫిబ్రవరి 28

మణిపూర్ ప్రాంతంలోని ఉక్రహుల్ సబ్ డివిజన్‌లోగల నాగా తిరుగుబాటు దార్ల ప్రధానరహస్యస్థావరాన్నిమణిపూర్ సాయుధ దళాలు ముట్టడించి పూర్తిగా ధ్వంసం చేశాయని, ఇక్కడి కందిన అధికార వార్తలను బట్టి తెలుస్తోంది

మణిపూర్ పోలీసు దళాలు కేంద్రాన్ని సమీపించే సరికి నాగా తిరుగుబాటుదార్లు కాల్పులు జరిపి ప్రతిఘటించారని, అయితే పోలీసులు తిరిగి పెద్దఎత్తున కాల్పులుజరిగి, స్థావరాన్ని నాశనం చేయగల్గారని ఇక్కడికందిన వార్తలు తెలుపుతున్నాయి. తిరుగుబాటుదార్లు స్థావరం విడిచి పారిపోయారు.

మందుగుండు సామాగ్రి, ఆయుధాలు పోలీసుల వశమయ్యాయి. ఈ పర్షణలో 5 గురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు నాగాలకు ఎంతమందికి దెబ్బలు తగిలిందీ వివరాలు ఇంకా తెలియటంలేదు.

## ఉత్పత్తిపట్లు ప్రభుత్వ యంత్రాంగానికి శ్రద్ధ

### అవసరమని ముఖ్యమంత్రి

విజయవాడ, ఫిబ్రవరి 28

పరిపాలనా యంత్రాంగాన్ని అన్నింటిలో అధికోత్పత్తి సాధనకు అనుగుణంగా మలచడం అవసరం. ఆహారకొరతను తీర్చడానికి గానీ, యితర ఆర్థిక సమస్యల పరిష్కారానికిగాని యిదే సరైన మార్గం. అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు నిన్న ప్రసంగపాడులో ఒక సహకార రైసుమిల్లును ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

జిల్లా సహకార మార్కెటింగ్ ఈ సొసైటీవారు మిల్లునుఏర్పాటు చేశారు. దీనికి అనుబంధంగా యేర్పాటైన ఒక గోదామును సహకార శాఖామంత్రి శ్రీ తోట రామస్వామి ప్రారంభోత్సవం చేశారు.

ఈ నియ్యం మిల్లును ఒక లక్ష 50 వేల మూలధనంతో యేర్పాటుచేశారు ఇందులో గంటకు ఒక టన్నుచొప్పున ధాన్యం మర పట్టవచ్చు.

"ప్రభుత్వ యంత్రాంగం యీనాడు పరిపాలనా వ్యవహారాలపై మాత్రమే దృష్టిని లగ్నం చేస్తూ వుంది.ఉత్పత్తి సమస్యఎట్లదానికి పట్టింపు అతి స్వల్పంగా వుంటున్నది

"ఉత్పత్తి పెరగనిదే ద్రవ్యోల్బణాన్ని అరికట్టడం సాధ్యంకాదు. అని జరగనంత వరకు ధరలు పెరుగుదలనూ అరికట్టలేం అని ముఖ్యమంత్రి అన్నారు.

అన్ని రంగాల ఉత్పత్తికోసం సహకారోద్యమానికి చాలా ప్రముఖమైన పాత్రవుంటబోతున్నది. ఆర్థికంగా బయగు స్థితిలో వున్న తరగతుల అభ్యుదయానికి సహకారరంగా వృద్ధి ఎంతైనా అవసరం. అని ఆయన చెప్పారు.

## విద్యుచ్ఛక్తి బోర్డు నష్టంతో నడుస్తున్నదట

### శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగం

విజయవాడ, ఫిబ్రవరి, 27

రాష్ట్ర విద్యుత్తు పై ప్రభుత్వం చాల ఎక్కువగా పెట్టుబడిపెడుతున్నదని,కానిరాష్ట్ర విద్యుత్తు బోర్డు దీనికి సమానమైన పరిణామాలు తీసుకురావడంలేదని, వాస్తవంగా విద్యుత్తు బోర్డు నష్టం మీద నడుస్తున్నదని ముఖ్య మంత్రి బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ఆంధ్ర ప్రొవిన్షియల్ ఎలక్ట్రిసిటీ ఏంప్లాయీస్ యూనియన్ 11 వ వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ అన్నారు.

ప్రభుత్వం విద్యుత్తు వుద్యోగులకు కంట్రోలు ధరలకు అవసరమైన ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్నదని, ప్రభుత్వానికి సరిమైన పంపిణీ యంత్రాంగంలేని కారణంగా, పంపిణీ బాధ్యతను వుద్యోగులు స్వీకరించాలని ఆయన కోరారు.

ఈ వార్షికోత్సవాలకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు.

## హైదరాబాదులో పౌష్టికాహార తరగతులు

హైదరాబాదు, ఫిబ్రవరి 27

పౌష్టికాహారంపై ఏర్పాటు చెయ్యబడిన అంతర్జాతీయ సర్టిఫికెట్టు తరగతులకు అగ్నేయాసియా నుండి భారత్, అఫ్ఘనిస్తాన్, నేపాల్, సిలన్‌లకు చెందిన డాక్టర్లు హాజరయ్యారు.

హైదరాబాదులోని పౌష్టికాహార పరిశోధన లేబొరేటరీ వారు పై తరగతులను నిర్వహించారు.

## 'ప్రజల ఐక్యతే నా రక్షణ'

### శ్రీ సుకర్నో ఉద్ఘాటన

సింగపూర్, ఫిబ్రవరి 27

ఇండొనీషియా ప్రజలు ఐక్యంగా వున్నంతవరకు తనను అధికారం నుంచి దించివేయడం జరగదని బాండుంగ్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో ఇండొనీషియా అధ్యక్షులు సుకర్నో వుద్ఘాటించారని, వార్తా రేడియో ప్రసారంచేసింది.

తనను అధికారంనుంచి దించివేశారనే అపోహలు సామ్రాజ్యవాదులు వ్యాపింపజేస్తున్నారని ఆయన తెలిపారు.

సుకర్నోకి తమ విధేయతను తెలియజేస్తూ వేలాది ప్రజానీకం ఆ బహిరంగసభకు హాజరయ్యారని వార్తారేడియో తెలిపింది.

## క్విలన్ పోలీసు అత్యాచారాలపై విచారణ

### యితర ప్రాంతాలకుకూడా విస్తరించబడుతుందని శ్రీ నందా వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

కేరళ ఆహార ఆందోళనోద్యమం సందర్భంగా క్విలన్‌లో జరిగిన పోలీసు దౌర్జన్యాలపై జరుగుతున్న విచారణతోపాటు త్రివునికూర్,బలరామపురంలోకూడ జరిగిన పోలీసుల దౌర్జన్యాలపై విచారణను జరుపుతామని కేరళ సంప్రతింపు కమిటీ అధ్యక్షులు శ్రీ నందా నేడిక్కడ జరుగుతున్న సంప్రతింపుకమిటీ సమావేశంలో తెలియజేశారు

స్పష్టమైన సాక్ష్యాధారాలు లేని కేసులలో తప్ప, మిగిలిన వాటిని విచారణ జరపవలసిందిగాను, విద్యార్థులపై మోపిన కేసులను సానుభూతితో పరిశీలించవలసిందిగా కేరళ గవర్నర్‌కు తాను విఫారసు చేశానని ఆయన చెప్పారు.

కేరళలో గత సంవత్సరం కన్నా ఈ ఏడాది పంటరాబడి తక్కువగా వుండవచ్చునని ప్రభుత్వ సలహాదారు శ్రీ రాఘవాచారి కేరళ ఆహార పరిస్థితి వివరిస్తూ నేటి సమావేశంలో తెలిపారు

మార్చి మాస మధ్యనుంచి బియ్యం రేషన్‌ను 6 ఔన్సులకు పెంచబడుతుందని శ్రీ నందా తెలిపారు.

## బిజూ పట్నాయక్‌కు రాష్ట్ర కాంగ్రెస్‌లో చుక్కెదురు

భువనేశ్వర్, ఫిబ్రవరి 27

రాష్ట్ర ప్రయోజనాలదృష్ట్యా, రాజ్యసభ ఎన్నికలలో పోటీచేసే విషయమైఎట్టుబట్టవలదని ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి బిజూ పట్నాయక్‌ను కోరుతూఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ గత రాత్రిఏకగ్రీవంగా తీర్మానించింది.

ఈ తీర్మానాన్ని ముఖ్యమంత్రి శ్రీ సదాశివత్రిపాఠి ప్రతిపాదించగా ఏ. సి. సి. అధ్యక్షులు విజయకుమార్ మణి బలపర్చారు.

రాజ్యసభ ఎన్నికలలో పోటీచేయడానికి అనుమతించవలసిందిగా దరఖాస్తులు పెట్టుకున్నవారిలో పట్నాయక్ కూడా వున్నారు.

## వియత్నాంపై విల్సన్ ప్రకటన

### ఉత్తర వియత్నాం వార్తాసంస్థ ఖండన

హాంకాంగ్, ఫిబ్రవరి 27

వియత్నాం సమస్యపై బ్రిటిషు ప్రధాని ప్రకటన దురుద్దేశంతో కూడుకున్న ప్రకటన అని ఉత్తర వియత్నాం వార్తా సంస్థ ప్రకటన తెలిపిందని అధికార పత్రిక వ్యాఖ్యాతరాశారు.

ఉత్తర, దక్షిణ వియత్నాంలలో అమెరికా దురాక్రమణదారుల నేరాలను కప్పిపుచ్చేదిగా విల్సన్ ప్రకటన వుందని, తమ ప్రజలపై యుద్ధాన్ని కొనసాగించేదిగా వుందని ఆ వ్యాఖ్యాత రాశారు.

## జెక్ చిత్రంపై సింహళంలోనిషేధం

కొలంబో, ఫిబ్రవరి 28

మాస్కో జరిగిన చిత్రోత్సవాల్లో స్వర్ణఫలకం సంపాదించిన 'ఖూసీ' అనే ఒక జెక్ చిత్రాన్ని సింహళంలో సెన్సార్‌బోర్డు నిషేధించింది.

ఈ చిత్రం ప్రేక్షకుల్లో నేర ప్రవృత్తిని ప్రేరేపించ చేయగలదని వారు అభిప్రాయపడ్డారు

జకోస్లోవేకియా నాజీవ్యతిరేక ప్రతిఘటన యీ చిత్రానికి యితివృత్తం బ్రిటన్‌లో శిక్షణ పొందిన కొందరు జెక్ పారాట్రూపర్లు 1941 లో ప్రాగ్‌లో జెక నాజీ జనరల్ సుహర్ మార్చిన చారిత్రకఅంశం యీచిత్ర కథకు ఆధారం.

కొలంబోలో జరుగుతున్న జెక్ చలనచిత్రోత్సవం సందర్భంగా యీ చిత్రం ప్రదర్శించబడవలసి వుండింది.

## ఆహార ధాన్యాల నిల్వ సాధ్యంకాదు

### సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

వర్తమాన సంవత్సరంలో ఏర్పడ్డ ఆహారధాన్యాల తీవ్రలోటు దృష్ట్యా 1966 సంవత్సరంలో ప్రత్యేక నిల్వలను ఏర్పాటు చేయడం సాధ్యపడదని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో చెప్పారు.

భారత ప్రభుత్వం 40 లక్షల టన్నుల గోధుమలు, 20 లక్షల టన్నుల బియ్యం నిల్వ చేయాలని ఉద్దేశించిందని ఎం సి షా ప్రశ్నకు సమాధానంగా సుబ్రహ్మణ్యం చెప్పారు.

## అర్జెంటైనాలో వరదబీభత్సం

అర్జెంటైనా ఫిబ్రవరి 25

పెరన,పెరుగ్వే నదులు విపరీతంగా పొంగి అర్జెంటైనా ఉత్తర రాష్ట్రాలన్నీ జలమయమయ్యాయి.

ఆరు రాష్ట్రాలలో లక్షమంది ప్రజలు నిర్వాసితులయ్యారు. 8 మంది వరదల్లోపడి మరణించారు. వేలాదివరదపుమైళ్ళ ప్రాంతం జలమయ మయ్యింది.

రుండు రాష్ట్రాలలో 50 వేలకు పైగా పశువులు పోయాయి. నివాస గృహాలు, పెద్ద భవనాలు, రైల్వే లైన్లు రోడ్డులు వరద దెబ్బకు నాశన మయినాయి

వరద బాధితులకు విమానాల ద్వారా మందులు, ఆహార పదార్థాలను అందజేస్తున్నారు. ఇంకా వరద ఉధృతమవుతున్నది.

## బెంగుళూరులో హంగరీ ప్రధాని

బెంగుళూరు, ఫిబ్రవరి 28

హంగరీ ప్రధాని కోలయ్ నేడు బెంగుళూరు హిందుస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీని చూచి మధ్యాహ్నం బొంబాయికి బయలుదేరి వెళ్ళారు.

అత్యంత జటిలమైన విద్యుత్ పరికరాలను, నేర్పుగా భారతీయ నిపుణులు తయారు చేస్తున్నారని ఆయన ఫ్యాక్టరీ సందర్శన అనంతరం అన్నాడు.

దేశాన్ని అభివృద్ధి చేసుకోవాలనే దీక్షతో ఈ ఫ్యాక్టరీ నిబ్బంది చేస్తున్న పనితీరు నిదర్శనమని అన్నారు.

## పంజాబు గవర్నర్ రాజీనామా

చండీగఢ్, ఫిబ్రవరి 28

పంజాబు గవర్నరు హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం తన పదవికి ఇచ్చిన రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు

ఆయన విధులను సర్దారు ఉజ్జలసింగ్ నిర్వహిస్తారు.


EDUCATIONAL

"Account Test (Andhra Pradesh) for : Executive Officers, Subordinate Officers Parts: I II, P W D., Head masters 'Deputy Inspectors' Test, Zilla Parishad Account Test Postal Tuition Offered. Prospectus Free. Apply to - Account Test Institute, Egmore : Madras-8 "




ధర, ఒకటింటికి రు. 5.00
సోల్ డిస్ట్రిబ్యూటర్లు :
వెస్ట్ పాంటెన్ పెన్ డిపో,
79, దేవ్‌కరన్ మేన్షన్,
ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి-2

Shilpi MP 253 Tel.


కోదూరు పంచాయితీ

## వేలము మరియు టెండరు నోటీసు

దివి తాలూకా కోదూరు గ్రామపంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే 16-3-66 వ తేదీ సాయంత్రం 2 గంటలకు దిగువ అయిటములు బహిరంగముగా వేలం వేయబడును. అదేరోజు సాయంత్రం 4 గంటలవరకు దిగువ అయిటములకు పీడ్లు టెండర్లు స్వీకరించి 4-30 గంటలకు తెరువబడును. వేలంపాటలకు టెండర్లకు వాని తెరువుగా చూపిన డిపాజిట్లు చెల్లించవలయును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలిసికొనవచ్చును.

| క్ర. నెం. | వేలంవేయ అయిటం పేరు | డిపాజిట్లు |
|---|---|---|
| 1. | 1966-67 సం॥కు వారపు సంతలో పీజాలు వసూలు చేసుకునే హక్కు. | రు. 100-00 |
| 2. | 1965-66 సం॥రం కాలానికు కంపోస్టు | రు. 10-00 |
| 3. | 1-4-66 నుంచి 31-3-68 వరకు కాటితోపులులోని ఖాళీ సాయం అనుభవించు హక్కు. | రు. 50-00 |
| 4. | కాటితోపులలో చనిపోయిన కాటిచెట్లు. | రు. 25-00 |
| 5. | (1) ది 28-2-67 వరకు P. W D కాలువలపైనవున్న చెట్లయొక్కయు. | |
| | (2) నరసింహపురంచెరువు గట్లుపైయున్న కొబ్బరిమొక్కల పలసాయమును అనుభవించు హక్కు. | రు. 5-00 |
| 6. | పాత పత్రికలు. | రు. 5-00 |

టెండరు అయిటముల వివరము

1. వీధిలైట్లకు 1966-67 సం॥ ములో నెలవారీగా తెల్ల కిరసనాయిలు సప్లయిచేయుట. రు. 75-00
2. వీధులువూడ్చు చెత్తబండి లాగుటకు 1966-67 సం॥ నకు దున్నపోతును సప్లయిచేయుట రు. 20-00

(సం.) సి. జయదేవవర్మ
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
కోదూరు పంచాయితీ,
దివి తాలూకా, కృష్ణాజిల్లా

ఆంధ్రప్రదేశ్ రోడ్డు — భవనముల డిపార్టుమెంటు

## చిట్ టెండరు నోటీసు

నిర్ణీతమైన ఫారములో సీలు వేసిన టెండర్లు ఈ దిగువ ఉదహరించిన పనులకు కాను (ఆర్ అండ్ బి) స్పెషల్ బిల్డింగ్సు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, విశాఖపట్టణముగారిచే 25-3-66 సాయంత్రము గం. 4-00 వరకు తీసుకొనబడును. టెండర్లు అదే రోజున 4-30 గంటలకు తెరువబడును.

| క్ర. నెం. | పని వివరములు | కాంట్రాక్టు వర్గము | సెక్యూరిటీ డిపాజిట్ | అదనపు ధరావత్తు సొమ్ము | టెండరు ఖరీదు |
|---|---|---|---|---|---|
| 1. | 110 మంచముల ఇయస్ ఐ. చికిత్సాలయము (ప్రేములు కట్టుట) మల్కాపురము వద్ద కట్టుటకు. | కె 1 | రు 18,500 | 18,500 | 15-30 |

2. టెండరు ఫారము వగైరాలు ఆఫీసు పనిచేయు కాలములో 17-3-66 నుండి 24-3-66 వరకు సాయంకాలము 4-00 గంటలవరకు అమ్మకపు వన్నుతో సహ టెండరు ఫారముయొక్క పైన ఉదహరించిన ఖరీదు మొత్తము చెల్లించి వరరు టెండరు ఫారములు పొందవచ్చును.

3. పోస్టు ద్వారా టెండర్లు కావలసినవారు అదనముగా రుణలు 2-00 చెల్లించి పొందవలెను.

4. టెండరు షెడ్యూలు కావలసినవారు 16-3-66 తేదీ లోపుగా దరఖాస్తులు పంపవలెను.

5. టెండర్లు 25-3-66 తేదీ సాయంత్రము 4-00 గంటలవరకు తీసుకొని 4-30 గంటలకు తెరువబడును.

6. ప్రథమ ధరావత్తు సొమ్ము చెలానా రూపములో రెవెన్యూ డిపాజిట్లు క్రింద కట్టి జతపర్చవలెను. సదరు చెలానా జతపర్చని టెండర్లు నిరాకరింపబడును.

7. అదనపు ధరావత్తు సొమ్ము యస్. డి. పె. రూపములో శ్రీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ప్రత్యేక భవనములశాఖ (ఆర్ అండ్ బి) విశాఖపట్టణము వారిపేర ప్లెడ్జి చేయించి జత పర్చవలెను.

8. టెండరు షెడ్యూలుకొరకు కట్టిన సొమ్ము వాపసు ఇవ్వబడదు.

(సం) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి),
ప్రత్యేక భవనముల శాఖ,
విశాఖపట్టణము-3.


A JOURNEY THROUGH Soviet Union
SUBSCRIPTION CAMPAIGN FOR 1966

Political weekly
Subscription
1 year Rs 6 00
2 year Rs 9 00
3 year Rs 12 00
Single copy Rs 0 20
NEW TIMES

Cultural monthly
Subscription
1 year Rs 6 00
2 year Rs 9 00
3 year Rs 12 00
Single copy Rs 0 60
Culture and LIFE

Foreign affairs monthly
Subscription 1 year Rs 6 75
2 year Rs 10 00
3 year Rs 13 50
Single copy Rs 0 75
INTERNATIONAL AFFAIRS

Screen monthly
Subscription 1 year Rs 6 75
2 year Rs 10 00
3 year Rs 13 50
Single copy Rs 0 75
Soviet Film

Weekly newsmagazine
Subscription
1 year Rs 5 00
2 year Rs 7 50
3 year Rs 10 00
Single copy Rs 0 10
MOSCOW NEWS

WIN A FREE TRIP TO THE SOVIET UNION
Anyone enrolling ten or more subscribers to Soviet periodicals listed here will receive one numbered certificate for every ten subscription The subscription orders along with remittance in full should be sent to any of the authorised agents mentioned here and the agent concerned will send the certificates All certificate holders will receive prizes, for every certificate, including a free trip to the USSR, as first prize
The prizes are cameras, wrist watches, clocks, mechanical & electrical shaving sets, books, postage stamps etc.,
For further details contact any of the authorised agents
NO CERTIFICATE WITHOUT PRIZE

SOVIET UNION
Illustrated monthly
Subscription 1 year Rs 6 75 2 year Rs 10 00 3 year Rs 13 50
Single copy Rs 0 75

SOVIET LITERATURE
Literary monthly
Subscription
1 year Rs 6 00
2 year Rs 9 00
3 year Rs 12 00
Single copy Rs 0 60

SOVIET WOMAN
Monthly magazine
Subscription 1 year Rs 4 25
2 year Rs. 6 00 3 year Rs 8 50
Single copy Rs 0 50

Sports in the USSR
Sports monthly
Subscription
1 year Rs 3 00
2 year Rs 4 50
3 year Rs 6 00
Single copy Rs 0 25

GIFT
12 sheet multi coloured Calendar 1966 2 year and 3 year subscribers will receive in addition calendar for 1967 and 1967 1968 respectively Calendars limited, subscribe early to avoid disappointment

SUBSCRIBE NOW

ADMARK


విశాలాంధ్ర సహకార సమితి తరపున ఎడిటర్ ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాత్రగడ్డ రాజగోపాలరావు కళాతంత్ర ఆర్ట్ ప్రింటర్స్ విజయవాడ-4 ప్రధాన సంపాదకులు పేటూరి బలరామమూ